ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 159 పేజీలు: 16 వెల: 6.50

భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'!

కర్ణాటకలో సిఎం మార్పు అనివార్యమా?

5లో

# అడ్డంకులు సృష్టిస్తే సహించం

- ప్రభుత్వ పథకాలకు అడ్డుపడేవారిపై కఠిన చర్యలు
- వైఎస్సార్సీ కుట్రలపై విచారణ జరిపిస్తాం: సిఎం చంద్రబాబు
- రాజధానికి మలివిడతలో 34,964 ఎకరాల భూ సమీకరణ
- స్పోర్ట్స్ అకాడెమీకి భూముల కేటాయింపు
- క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- మోటార్ వెహికిల్ బిల్లుల్లో పలు సవరణలు


బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ కల్యాణ్, అచ్చెన్నాయుడు తదితరులు

**విజయవాడ, జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ బ్రాండ్ దెబ్బతినేలా వివిధ సంస్థలకు ఈ మెయిళ్లు పెట్టడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణకు ఆదేశిస్తామని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వైఎస్సార్సీ అడ్డుకోవడం క్షమించరాని విషయం అన్నారు. ఆ పార్టీకుట్రలపై విచారణ చేయిస్తామని ప్రకటించారు. చేసిన తప్పులను ప్రత్యర్థులపైకి నెట్టేసే కుట్రలను వైఎస్సార్సీ అమలు చేస్తుందని విమర్శించారు. నిధులు రాకుండా తెరవెనుక అడ్డుకోవడం వారికి అలవాటుగా మారిందని ఆరోపించారు. పథకాలు ఇవ్వడం లేదంటూ దుష్ప్రచారం చేస్తుందని ఆక్షేపించారు. వైఎస్సార్సీ దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. ఈ విషయంలో మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి చూపిన సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు.

బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు అధ్యక్షతన కేబినెట్‌భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎజెండాలో అంశాలతో పాటు పలు విషయాలపై ఆయన చర్చించారు. ప్రభుత్వ పథకాలకు అడ్డంకిగా ఉంటున్న శక్తులపై తగిన రీతిలో బదులు చెప్పాలన్నారు. ఇక 20 ఏజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా 50వ సిఆర్‌డిఎ అథారిటీ సమావేశం నిర్ణయాలకు మంత్రి వర్గం ఆమోదముద్ర వేసింది. ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672 కోట్ల విడుదలకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. తద్వారా 31,000ల మంది రైతులకు బకాయిలు అందనున్నాయి. అన్నదాతలఖాతాల్లో 24 గంటల్లో బకాయిలు జమ చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ధాన్యం పాత బకాయిలు రూ.1000 కోట్లలో రూ. 672 కోట్ల నిధులు విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ నగదును 24 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యతను పౌర సరఫరాల శాఖ మంత్రి >>2


బుధవారం నమీబియా అత్యున్నత పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్‌షియా మిరాబిలిస్' ను ప్రధాని మోడీకి అందజేస్తున్న అధ్యక్షురాలు డాక్టర్ నెటుంబో నంది ఎన్‌దైత్వా

## ప్రధాని మోడీకి నమీబియా అత్యున్నత పురస్కారం

**విండ్‌హాక్(నమీబియా), జూలై 9:** ఐదుదేశాల పర్యటనలోభాగంగా తన చిట్టచివరి పర్యటనగా నమీబియా పర్యటనలో ఉన్న ప్రధానిమోడీ ఆదేశ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్‌ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్‌షియా మిరాబిలిస్' పురస్కారాన్ని ఆదేశ అధ్యక్షురాలు డాక్టర్ నెటుంబో నంది ఎన్‌దైత్వా ప్రధానిమోడీకి బుధవారం ఈ పురస్కారం అందచేసారు. నమీబియా రాజ్యాంగం దఖలుపరిచిన అధికారాల ఆధారంగా నమీబియా అత్యున్నత పురస్కారాన్ని విభిన్న రంగాల్లో విశిష్టసేవలందించిన భారతప్రధాని నరేంద్రమోడీకి అందచేస్తున్నందుకు ఎంతో గర్వంగా >>2

## నదుల అనుసంధానమే లక్ష్యం

### కృష్ణా డెల్టాకు వరప్రదాయిని పట్టిసీమ ఎత్తిపోతలు

### రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు


బుధవారం పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు హారతినిస్తున్న మంత్రి డాక్టర్ నిమ్మల

**విజయవాడ, జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం వలన వ్యవసాయరంగానికి ఎంతో ప్రయోజనం ఉందని ఎపి జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం అందుకు కీలక ఉదాహరణ అన్నారు. డెల్టా భూములకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. ఈ పథకాన్ని జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూసిందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో నదుల అనుసంధానానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు హారతి ఇచ్చారు. కృష్ణమ్మ చెంతకు గోదావరి జలాలు చేరిన చోట హారతి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ప్రతి ఏటా మూడు వేల క్యూసెక్కుల గోదావరి నీరు వృధాగా సముద్రంలోకి పోయేదని ఆయన అన్నారు. ఆ నీరు వృధాగా పోకుండా సిఎం చంద్రబాబు పట్టిసీమ నిర్మాణం చేశారని గుర్తుచేశారు.

తాను 2014- 19 మధ్య ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు స్వయంగా ఆ పనులు తాను చూశానని నిమ్మల వెల్లడించారు. అసెంబ్లీలో ఆనాడు జగన్, పట్టిసీమను వట్టిసీమ అని హేళన చేశారని మండిపడ్డారు. ఇప్పుడు ఈ పట్టిసీమ ద్వారా 13 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని తెలిపారు. చంద్రబాబు ముందుచూపు ఎలా ఉంటుందో, పట్టిసీమ నీరు ఉపయోగిస్తుండడమే ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని స్పష్టం చేశారు. పట్టిసీమ కట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కృష్ణ డెల్టాకు 263 టీఎంసీల నీటిని ఇచ్చామని నిమ్మల వివరించారు.

ఇప్పటివరకు 50వేల కోట్ల రూపాయల సంపదను ఈ పట్టిసీమ ఇచ్చిందని మంత్రి తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో ఒక్క లిఫ్టుకు కూడా జగన్ ప్రభుత్వం మరమ్మతులు చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి లిఫ్టులను మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి నిమ్మల వెల్లడించారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో షట్టర్లకు కనీసం గ్రీస్ కూడా పెట్టలేదని నిమ్మల ఆక్షేపించారు. గత ప్రభుత్వ పాపాలు మనకు శాపలుగామారాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. శ్రీశైలం ప్రాజెక్ట్‌వద్ద రిపేర్ పనులకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ధవళేశ్వరం, శ్రీశైలం ప్రాజెక్టుల >>2

## డిసెంబరుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు

### నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు


బుధవారం నిర్మాణంలో ఉన్న క్వార్టర్లు పరిశీలిస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, జులై9, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అమరావతిలో నిర్మాణంలోఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లను సభాపతి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. రాజధాని అమరావతిలో పనులు ఊపందుకున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శాశ్వత సచివాలయం, హైకోర్టు నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. గత నెలలో అమరావతికి వచ్చిన నిపుణుల బృందం ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టుపునాదులను పరిశీలించింది. వారి సూచనల మేరకు ముందుకు సాగుతున్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల >>2






## వాహనాలకు భారీగా గ్రీన్‌టాక్స్ తగ్గింపు

### - మంత్రి కె. పార్థసారథి

**విజయవాడ జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఎపి సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ హడ్కో నుంచి తీసుకున్న రుణాలకు గ్యారంటీ ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తోట చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలనే ప్రతిపాదనకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారధి వెల్లడిం >>2

## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా మాధవ్ బాధ్యతల స్వీకరణ

### విజయవాడలో లెనిన్ సెంటర్‌ను విశ్వనాథ సెంటర్‌గా పిలవాలని పిలుపు


బిజెపి ఎపి అధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు స్వీకరిస్తున్న మాధవ్

**విజయవాడ జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** బిజెపి ఎపి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు పివిఎన్ మాధవ్ విజయవాడ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఎపి బిజెపి నూతన అధ్యక్షుడిగా మంత్రి సత్యకుమార్ యాదవ్,ఎంపీ పురందేశ్వరి తదితరుల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాకంటే ముందు అధ్యక్షులైనవారి శక్తియుక్తులతో ముందుకువెళ్తాను అన్నారు. ప్రతీ కార్యకర్త తానే అధ్యక్షుడయ్యానని అన్నంతగా పని చేస్తున్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పలుకుతూ ఒక నిర్ణయాన్నిచ్చారని పేర్కొన్నారు. బిజెపి ఇచ్చిన ఈ పదవిని గౌరవంగా భావించి పని చేస్తాను. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించాను. కవిసామ్రాట్ విశ్వనాథ్ సత్యనారాయణకు నివాళులు అర్పించాను. రాష్ట్రానికి శాసన భాషగా తెలుగు ఉండాలని అని ఒక శాసన నిఘంటువు తయారు చేసిన విశ్వనాథ సత్యనారాయణకు నివాళులర్పించాను అని పేర్కొన్నారు మాధవ్. అయితే ఎపి బిజెపి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి ముందు తుమ్మలపల్లి >>2

## నేడు మెగా 'పేరెంట్-టీచర్స్' మీట్

- హాజరుకానున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్
- 2 కోట్ల మంది టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే అవకాశం

**విజయవాడ, జులై 9, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు...ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. రేపు పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సిఎం మాట్లాడనున్నారు. ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కాలేజీలలో మెగా పిటిఎం 2.0ను ఒక ఉత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. 74,96,228 మంది >>2



బుధవారం నమీబియాలోని విండ్‌హోక్‌లో ప్రధాని మోదీకి స్వాగతం పలుకుతున్న ప్రవాసభారతీయులు

# రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుపై అడ్వోకేట్స్ కమిటీ!

**విజయవాడ, జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు అంశంపై ఏపీ హైకోర్టు సందేహాన్ని వ్యక్తం చేసింది.ఈ అంశంపై అడ్వొకేట్ కమిటీ వేస్తామని వెల్లడించారు.ఒక హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా విజయవాడ మాచవ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నివేదికను హైకోర్టు ధర్మాసనం ప్రస్తావించింది. విజయవాడ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఒక సీసీ కెమెరా మాత్రమే ఉన్నట్లు మేజిస్ట్రేట్ నివేదికలో పేర్కొన్నారని గుర్తుచేసింది. అయితే, స్టేషన్‌ను వ్యక్తిగతంగా తనిఖీ చేసి రాజా మొత్తం కవర్ అయ్యేలా సీసీకెమెరాలను ఏర్పాటు చేసినట్లు విజయవాడ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నర్సిస్తుపై చేస్తూ కోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారని తెలిపింది. పరస్పర భిన్న నివేదికల నేపథ్యంలో ఎసీపీవేసిన సమర్పించిన నివేదికల వాస్తవికతను తేల్చేందుకు అడ్వొకేట్ కమిటీని ఏర్పాటు చేస్తామని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని పోలీసుస్టేషన్లలో పర్యటించి ఎన్ని స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు? స్టేషన్ మొత్తం కనిపించేలా ఏర్పాటు చేశారా?లేదా? తదితర అంశాలపై కమిటీ నుంచి నివేదిక కోరతామని పేర్కొంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్ని స్టేషన్లలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయలేదో వివరాలు తమ ముందు ఉంచాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది(ఎసజీపీ)ని ఆదేశిస్తూ విచారణను వారం రోజులకు వాయిదా వేసింది.

ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ 2019లో న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని విచారించిన హైకోర్టు ఆ మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని 2019 జులై 15న ఆదేశాలిచ్చింది. ఏళ్లు గడుస్తున్నా ఉత్తర్వులు అమలుకాకపోవడంతో యోగేష్ 2022లో కోర్టుధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు పల్నాడుజిల్లా, మాచవరం పోలీసులు తన సోదరుడు గోపిరాజును అక్రమంగా నిర్బంధించారంటూ కటారు నాగరాజు గతేడాది నవంబరులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్రంలోని అన్ని పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని పోలీసు యంత్రాంగం ఏపీ హైకోర్టుకు వివరించింది.ఇందుకు సంబంధించి ఆయా డీఎస్పీలు రూపొందించిన నివేదికలు హైకోర్టుకు సమర్పించారు.

పోలీస్ స్టేషన్ లోపల, బయట కనబడేలా వాటిని ఏర్పాటు చేశామన్న నివేదికలపై హైకోర్టు సందేహాలను వ్యక్తం చేస్తోంది. సిసి కెమెరాల ఏర్పాటుపై వాస్తవాల నిర్ధారణ కోసం అడ్వకేట్స్ కమిటీ వేస్తామని స్పష్టం చేసింది. పోలీసులు ఇచ్చిన నివేదికకు క్షేత్రస్థాయిలో పరిస్థితులకూ పొంతన లేదని వ్యాఖ్యానించింది. విజయవాడ సైబర్ క్రైమ్ పిఎస్లో నిర్వహణలేదని చెప్పింది. చాలా పిఎస్‌లలో సిసి కెమెరాలను ఏర్పాటు ఎందుకు చేయలేదో చెప్పాలంది. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో అన్నీ కనిపించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని విజయవాడ అసిస్టెంట్ కమిషనర్ నివేదిక ఇచ్చారని, ఇక్కడికి చెందిన మరో కేసులో సంబంధిత మెజిస్ట్రేట్ మాత్రం కేవలం ఒక్క సిసి కెమెరా ఉందని తమకు నివేదిక ఇచ్చారని చెప్పింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు అన్ని పిఎస్‌లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ న్యాయవాది తాండవ యోగేష్ 2019లో వేసిన పిల్‌ను మంగళవారం జస్టిస్ రావు రఘునందనరావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన ధర్మాసనం విచారించింది. రాష్ట్రంలో 1,392 పోలీస్ స్టేషన్లు ఉంటే 1,001 స్టేషన్లలో మాత్రమే సిసి కెమెరాలు ఉన్నాయని పిటిషనర్ వాదన. లాకప్‌లున్న అన్ని పిఎస్‌లలో ఏర్పాటు చేశామని ప్రభుత్వ వాదన. లాకప్‌లు లేనిచోట కెమెరాలు పెట్టలేదని చెప్పింది.

# నమీబియా అత్యున్నత పురస్కారం

>> ఉందని వ్యాఖ్యానించారు. నమీబియాలో శాంతి, సమన్యాయం స్థాపనకోసం సామాజిక ఆర్థిక అభివృద్ధికోసం ప్రధాని మోదీ అవిరళ కృషిచేసారని ఆమె ఈసందర్భంగా పేర్కొన్నారు. కేవలం నమీబియాకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా శాంతిసామరస్యం కోసం విశేష కృషిచేసారన్నారు. ఈ పురస్కారంతో ప్రధానిమోదీ ప్రపంచ దేశాలనుంచి 27 అత్యున్నత తపురస్కారాలను అందుకున్నట్లయింది. ప్రస్తుత పర్యటనలో ఇది నాలుగో పురస్కారం. 1995లో స్థాపించిన ఈపురస్కారాన్ని 1990లో నమీబియా స్వాతంత్ర్యం పొందినప్పటినుంచి అమలులోకి తెచ్చారు. విశిష్టరంగాల్లో నమీబియాకోసం అందించిన సేవలు, నాయకత్వ లక్షణాలున్న ప్రముఖులు, విదేశీ ప్రముఖులకు ఈపురస్కారాన్ని అందచేస్తున్నారు. నమీబియాలో అత్యంత పేరున్న ప్రముఖ ఎడారిమొక్క వెల్‌విట్షియా మిరాబిలిస్ పేరుతో ఈ అవార్డును అందిస్తున్నారు. అంతకుముందు ప్రధానిమోదీ నమీబియా అధ్యక్షురాలు నెటుంబో నాండిఎన్డెత్వాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. డిజిటల్ టెక్నాలజీ, రక్షణరంగం, భద్రత, వ్యవసాయం, హెల్త్‌కేర్, విద్యారంగం, సంక్లిష్ట ఖనిజ వనరులువంటి వనరుల్లో సహకారించుకోవాలని నిర్ణయించారు. ప్రతినిధిబృందం స్థాయిలో జరుపుచర్చలకుముందు భారత్ నమీబియా సంబంధాలను పునసమీక్షించారు. వాణిజ్యం, ఇంధనం, పెట్రోకెమికల్స్ రంగాల్లోపరస్పర సహకారంపైనా విస్తృత స్థాయిలో చర్చలు జరిపామన్నారు. ప్రాజెక్టుచీతాలో నమీబియా సహకారాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించిన ప్రధానిమోదీ ఆదేశ అధ్యక్షురాలికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ అతిథిగృహంలో ఉభయులమధ్య చర్చలుజరిగిన తర్వాత నాలుగు ఒప్పందాలు జరిగాయి. హెల్త్, ఔషధాలు, నమీబియాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభివృద్ధి కేంద్రం ఏర్పాటు, సిడిఆర్ఐ ఫ్రేమ్‌వర్క్, గ్లోబల్ బయోఫ్యూయల్స్ ఫ్రేమ్‌వర్క్ విభాగాల్లో ఈఒప్పందాలు చేసుకున్నారు. నమీబియాలో భారత ప్రధానిహోదాలో నరేంద్రమోదీ పర్యటన ఇదే మొదటిసారికాగా ఈ ఆఫ్రికా దేశంలో మూడుసార్లు భారత ప్రధానులు పర్యటించినట్లయింది.

## ముఖ్యమంత్రి పర్యటన సాగేది ఇలా..

**సత్యసాయి జిల్లా, జులై 09, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పేరెంట్ టీచర్ మీట్ (పిటిఎం) కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేయనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఇలా కొనసాగనుంది. అధికార వర్గాలు తెలియజేసిన మేరకు ముఖ్యమంత్రి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. ముఖ్యమంత్రి ఉదయం 8 గంటలకు ఉండవల్లి నుండి విజయవాడ ఎయిర్‌పోర్ట్ బయలుదేరి 8:10 కి చేరుకుంటారు. 8.15 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్ట్ నుండి బయలుదేరి ఉదయం 9 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయంకు చేరుకుంటారు. 9:10 గంటలకు ఎయిర్ పోర్ట్ నుండి బయలుదేరి 9:25 గంటలకు కొత్తచెరువులోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 9:30 గంటల నుండి 9:50 గంటల వరకు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఇష్టాగోష్ఠి నిర్వహిస్తారు. 9:55 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మెగా పేరెంట్ టీచర్ మీట్ సభలో పాల్గొంటారు. ఒంటిగంటకు కొత్తచెరువులోని బాలుర జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌ను సందర్శించి అక్కడినుండి పుట్టపర్తి ప్రశాంతి నిలయంకు 1:15 గంటలకు చేరుకుంటారు. 02:15 గంటల వరకు ప్రశాంతి నిలయంలో గడిపిన అనంతరం అక్కడి నుండి బయలుదేరి 02:25 గంటలకు శ్రీ సత్య సాయి విమానాశ్రయంకు చేరుకోనున్నారు. 02:35 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 3:30 గంటలకు విజయవాడ విమానాశ్రయంకు బయలుదేరి వెళ్లనున్నట్లు అధికార వర్గాలు తెలియజేశాయి.

# డిసెంబరుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు

>> క్వార్టర్లను సభాపతి అయ్యన్నపాత్రుడు పరిశీలించారు. ఈ డిసెంబర్ నాటికి అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. అక్కడ జోరుగా పనులు సాగుతున్న పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. చట్టసభ సభ్యులకోసం మొత్తం 12 టవర్లలో 288 క్వార్టర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. 35 మంది మంత్రులు, 36 న్యాయమూర్తుల క్వార్టర్స్ మార్చి నాటికి అందుబాటులోకి వస్తాయన్నారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ నివాస సముదాయాలు మంత్రుల క్వార్టర్స్‌తో పాటే ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్, ఆసుపత్రి, క్లబ్ హౌస్ వంటివి కూడా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను స్పీకర్ ఆదేశించారు. సోలార్, గ్రౌండ్ వాటర్ రీఛార్జ్, వేస్ట్ వాటర్ యూజెస్ వంటి అన్ని వసతులు ఉండేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి అధికారిక నివాసం, రాజ్ భవన్‌లు కృష్ణా నది వెంబడి ఉంటాయన్నారు.అమరావతి నిర్మాణానికి మలివిడతలో మరో 34,964 ఎకరాల సేకరణకు సిఆర్‌డిఎ ఇప్పటికే ఆమోదం తెలిపింది.తొలివిడతలో ఇచ్చిన ప్యాకేజీనే దీనికీ వర్తించనుంది. అలాగే రాజధానిలో 58 ఎకరాల్లో పిపిపివిధానంలో నివాస, మిశ్రమఅభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలని అథారిటీ సమావేశంలో నిర్ణయించారు.. మరికొన్ని సంస్థలకు సైతం భూకేటాయింపులు చేస్తూ ఆమోదం తెలిపారు.
మహిళ సాధికార సభ్యుల సదస్సు సెప్టెంబర్ 14, 15 తేదీల్లో తిరుపతి వేదికగా చట్టసభల జాతీయ మహిళ సాధికార సభ్యుల సదస్సు ఉంటుందని శాసనసభపతి అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సభాపతి అయ్యన్నపాత్రుడు మీడియాతో ముచ్చటించారు. ఏపీ ఆతిథ్యం ఇవ్వాలన్న పార్లమెంట్ స్పీకర్ సూచన మేరకు దీనిని నిర్వహిస్తున్నామని తెలిపారు. దాదాపు 500 మంది ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ కమిటీ సభ్యులు అన్ని రాష్ట్రాల నుంచి పాల్గొంటారన్నారు.



బుధవారం మంత్రి లోకేష్‌కు జ్ఞాపికను బహూకరిస్తున్న బిజెపి నూతన అధ్యక్షుడు మాధవ్

# లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడు మాధవ్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9, ప్రభాత వార్త :** రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పివిఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్... మాధవ్‌ను మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజాసమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరు వేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్‌కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణ మైన అవగాహన ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

# మాధవ్ బాధ్యతల స్వీకరణ

>> కళాక్షేత్రం వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాధవ్ అనంతరం ర్యాలీగా బిజెపి రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన వెంట భారీ సంఖ్యలో బిజెపి శ్రేణులు తరలివచ్చారు. ఇక, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పుష్ప మాల వేసి బాధ్యతలు స్వీకార కార్యక్రమానికి పివిఎన్ మాధవ్ బయలుదేరారు. అయితే ఈ సందర్భంగా పుస్తకప్రియులకు స్వర్గధామంగా ఉన్న విజయవాడలోని లెనిన్ సెంటర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. లెనిన్‌కి భారత దేశానికి ఎటువంటి సంబంధం లేదన్న ఆయన విశ్వనాథ సత్యనారాయణ విగ్రహం చుట్టూ మంచి వాతావరణం నిర్మాణం చేయాలి. వారి పట్ల నిర్లక్ష్యం తగదు అన్నారు. ఇక మీదట ఇది లెనిన్ సెంటర్ కాదు. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సెంటర్‌గా పిలవాలిఅంటూ వ్యాఖ్యానించారు పివిఎన్ మాధవ్. ఇక సంస్థాగతంగా సభ్యత్వాలు ఎన్నికలు సంపూర్ణంగా జరిగాయి. బిజెపి ప్రతీ కార్యకర్త అంకిత భావంతో పని చేయడం వల్ల 25 లక్షల సభ్యత్వం చేరుకున్నాం అన్నారు. బిజెపి ఎంపి పురందేశ్వరి బిజెపిలో అంతర్గత ప్రజాస్వామ్యం ఆధారంగా అన్నిస్థాయిలలో అధ్యక్షుల ఎన్నిక జరిగింది. జాతీయ కౌన్సిల్ మెంబర్ల నియామకం కూడా జరిగింది. మాధవ్ తండ్రి చలపతిరావు పోరాట పటిమ కలిగిన వ్యక్తి ఎమర్జెన్సీలో కూడా చలపతిరావు దంపతులు జైలుకువెళ్లారు. సంస్థాగత అంశాలపట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి మాధవ్ అని పేర్కొన్నారు. కార్యకర్తలు అందరూ బిజెపి కుటుంబసభ్యులు రెండు సంవత్సరాల నా ప్రస్థానంలో నాకు సహకారం అందించిన వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు పురందేశ్వరి. ఇక రాష్ట్ర కార్యకర్తలు అందరూ మాధవ్‌ని అధ్యక్షుడిగా స్వాగతిస్తున్నారు. మాధవ్ అధ్యక్షుడుగా ప్రకటన జరిగాక పాజిటివ్ వైబ్రేషన్స్ వచ్చాయి అన్నారు. బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు రాష్ట్రంలో బిజెపిని మంచి స్థాయికి తీసుకెళ్లే పరిస్థితులు ఉన్నాయి. అన్ని రాష్ట్రాల్లో బలోపేతం అవ్వడమే ఎమ్మెల్సీ సోము వీర్రాజు బిజెపి ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు.

# వాహనాలకు భారీగా గ్రీన్‌టాక్స్ తగ్గింపు

>> చారు. ఈ నిర్ణయంతో పాటుఅమరావతిలో వరల్డ్ ఎకానమీ ఫోరం నిర్మాణ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసింది. కుళాయి నీరు అందించేందుకు రూ.10 వేలకోట్ల రుణాల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇచ్చింది. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు ద్వారా రూ.4 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తున్నాం. ఎపి స్పేస్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. వైకాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్‌ట్యాక్స్‌ను దారుణంగా పెంచింది. దాన్ని రూ.3 వేల వరకు తగ్గించాం అని పార్థ సారథి తెలిపారు.గ్రీన్ ట్యాక్స్ రేటును తగ్గిస్తూ, ఈ వాహనాలు చెల్లించే త్రైమాసిక పన్నుపై ఆధారపడటం కాకుండా కొత్త పన్ను రేట్లను రూ.1,500 మరియు రూ.3,000/ గా నిర్ధారించారు. ఈ నిర్ణయం ద్వారా 9,56,429 మందికి లబ్ధి చేకూరనుంది.కాలం చెల్లిన వాహనాల సంఖ్యను తగ్గించడానికి గ్రీన్ ట్యాక్స్ పెంచే అవకాశం కేంద్రంఇవ్వగా గత ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్‌ను భారీగా పెంచింది. గతంలో ఏడేళ్లు దాటిన సరకు, ప్రజా రవాణా వాహనాలకు ఏడాదికి రూ.200 ఫీజు ఉండేది. కానీ గత ప్రభుత్వం దానిని మార్చి ఎక్కువ పన్నులు వేసింది. 7-10 ఏళ్ల వాహనాలకు సగం త్రైమాసిక పన్ను, 10-12 ఏళ్ల వాహనాలకు ఒక త్రైమాసిక పన్ను, 12 ఏళ్లు దాటిన వాహనాలకు రెండు త్రైమాసికాల పన్నులు వసూలు చేసే విధానాన్ని 2022 జనవరి 1 నుంచి అమలు చేశారు. దీనివల్ల వాహనదారులపై చాలా భారం పడింది. లారీ యజమానులు చాలా ఇబ్బంది పడ్డారు. గత విధానంలో ఏడాదికి రూ.20 వేల వరకు ఉన్న పన్నును ఇప్పుడు రూ.1,500 నుంచి రూ.3 వేలకు తగ్గించారు. ఈ నిర్ణయం ద్వారా 9,56,429 మందికి లబ్ధి చేకూరనుంది.

# నేడు మెగా 'పేరెంట్-టీచర్స్' మీట్

>> విద్యార్థులు, 3,32,770 మంది ఉపాధ్యాయులు, 1,49,92,456 మంది తల్లిదండ్రులు, దాతలు ఈ వేడుకలో పాల్గొనున్నారు. మొత్తంగా 2.28 కోట్ల మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ మెగా పేరెంట్ టీచర్ సమావేశం సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇక ప్రతీ ఏడాది తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమావేశాన్ని పిటిఎం పేరిట ప్రభుత్వం నిర్వహించనుంది. కార్పొరేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన ఈ పేరెంట్ టీచర్ మీటింగ్స్‌ను ప్రభుత్వ అధీనంలో నడిచే పాఠశాలలో నిర్వహించాలని మంత్రి నారా లోకేష్ సంకల్పించారు. ఈ మేరకు వరుసగా రెండో ఏడాదికూడా పండుగవాతావరణంలో విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర భాగస్వాములతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

**తల్లిదండ్రులకు పురోగతి కార్డుల అందజేత**

తమ పిల్లలు చదువులో ఎంత పురోగతి సాధిస్తున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, సామాజిక సమస్యలపై అవగాహన చేసుకుంటున్నారా అనే అంశాలపై తల్లిదండ్రులు నేరుగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది. అంతేకాదు...విద్యార్థుల చదువులకు సంబంధించిన సమగ్ర పురోగతి కార్డులను తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించనుంది.
తల్లిదండ్రులు కూడా వారి అభిప్రాయాలను, సూచనలను ఈ వేదిక ద్వారా ప్రభుత్వంతో పంచుకోవచ్చు. పాఠశాల విద్యలో పనితీరు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించుకునే సదావకాశం ఈ కార్యక్రమం ద్వారా కలగనుంది.

# అడ్డంకులు సృష్టిస్తే సహించం

>> నాదెండ్ల మనోహర్‌కి ప్రభుత్వం అప్పగించింది.ఇదే అంశంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. రైతులకు ధాన్యం కొనుగోళ్ల బకాయిలు రూ.672కోట్లు విడుదలకు మంత్రివర్గం సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా దాదాపు 32 వేల మంది రైతులకు ఈ నిధులు మంజూరు ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో పెండింగ్ బకాయిలు జమ చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. ప్రజా పంపిణీ అవసరాల కోసం పౌరసరఫరాల సంస్థ ద్వారా గత రబీ సీజన్‌లో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించింది. ఆ క్రమంలో మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేయడంలో జాప్యం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) నుంచి ఎపి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1,000 కోట్లు రుణం తీసుకోవడానికి అనుమతిస్తూ జులై 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అందుకోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది .ఈ నిధులు వచ్చిన వెంటనే ధాన్యం బకాయిలను రైతుల ఖాతాల్లో జమ చేసేలా పౌరసరఫరాల సంస్థ అధికారులు చర్యలు చేపట్టనున్నారని మంత్రి సమావేశంలో వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వైఎస్సార్సీ చూస్తుందని కేబినెట్‌లో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. ఎపిఎండీసీ బాండ్లల్లో పెట్టుబడులు పెట్టవద్దని ఈ మెయిళ్లు పెట్టారని తెలిపారు. 200 కంపెనీలకు తప్పుడు ఈ మెయిళ్లు పెట్టారని సిఎం చంద్రబాబు దృష్టికి ఆయన తీసుకెళ్లారు. వైఎస్సార్సీనే తమ పార్టీ సానుభూతిపరుడితో ఈ మెయిళ్లు పెట్టించిందని చెప్పారు. అదేవిధంగా అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని, ఈ మెయిళ్ల అంశాన్ని కూడా తీవ్రంగా పరిగణించాలని మంత్రులు సిఎంకు తెలియజేశారు. ఈ క్రమంలో వీటిపై చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వ బ్రాండ్ దెబ్బతినేలా వివిధ సంస్థలకు ఈ మెయిళ్లు పెట్టడంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణకు ఆదేశిస్తామని తెలిపారు. నిధులు రాకుండా తెరవెనుక అడ్డుకోవడం వారికి అలవాటుగా మారిందని ఆరోపించారు. పథకాలు ఇవ్వడం లేదంటూ దుష్ప్రచారం చేస్తుందని ఆక్షేపించారు. వైఎస్సార్సీ దుష్ప్రచారాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజధానికి మలివిడతలో 34,964 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం.13 గ్రామాల పరిధిలో ఈ భూ సమీకరణ,అమరావతి నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను కృష్ణానది నుండి డ్రెడ్జింగ్,సిబిఐ,జడ్ఎస్ఐ భూములు కేటాయించే అంశాలపై చర్చించారు.స్పోర్ట్స్ అకాడమీకి భూముల కేటాయింపుపై చర్చ జరిగింది.జలవనరుల శాఖలో 71 పనులకు ఆమోదం తెలపనున్నారు. జలవనరుల శాఖలో వివిధ మీడియం ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులపై చర్చించారు. ఎపి జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ ఏర్పాటుపై కేబినేట్‌లో చర్చ జరిగింది. ఎపి మోటార్ వెహికల్ బిల్లులో పలు చట్ట సవరణలు,పరిశ్రమలు,కార్మిక బిల్లులో పలు చట్ట సవరణలు చేసే అంశంపై చర్చించారు.అమరావతి పరిధిలో క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అమరావతి పరిధిలో భూమి లేని 1,575 పేద కుటుంబాలకు పింఛన్ కొనసాగింపుపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పింఛన్ కొనసాగించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.సమావేశంలో అభివృద్ధి పథకాలకు అడ్డంకులు సృష్టించాలనుకుంటున్న వైకాంగ్రెస్‌పార్టీకి తీవ్ర స్థాయిలో గుణపాఠం చెప్పాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.ఇంటింటికి మంచి నీటిని అందించే దిశలో ఎపి జలజీవన్ నీటి సరఫరా కార్పొరేషన్ ఏర్పాటుపై ఆయన సమావేశంలో ప్రస్తావించారు.సీఎం చంద్రబాబు ఇదే సమావేశంలో కొందరు మంత్రులు పనితీరు మార్చుకోవాలని చంద్రబాబు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్‌కు (ఇప్పటికే పొందిన రూ.6700.00 కోట్ల రుణంతో పాటు) రూ.1000.00 కోట్ల అదనపు రుణాన్ని మంజూరు చేయడానికి, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుండి క్రెడిట్ పొందేందుకై ప్రభుత్వ హామీని పొడిగిస్తూ మరియు 2024- 25 రబీ కార్యకలాపాల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను (పెండింగ్‌లో ఉన్న రైతు బకాయిల కోసం) తీర్చడానికి మరియు వాటా మూలధనాన్ని 10 కోట్ల నుండి 20 కోట్లకు పెంచడానికి ఇంటర్‌కార్పొరేట్ లోన్‌గా విజయవాడలోని స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు బదిలీ చేయడానికి జీవో నెంబరు.25, వ్యవసాయ కోఆపరేటివ్ విభాగం, ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వులను ఆమోదించడానికి వ్యవసాయ,సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.
కోకో రైతులకు సరసమైన ప్రోత్సాహక ధరలను అందించడానికి, వారి ఆర్థిక ప్రగతికి మద్దత్తునివ్వడానికి, రాష్ట్రంలో కోకో సాగును స్థిరీకరించేందుకు మరియు నష్టాలతో అమ్ముకోకుండా రైతులను రక్షించడానికి ప్రభుత్వ మద్దతు ధరగా కిలోకు రూ. 50/ చొప్పున రూ. 14.884 కోట్లు మంజూరు చేయడానికి మరియు ప్రస్తుత సీజన్‌లో నిర్దేశించిన అమ్ముడుపోని 2976.76 మెట్రిక్ టన్నుల కోకో గింజలను ప్రామాణిక ఆపరేటింగ్ విధానంతో సేకరించేందుకు వ్యవసాయ మరియు సహకార శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

## వారం - వర్జ్యం

10-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు
పౌర్ణమి రా.2.05
పూర్వాషాఢ పూర్తి
వర్జ్యం : మ.2.52-4.33
దు.ఉ.10.03-10.55, 2) మ.3.16-4.08
శుభసమయం:ఉ.6.15-7.00, సా.6.10-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**వృషభం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వివాహం ఉద్యోగయత్నాలు కలిసివస్తాయి.

**మిథునం:** కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**కర్కాటకం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వస్తులాభాలు.

**సింహం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.ఆస్తి వ్యవహారాలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి.

**కన్య :** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకొంటారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.

**తుల :** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**వృశ్చికం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.సంతానం నాకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నదుల అనుసంధానమే లక్ష్యం

>> మరమ్మతులకు రూ. 350 కోట్ల నిధులు విడుదల చేశామని వెల్లడించారు. శ్రీశైలం ప్రాజెక్టు జాతి సంపద అని, మనం దాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలకు తెచ్చామని వ్యాఖ్యానించారు. నీళ్లు పారించాలని చంద్రబాబు అనుకుంటూ ఉంటే, జగన్ రప్పరప్ప అంటూ రక్తం పారించాలనుకుంటున్నారని నిమ్మల దుయ్యబట్టారు. మహిళలను కించపరిచే సంస్కృతి వైఎస్సార్సీ అధినాయకత్వం నుంచి ఉందని మండిపడ్డారు. ఆరోజు చెల్లిని తల్లిని జగన్ అవమానించారని, ఇవాళ కూడా ఆ పార్టీ అదే తీరులో ఉందని దుయ్యబట్టారు. పట్టిసీమ నిర్మాణమైన రోజు నుంచి ఇప్పటి వరకూ గోదావరి వరద జలాలను కృష్ణా డెల్టాకు ఉపయోగించుకుంటున్నామన్నారు. రాయలసీమకు సంబంధించిన ఏ రిజర్వాయర్‌ను చూసినా 90 నుంచి 95 శాతం నీటి సామర్థంతో నిల్వ చేయగలిగాం. దీనికి ప్రధానంగా సీఎం చంద్రబాబు ముందుచూపు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అప్పట్లో కేవలం రూ.1300 కోట్లతో పట్టిసీమను నిర్మిస్తే ఇప్పుడు దాని ద్వారా రూ.50,000 వేల కోట్ల సంపదను సృష్టించిందంటే ఇది కృష్ణాడెల్టాకు వరప్రదాయినిగా భావించవచ్చునన్నారు.

# సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన క్వాంటమ్ వ్యాలీకి భూమి

**విజయవాడ, జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి రాజధాని అమరావతిలో స్థల సేకరణ దిశలో కార్యచరణను చేపట్టారు. రూ.4వేల కోట్లతో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ కోసం ఉద్దండరాయునిపాలెం,లింగాయపాలెం మధ్య సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన ప్రభుత్వం 50 ఎకరాలను కేటాయించింది.ఈ స్థలంలో మట్టి పరీక్షలు నిర్వహించారు.జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయి. ఈ-3 రోడ్డు,ఎన్-10 రోడ్డు అనుసంధానమయ్యే ప్రాంతంలో ప్రాజెక్టు రానుంది. క్వాంటమ్ వ్యాలీ లోని ఐకానిక్ భవనం కోసం డిజైన్లు తయారవుతున్నాయి. సిద్ధమైన వాటిలో సిఎం చంద్రబాబు పలుమార్పులు సూచించారు. దీంతో నమూనాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇది ఖరారైనతర్వాత టెండర్లు పిల్చి కాంట్రాక్టరును ఎంపిక చేయనున్నారు.వచ్చే జనవరి నాటికి క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో అందుబాటులోకి తీసుకుని రావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది.,అనుకున్న సమయానికి వ్యాలీని పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్ రావు అరెస్టు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** గత మార్చిలో జరిగిన ఐపిఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు (ఎస్ఆర్‌హెచ్)ను టికెట్ల విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన ఘటనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు సహా ఇతర సభ్యులను సిఐడి అధికారులు బుధవారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అప్పట్లో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలకు సంబంధించి కీలక పత్రాలను కూడా సిఐడి జప్తు చేసింది. అనంతరం అరెస్ట యిన వారిని లక్‌డికాపూల్‌లోని సిఐడి కార్యాలయానికి తరలించి అక్కడ ప్రశ్నిస్తున్నారు.
బిసిసిఐ పరిధిలో దేశ వ్యాప్తంగా వున్న రాష్ట్రస్థాయి క్రికెట్ సంఘాలలో తీవ్రమైన అభియోగాలను ఎదుర్కొంటున్న హెచ్‌సిఎ మరోమారు వార్తల్లో నిలిచింది. హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు సహా ఆయన సహచర సభ్యులను సిఐడి అరెస్టు చేయడం సంచలనం రేపింది. ఈ ఏడాది ముగిసిన ఐపిఎల్ సీజన్‌లో హైదరాబాద్ ఫ్రాంఛైజి అధిపతి ఎస్ఆర్‌హెచ్‌కు ఉప్పల్ స్టేడియం వాడుకునేందుకు హెచ్‌సిఎ అనుమతి ఇచ్చింది.

10-07Pg3exHMNWJQERTKL.qxd OK:10-07Pg3exHMNWJQERTKL.qxd 1/1/02 7:29 AM Page 1



# తిరుమల సమాచారం

## టిటిడి భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

### - బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు



**తిరుమల,జూలై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి దాతలు,భక్తులు ఇచ్చిన భూములు తెలంగాణాలో కూడా ఉన్నాయని, భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన చీఫ్: రామచంద్రరావు తెలిపారు. ఖమ్మంలో కూడా టిటిడి స్థలాలు ఉన్నాయని, అక్కడ అన్యమతస్తులు కొందరు రాజకీయ అండతో వాటిని కబ్జాచేసుకుని గోడను కూలగొట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. దేవుని స్థలాలను వాణిజ్యకార్యకలాపాలకు ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఆక్రమణలు ఆపాలని, టిటిడి భూములు ఆక్రమణలకు గురికాకుండా కాపాడేందుకు బిజెపి తరపున ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళతానన్నారు. బిజెపి తెలంగాణ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా బుధవారం ఉదయం అనురులతో కలసి తిరుమలకు చేరుకున్న రామచంద్రరావుకు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. ఆలయ అదికారులు రంగనాయకులు మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ బిజెపి చీఫ్‌గా శ్రీవారి దర్శనం చేసుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

## హోటళ్ల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు, పరిశుభ్రత ప్రధానం

### - టెండర్‌ప్రాసెస్‌పై యజమానులకు అవగాహన



**తిరుమల,జూలై 9ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం తిరుమలకు వస్తున్న భక్తుల అవసరాలకు తగ్గట్లు సాంప్రదాయమైన ఆహారపదార్థాలను అందించేందుకు టిటిడి తాజాగా జనతా,పెద్ద హోటళ్ళకు టెండర్లు ఖరారుచేస్తోంది. ఈ టెండర్లలో వ్యాపారులు పాల్గొని నిర్వహణకు ముందు హోటళ్ళ నిర్వాహకులతో బుధవారం మధ్యాహ్నం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. తిరుమలకు శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు జనతా,పెద్ద హోటళ్ళు, క్యాంటీన్లలో నాణ్యమైన రుచికరమైన సాంప్రదాయ ఆహారపదార్థాలను అందించాలన్నారు. తిరుమలకు వస్తున్న భక్తులకు సేవా దృక్పథంతో నాణ్యమైన ఆహారపదార్థాలు, లాభాపేక్ష లేకుండా పరిశుభ్రతతో నిర్ధేశించిన ధరలకు అందించాలని ఇఒ తెలిపారు. గతనెల 23న జారీచేసిన నోటిఫికేషన్ మేరకు సదరు ఈఐఒ సంబంధించిన సందేహాలపై గుర్తింపు ఉన్న హోటళ్ళ నిర్వాహకులు తమ ఆసక్తిని వ్యక్తం చేసేందుకు ప్రీ బిడ్ సమావేశమయ్యారు. నిర్ధారించిన నియమాలకు లోబడి హోటళ్ళు, క్యాంటీన్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పెద్దహోటళ్ళ నిర్వాహకులు, టిటిడి అదనపు ఎస్‌ఎఒ రవిప్రసాదు, తిరుమల ఎస్టేట్ అధికారి కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వానరాల నుండి భక్తులకు రక్షణ

### - స్మార్ట్‌స్టిక్స్‌తో ఆలయ పరిసరాల్లో నిఘా



**తిరుమల,జూలై 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వానరాలు(కోతులు)బెడద తీవ్రమైంది. అటవీప్రాంతంలో ఉండే వానరాలు ఆహారం కోసం జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గత వారంరోజులుగా తిరుమల ఆలయం పరిసరాల్లో మాఢవీధుల్లో కూడా వానరాలు సంచారం పెరిగింది. కాటేజీలు,అతిధిగృహాలు, ప్రముఖులు బసచేసే ప్రాంతాల్లోనూ వీటి సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తుల చేతుల్లో సంచులను లాగేయడం, ప్రసాదాలను లాక్కెళ్లడం చేస్తున్నాయి. దీంతో టిటిడి ఈ వానరాలను పట్టుకోవడం, లేదా దూరంగా తరిమేయడం చేసేందుకు టిటిడి అటవీశాఖను ఆదేశించింది. టిటిడి డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు వానరాల బెడదను తప్పించేందుకు బ్యాటరీతో పనిచేసే స్మార్ట్‌స్టిక్స్ తెప్పించారు. ఈ స్టిక్స్ కు పైభాగంలో ఫోకస్‌లైటింగ్ అమర్చారు. ఎక్కడైనా వానరాలు ఉంటే వాటిని తరిమేయడానికి ఈ స్టిక్‌క్రింద ఉన్న బటన్ నొక్కితే లైట్ వెలిగి ఆ కాంతికి వానరాలు పరారవుతాయి. వీటిని ప్రస్తుతం రెండు తెప్పించారు. అవసరమైన ప్రాంతాల్లో ఈ రెండింటిని అటవీశాఖ సిబ్బంది వినియోగిస్తారు.

## వెంకటేశ్వరస్వామి దర్శనంతో అనుభూతి

### - శ్రీవారి సేవలో తమిళనాడు సిజె జస్టిస్ శ్రీరామ్



**తిరుమల,జూలై 9ప్రభాతవార్తప్రతినిధి:** భగంతుని నామస్మరణతో ప్రజలు భక్తిభావంతో మెలిగినపుడే ఆ దేవుని దర్శనం అనుభూతి కలుగుతుందని తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీరామ్ విశ్వాసం వెలిబుచ్చారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుంటే మనసు ఆనందంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని అన్నారు. తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తమిళనాడు సిజె జస్టిస్ శ్రీరామ్ కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం: ఎమ్మెల్యే సిఎం రమేశ్



**తిరుమల,జూలై 9ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఏడాది పాలనలో అవలంచేస్తోందని, విజయవంతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందని బిజెపి ఎమ్మెల్యే సిఎం రమేశ్ తెలిపారు. క్రమక్రమంగా హామీలు అమలుచేసుకుంటూ వాగ్దానాలను నిలబెట్టుకుంటోందన్నారు. కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు, సాఫ్ట్‌వేర్ సంస్థలు వస్తున్నాయన్నారు. పురోబివృద్ధిని కూటమి ప్రభుత్వం సాధిస్తుందన్నారు. కృష్ణగోదావరి నదులు నీటితో పుష్కలంగా నిండాయని, రైతులకు ఎటువంటి నీటిసమస్యలేకుండా దేవదేవుడు కరుణించాడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులతో కలసి బుధవారం ఎమ్మెల్యే సిఎంరమోశ్ తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్థానికత ఉన్న హోంగార్డులను రాష్ట్రానికి రప్పించండి

### - సిఎం చంద్రబాబుకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



హోంగార్డులు, విదేశీ వైద్యా గ్రాడ్యుయేట్లు సమస్యలపై సీఎం చంద్రబాబుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ కె.రామకృష్ణ

**విజయవాడ, జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** హోంగార్డుల వేతనాల పెంపు, విదేశీ వైద్య విద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ప్రభుత్వాన్ని కోరింది.సుదీర్ఘకాలం నుంచి అపరిష్కృతంగా ఈ సమస్యలున్నాయని ప్రభుత్వానికి తెలిపింది.సీపీఐ రాష్ట్ర కార్యాలయం విడుదల చేసిన ప్రకటనను అనుసరించి ఈ అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి వేర్వేరుగా వినతి పత్రాలు ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. వైద్యవిద్యలో విదేశాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఏపీకి చెందిన విద్యార్థులకు ఏపీ వైద్య మండలి శాశ్వత రిజిస్ట్రేషన్ నిరాకరిస్తోందని ఈ నిబంధనను సవరించేలా చూడాలని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించారు. వైద్య నిపుణుల కొరత ఉన్న ప్రస్తుత తరుణంలో ఏపీఎంసీ నిబంధనల్ని మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణా, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ లాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే నిబంధనల్ని సవరించారని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో హోంగార్డుల వేతనాల పెంపు, పోలీసు సెలక్షన్లలో రాయితీలు కల్పించే అంశంపైనా నిర్ణయం తీసుకోవాలని రామకృష్ణ కోరారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 400 మంది ఏపీ స్థానికత కలిగిన హోం గార్డులు తెలంగాణాలో పనిచేస్తున్నారని వారిని రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రామకృష్ణ సీఎంను కోరారు. వేతనం పెంపుతో పాటు పోలీసు సెలక్షన్లలో నిబంధనలను సడలించి హోంగార్డులకు అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మహిళల పట్ల వైకాంగ్రెస్ తీరు సిగ్గుచేటు

### నారా భువనేశ్వరి



**విజయవాడ,జులై 9, ప్రభాతవార్త ప్రతి నిధి:** వైకాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల ఎటువంటి ద్వేష పూరిత అభిప్రాయం ఉందో మాజీ ఎంఎల్‌ఏ ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు బహిర్గతం చేశాయని నారా భువనేశ్వరి అన్నారు. 'ఎక్స్' వేదికగా ఆమె మహిళల పట్ల వైకాపా తీరు సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. మహిళా వ్యతిరేక మనస్తత్వాన్ని ఆయన వ్యాఖ్యలు బహిర్గతం చేశాయని చెప్పారు.సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలకు స్థానం లేదు. ఎంఎల్‌ఏ ప్రశాంతి రెడ్డికి నా సంఘీభావం ప్రకటిస్తున్నా... ఆమెపై చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తునన్నారు.,.మహిళల పట్ల అవమానకర పదాలు వారి విలువను తగ్గించలేదు. స్త్రీల గౌరవాన్ని దెబ్బతీసే ఏ ప్రయత్నమైనా ఖండించాల్సిందేనన్నారు.వైకాంగ్రెస్ పార్టీ నేతలు ఇంకా ఈ విషయంలో ప్రసన్నకుమార్‌రెడ్డిని సమర్ధించడం సరికాదన్నారు.

## ఉచిత బస్సు పథకం అమలుకు సన్నద్ధం

### ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు



**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీలో అన్నీ విద్యుత్ బస్సులనే తీసుకోవాలని ఆర్టీసీ పాలకవర్గం నిర్ణయించిందని ఆ సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు. వీటికోసం బస్టాండ్లలో అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేయనున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా తగిన వసతులు కల్పించాలని నిర్ణయించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అధ్యక్షతన పాలకమండలి తొలి సమావేశం విజయవాడలోని ఆర్టీసీ కార్యాలయంలో జరిగింది. ఇందులో అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్టీసీ సంస్థ గతంలో 1,489 బస్సులు కొనుగోలు చేయగా, వీటిలో 904 బస్సులకు బాడీబిల్డింగ్‌కు టెండర్లు పిలిచి ఇచ్చారు. 518 ఎక్స్‌ప్రెస్ బస్సులకు మాత్రం రీటెండరు పిలిచి అదనపు ధరతో బాడీ బిల్డింగ్‌కు కాంట్రాక్టరు కు అవకాశం కల్పించారు. దీనికి రూ.75 కోట్ల చెల్లింపుల అంశం బోర్డులో చర్చకు రాగా కొందరు సభ్యులు దీన్ని ప్రశ్నించారు. మళ్లీ టెండరు పిలిచి, ధర ఎందుకు పెంచాల్సి వచ్చిందో వివరాలన్నీ వచ్చే బోర్డు సమావేశం నాటికి తెలియజేయాలని అన్నారు. రాయలసీమ జిల్లాల్లో బస్టాండ్ల పరిస్థితి ఎలా ఉందో కడప జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సమర్థంగా అమలు చేసేందుకు ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ నెరవేర్చడంలో భాగంగా ఆగస్టు 15 మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా దీన్ని అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు సంస్థ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ అధ్యక్షతన ఏపీఎస్ ఆర్టీసీ పాలక మండలి సమావేశమైంది. విజయవాడలోని ఆర్టీసీ కేంద్ర కార్యాలయంలో జరిగిన భేటీకి ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్లు, ఈడీలు, సహా బోర్డు సభ్యులుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆర్టీసీకి సంబంధించి పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేశారు.

## అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం అర్హుల జాబితా సిద్ధం

### - వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీరావు

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం అర్హుల జాబితా సిద్ధమైంది. ఏపీ వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్హులైన రైతుల జాబితాలను సంబంధిత రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రంలో ఉన్న జాబితాలో రైతులు వారి పేర్లను పరిశీలించుకోవచ్చని వ్యవసాయ సంచాలకులు ఢిల్లీరావు తెలిపారు. అన్నదాత సుఖీభవ పోర్టల్ లోనూ ఆధార్ నెంబర్ ద్వారా తన అర్హతను తెలుసుకోవచ్చని వెల్లడించారు. మన మిత్ర వాట్సాప్ ద్వారా కూడా రైతులు వారి అర్హతను తెలుసుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. ఆధార్ నెంబర్‌ను మన మిత్ర వాట్సాప్ నంబరు 9552300009కు పంపితే వివరాలు లభ్యమవుతాయని సూచించారు. రైతు పేరు లేని పక్షంలో, అర్హత ఉందని భావిస్తే రైతు సేవా కేంద్రంలో అర్జీతో పాటు పత్రాలు సమర్పించాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పోర్టల్ లోనీ గ్రీవెన్స్ మాడ్యులులో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 13 వరకు మాత్రమే గ్రీవెన్స్ నమోదు చేసుకునే అవకాశం ఉందని ఢిల్లీరావు స్పష్టం చేశారు. వివరాలు రైతులకు మరింత చేరేలా వ్యవసాయ శాఖ సిబ్బంది ముమ్మర ప్రచారం చేయాలని ఢిల్లీరావు ఆదేశించారు. అర్హులుగా 47.77 లక్షల రైతులు: ఖిఅన్నదాతా సుఖీభవ పీఎం కిసాన్‌ఖి పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 47.77 లక్షల రైతు కుటుంబాలను అర్హులుగా గుర్తించామని కొద్ది రోజుల క్రితం వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల సర్వే ఆధారంగా 98 మందికి ఈకేవైసీ పూర్తయిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఇంకా 61,000 మందికి పూర్తి చేయాల్సి ఉందని ఢిల్లీరావు వివరించారు. సొంతభూమి కలిగిన డీ.పట్టాదారులు, ఎసైన్డ్, ఈనాం భూముల రైతులను కూడా అర్హులుగా గుర్తించామని ఢిల్లీరావు పేర్కొన్నారు. వెబ్‌ల్యాండ్‌లో ఆధార్ జత కాకున్నా, తప్పుగా జోడించినా, చనిపోయిన ఖాతాలు, నోషనల్ ఖాతాలు కలిగిన రైతులు రెవెన్యూ అధికారులను వద్దకు వెళ్లి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. అనంతరం వారికి కూడా ఈ సుఖీభవ పథకం వర్తింపజేస్తామని తెలిపారు. రైతుల అభ్యర్థనలు స్వీకరించేందుకు త్వరలో అన్నదాతా సుఖీభవ పోర్టల్ అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. భూమిలేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడంతోపాటు ఈపంటలో పేరు నమోదు చేసుకోవాలని ఢిల్లీరావు సూచించారు. అర్హత ప్రకారం అందరికి లబ్ధి చేకూరుస్తామని అక్టోబరు, 2026 జనవరి నెలల్లో 2 విడతలుగా కౌలు రైతులకు అన్నదాతా సుఖీభవ పీఎం కిసాన్ మొత్తాన్ని అందిస్తామన్నారు.

## ఐఐటి, నీట్‌లో అర్హత సాధించిన గురుకుల విద్యార్థులకు రూ.1 లక్ష ప్రభుత్వ ప్రోత్సాహకం

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఐఐటీ, నీట్ లో అర్హత సాధించి మెడిసిన్ ఇంజనీరింగ్ లో సీట్లు సాధించిన డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు రూ.1 లక్ష ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ ఆఫ్ గవర్నెన్స్ నిర్ణయించింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన ఎపీఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ కార్యాలయంలో 75 వ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఆమోదం తెలిపింది. ఐఐటి, నీట్ లో అర్హత సాధించి మెడిసిన్, ఇంజనీరింగ్ లో సీట్లు సాధించిన డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులకు రూ.1 లక్ష ప్రభుత్వ ప్రోత్సాహం, ఐఐటి, నీట్ లో అతి తక్కువ మార్కులతో అర్హత సాధించలేకపోయిన 120 మంది విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్ రాష్ట్రంలోని 10 ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో డిప్యూటేషన్ పై గురుకులాల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయుల నియామకం గురుకులాలు, ఎస్సి సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ ప్రతి గురుకులంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు గురుకులాల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు వీటితో పాటు గురుకులాల్లో పదవ తరగతి, ఇంటర్ సెకండియర్ లో ఖాళీ సీట్ల అడ్మిషన్లకు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఆమోదం తెలిపింది. ఎపీఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సమావేశంలో కీలకంగా నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందిన పల్నాడు జిల్లా వినుకొండ డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని సంకీర్తన భాయ్ తల్లిదండ్రులకు సాంత్వన పథకం కింద ఆర్థిక సాయంగా రూ.3 లక్షల చెక్కును మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అందజేశారు.ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం.ఎం నాయక్, సెక్రటరీ ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ డైరక్టర్ లావణ్య వేణి, ఎపీఎస్‌డబ్ల్యు ఆర్‌ఇఐఎస్ అడిషన్ ల్ సెక్రటరీ సునీల్ రాజ్ కుమార్, ఎపీఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ డిప్యూటీ సెక్రటరీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## గరివిడి పశువైద్య కళాశాలకు లభించని విసిఐ అనుమతులు

### ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇతర కళాశాలల్లో ఇంటర్న్‌షిప్‌కు అనుమతి

### ఉత్తర్వులు జారీచేసిన తిరుపతి ఎస్‌వివియు రిజిస్ట్రార్ డాక్టర్ పి.రవికుమార్

**గరివిడి (విజయనగరం జిల్లా), జూలై 9 ప్రభాతవార్త:** గరివిడి పశువైద్య కళాశాలకు వి సి ఐ (వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) అనుమతులు లభించ లేదు. ప్రభుత్వం కృషి ఫలితంగా హౌస్ సర్జన్(ఇంటర్షిప్)కి వెళ్లే ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మాత్రం విసిఐ అనుమతులు రాకపోయిన నేపథ్యంలో వి సి ఐ అనుమతులు ఉన్న తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం పరిధిలో గల గన్నవరం,తిరుపతి, ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలలో జాయిన్ చేసేందుకు అనుమతులు మంజూ రయ్యాయి. కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ (న్యూ ఢిల్లీ) డైరెక్టర్ జయచంద్ర భానురెడ్డి గరివిడి కళాశాల పశువైద్య విద్యార్థులకు వేరే కళాశాల ద్వారా ఇంటర్షిప్‌కి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశు విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు ప్రతులను నాలుగు కళాశాలల డీన్, అసోసియేట్ డీన్‌లకు రిజిస్ట్రార్ రవికుమార్ పంపించారు. విసిఐ అనుమతులు లభించని విద్యార్థులకు వేరే కళాశాల ద్వారా ఇంటర్షిప్ చేసేందుకు అనుమతి, ఆపై సర్టిఫికెట్ చెల్లుబాటుకి అవకాశం లభించడంతో విద్యార్థుల ఊరట ఏర్పడింది. ఈ అనుమతులకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ మంత్రి కృషి ఫలించిందని చెప్పవచ్చు.

## కొమ్మినేనికి హైకోర్టులో ఊరట, బెయిలు షరతుల్లో సవరణ

**విజయవాడ,జూలై9,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్ట్ కొమ్మనేని శ్రీనివాసరావుకు ఏపీ హైకోర్టు స్వల్పఊరట నిచ్చింది.బెయిల్ షరత్తుల్లో సవరణ చేసింది.రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో జర్నలిస్ట్ కొమ్మనేని శ్రీనివాసరావుకు మంగళగిరి కోర్టు విధించిన షరతులను అనుసరించి కొమ్మినేని తుళ్ళూరు పోలీసు స్టేషన్‌కు నిర్దేశిత వారాల్లో హాజరు కావాల్సి ఉంది. ఈ నిబంధనను .హైకోర్టు పాక్షికంగా సవరించింది. ఇకపై ఆయన తుళ్ళూరుకు బదులుగా తాడేపల్లి పోలీసు స్టేషన్ హాజరు అయ్యేందుకు ఆయనకు వీలు కల్పిం చింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మల్లిఖార్జునరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలపై తుళ్ళూరు పోలీసులు నమోదు చేసిన కేసులో ఓ టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు బెయిలు మంజూరు చేస్తూ,షరతులను విధించే అధికారం ట్రయల్ కోర్టుకు ఇచ్చింది.. దీంతో మంగళగిరి కోర్టు,ప్రతి నెలా రెండు,నాలుగో శనివారాలు తుళ్ళూరు పోలీసు స్టేషన్లో హాజరుకావాలని కొమ్మినేని శ్రీనివాసరావుకు షరతులు విధించింది. తుళ్ళూరు ఎస్‌హెచ్‌వో ముందు హాజరుకు వెళితే తనపై దాడి జరిగే ప్రమాదం ఉందని,తాడేపల్లి పీఎస్‌కు వెళ్లేందుకు వెసులుబాటు ఇవ్వాలని కొమ్మినేని కోరారు.

## స్లీపర్ సెల్స్ పై సింగిల్ జడ్జి ఉత్తర్వుల అమలు నిలుపుదల!

**విజయవాడ జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పహాల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో రాష్ట్రంలో స్లీపర్ సెల్స్‌గా వ్యవహరిస్తున్న వ్యక్తులను గుర్తించేందుకు పిటిషనర్లు సమర్పించిన వివరాల ఆధారంగా విచారణ జరపాలంటూ డీజీపీని ఆదేశిస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే నేతృత్వంలోని ధర్మాసనం నిలిపివేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి అనంతరం కేంద్ర నిఘా వర్గాల సమాచారం ప్రకారం పాకిస్థాన్–ఐఎస్ఐకి చెందిన పలువురు స్లీపర్ సెల్స్‌గా భారతదేశంలో ఉన్నారని అందులో కొందరు ఏపీలోని నంద్యాల, గుంటూరు, కడప, తదితర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని పేర్కొంటూ న్యాయవాది ఎస్.గౌతమి ప్రొద్దుటూరుకు చెందిన ఎ.శివకుమార్ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి పిటిషనర్లు సమర్పించిన వివరాల ఆధారంగా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీజేపీని ఆదేశించారు. ఈ ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనం ముందు అప్పీల్ చేసింది. మంగళవారం జరిగిన విచారణలో ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి ఉత్తర్వులపై స్టే విధించాలని అభ్యర్థించారు.

## రాజధానిలో ఎన్టీఆర్ విగ్రహానికి 10 నమూనాలు మంత్రి నారాయణ

**విజయవాడ,జూలై 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో అత్యంత ఎత్తయిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది.ఇందుకు పూర్వరంగం సిద్దమైంది.రాజధాని లోని నీరుకొండ హిల్ ఏరియాలో ఎన్టీఆర్ భారీ విగ్రహం స్మారకాన్ని నిర్మించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. క్రమంలో రాజధానిలో నిరి ్మంచే ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి పది నమూనాలు సిద్దం చేయాలని పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ సంబంధిత కన్సల్టెన్సీ ప్రతినిధులకు సూచించారు. వీటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. విగ్రహా నమూనా దాని చుట్టుపక్కల చేపట్టే నిర్మాణాలపై కన్సల్టెన్సీ ప్రతినిధులతో పురపాలక శాఖ మంత్రి సచివాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు.

విగ్రహా నమూనాలు,ఇతర డిజైన్లపై ప్రాథమిక ప్రతిపాదనలను షెలాడియా సంస్థ ప్రతినిధులు వివరించారు. నిర్మాణ ప్రాంతంలో మట్టి పరీక్షలు,ఇతర సర్వేలు చేస్తున్నట్లు చెప్పారు. నమూనాల రూపకల్పనలో టిడిపి నేత టీడీ జనార్ధన్ సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు.


KAKINADA MUNICIPAL CORPORATION

**'e' PROCUREMENT TENDER NOTIFICATION**

Roc No. 1389/2025/E4, Dated: 09.07.2025

Tenders invited through ap e procurement platform for 14 works, Tenders invited through with an estimated amount value of **Rs. 4,12,10,724/-** from the eligible contractors in the following manner.

**Four Works for an amount of Rs. 22,09,776/-**
Last date and time for downloading bid documents: Dt: 15-07-2025 upto 10-00 AM
**Four Works for an amount of Rs. 23,08,032/-**
Last date and time for downloading bid documents: Dt:21-07-2025 upto 10-00 AM
**Six Works for an amount of Rs. 3,66,92,916/-**
Last date and time for downloading bid documents: Dt:28-07-2025 upto 10-00 AM

Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada
**Mail: kkd_mplcorp@yahoo.com, Call Centre Phone:0884-2357722**
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

**OFFLINE TENDER RFP**

R.o.c.No. 3088/2025/E2 Dated: 09-07-2025

Kakinada Municipal Corporation is inviting Tenders from interested reputed firms/ organizations/ agencies. **FOR 3RD PARTY QUALITY CONTROL**
The interested agencies are paying Rs. 10,000/- for each work respectively which is Non-refundable in the form of DD drawn in favour of the Commissioner, Municipal Corporation at any Nationalized Bank payable at Kakinada.

| S.No | Description | Date & Time |
|---|---|---|
| 1 | RFP Issue Start Date & time | : From 11.00 A.M. 14/07/2025 |
| 2 | RFP Issue End Date & time | : 4.00P.M. 21/07/2025 |
| 3 | RFP document receiving Closing Date & time | : 4.00P.M. 22/07/2025 |
| 4 | Opening of Technical Bids Date & time | : 5.00 P.M. 22/07/2025 |

Contact Mobile No: **9849906516**; **kmcengineeringsection@gmail.com**

Sd/- **Bhawna,** I.A.S.
Commissioner, Municipal Corporation, Kakinada

10-7Pg6exHMNWJQE.qxd:10-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:52 AM Page 1



# సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు సరికాదు : ఉండవల్లి శ్రీదేవి



**నెల్లూరు రూరల్, జులై 9, ప్రభాతవార్త** మహిళలపై సభ్య సమాజం తల దించుకునేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఛీదరించుకుంటున్నారని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసానికి వచ్చిన ఆమె ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని కలిసి సంఘీభావం తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతిరెడ్డి గారి వ్యక్తిత్వ హననానికి పాల్పడడం దారుణమని, పూజించాల్సిన మహిళలపై సభ్యసమాజం తలదించుకునేలా వ్యాఖ్యలు సరికాదన్నారు. జబీవల అమరావతి మహిళలపై వైసీపీ నేతలు నీచంగా మాట్లాడారని గుర్తు చేశారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ మహిళల గురించి దారుణంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఎంపీగా పోటీ చేసి డిపాజిట్లు దక్కని అనిల్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. వైసీపీలో ఉన్నప్పుడు వేమిరెడ్డి దంపతులని దేవుళ్ళు అన్నారని, ఇప్పుడు పార్టీ మారిపోతే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సమంజసం కాదన్నారు. తల్లి, చెల్లిని పక్కన పెట్టారని, బాబాయ్ హత్య జరిగితే చెల్లికి న్యాయం చేసారా అని ప్రశ్నించారు. నారా లోకేష్‌కి చీర, సారె పంపిస్తామని మాజీ మంత్రి రోజా అన్నారని, అసెంబ్లీలో ఇష్టంవచ్చినట్లు మాట్లాడారని అన్నారు. అందుకే మెనార్టీగా వ్యవహరించిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు.

పర్యటనల పేరుతో కార్యకర్తలను పంపిస్తున్నారని, అమరావతికి పరిశ్రమలు రానీకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను గత ప్రభుత్వం తొక్కేసిందని, ప్రసన్న కుమార్ రెడ్డి తన వ్యాఖ్యలని వెనక్కి తీసుకుని ప్రశాంతిరెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించాలి - పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి - వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, జులై 9,ప్రభాతవార్త ప్రతినిధి:** అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో గేట్స్ ఫౌండేషనుతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది. ఆయా రంగాల్లో టెక్నాలజీని వినియోగించుకుని ప్రజలకు సేవలను మరింత దగ్గర చేసే అంశంపై గేట్స్ ఫౌండేషన్ సహకారం తీసుకుంటోంది. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి చేపడుతున్న కార్యక్రమాల ప్రగతి, పురోగతి వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుత యుగంలో టెక్నాలజీ పెద్దఎత్తున అందుబాటులో ఉంది. టెక్నాలజీ ద్వారా చాలా వరకు పనులు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నాం. అయితే ఆ టెక్నాలజీ ప్రజలకు ఎంతవరకు చేరువ చేయగలిగామనేదే ప్రధానం. రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సేవలందిస్తోంది. ఆగస్టు 15వ తేదీ నాటికి.. దాదాపు 95 నుంచి 97 శాతం ప్రభుత్వ సేవలు ప్రజలకు ఆన్ లైనులోనే అందుబాటులోకి వస్తాయి. ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. వారికి అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉంటుంది. బిల్ గేట్స్ ఫౌండేషన్ వద్ద ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుసరించే విధానాలకు సంబంధించిన సమాచారం ఉంటుంది. అలాగే టెక్నాలజీ పరంగా ఆయా అంశాల్లో ఎలా ముందుకెళ్లాలనే విషయంలోనూ వారికి నైపుణ్యం ఉంది. అందుకే వారితో కలిసి పని చేస్తున్నాం. అయితే ఆయా రంగాల్లో మనం అందిపుచ్చుకున్న సాంకేతికతను ప్రజలకు.. మరీ ముఖ్యంగా పేదలకు అందుబాటులోకి తేవాలి. టెక్నాలజీ ద్వారా ప్రజలు లాభం పొందాలి. అప్పుడే సాంకేతికతకు సార్థకత చేకూరుతుంది." అని చంద్రబాబు చెప్పారు. వైద్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో ప్రభుత్వం టెక్నాలజీని వినియోగించడానికి ప్రత్యేక కారణం ఉంది. ఈ రంగాలు ప్రజలు, పేదలకు అత్యంత అవసరమైనవి. రాబోను వైద్యమనేది సామాన్యునికి భారంగా మారుతోంది. ప్రజలపై వైద్య ఖర్చుల భారం తగ్గాలి. కొన్ని కొన్ని రోగాలకు కోట్లాది రూపాయల మేర డబ్బులు అవసరమవుతున్నాయి. అందుకే ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీతో అనుసంధానించే అంశంపై దృష్టి పెట్టాం. ప్రతిఒక్కరి నెలకొకసారి ప్రజలకు రక్త పరీక్షలు చేయాలి. రోగాలు ఏమైనా వచ్చే అవకాశం ఉందా.. అనేది ముందుగానే గుర్తించాలి. ఆ డేటా ఆధారంగా ప్రజలకు ముందుగానే ఆరోగ్య సలహాలు.. సూచనలు అందించేలా చూడాలి. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేయడం ద్వారా వారికి కావాల్సిన వైద్య సేవలు, సూచనలు అందించాలి. ప్రతి రోజూ వ్యాయామం, యోగా వంటివి చేస్తే.. సగం రోగాలు తగ్గిపోతాయి. అలాగే మన ఆరోగ్య పద్దతులు మార్చుకుంటే చాలా రోగాలు దరిచేరవు. ఇక పుట్టిన పిల్లల్లో వైకల్యం మొదలుకుని.. పోషకాహార లోపాలు ఏమైనా ఉన్నాయా అనే విషయాన్ని గుర్తించగలగాలి. దీని కోసం కేర్ అండ్ గ్రో విధానాన్ని అనుసరిస్తున్నాం. ఎవరెవరికి ఏయే ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుని.. వారిని నిరంతరం మానిటర్ చేసేలా ఉండాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ మెడికల్ కన్సల్టేషన్ ఉండాలి.

# శాకంబరి అలంకారానికి ముస్తాబైన కాణిపాకం

- విరాళంగా 20 టన్నుల కూరగాయాలు

**కాణిపాకం, జులై 9 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాయలంలు ఆషాడ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి జరుగనున్న శాకాంబరి అలంకారంకు ముస్తాబయ్యాయి. 2022 నుండి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమనికంఠేశ్వరాలయంలో శ్రీమరగదాంభిగా దేవి, దుర్గాదేవిలకు వివిధ రకాల కూరగాయలు, పండ్లుతో శాకాంబరి అలంకారంను నిర్వహిస్తున్నారు. ఈఏడాది ప్రధాన ఆలయంలో కూడా శాకాంబరి అలంకారం నిర్వహించాలని ఆలయ అధికారులు నిర్ణయించారు. ఈమేరకు అలంకరణకు అవసరమైన కూరగాయలను భక్తులు ఉచితంగా సమర్పించాలన్న విజ్ఞప్తితో భక్తులు వారికి తోచిన విధంగా వివిధ రకాల కూరగాయలు, పండ్లును విరాళంగా దేవస్థానంకు అందజేశారు. దీనితో పలమనేరు, కరా ్నటక రాష్ట్రం వద్దేపల్లె, కోలారు, ముళబాగళ్, బెంగుళూరు, తమిళనాడు రాష్ట్రం హొసూరు ప్రాంతాలలోని కూరగాయల మార్కెట్ యజమానుల నుండి విరాళంగా అందజేసిన వివిధ రకాల కూరగాయలు, పండ్లు, కరివేపాకులతో ప్రధాన ఆలయం, మణికంఠేశ్వ రాలయంలను సరా ్వంగ సుందరంగా అలంకరిస్తున్నారు. ఈఆలయాల ప్రాంగణం మొత్తా న్ని కూరగాయలు, పండ్లుతో అలంకరిస్తున్నారు. వేకువ జామున అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం కూరగాయలు, పండ్లుతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించనున్నారు.

# జగన్ బంగారుపాళ్యం పర్యటనను వివాదం చేసే ప్రయత్నం : మాజీ మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ సీఎం వైఎస్ జగన్ మామిడి రైతాంగాన్ని పరామర్శించే చిత్తూరు జిల్లా పర్యటనకు అడ్డుకునేందుకు బంగారుపాళ్యం పర్యటనను వివాదం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.మూడు వేల మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలకు నోటీసులు ఇచ్చారు. పెట్రోల్ బంకుల వద్ద పోలీసులను కాపలా పెట్టారు. అనేకమందిని హౌస్ అరెస్ట్ చేశారు. హెలీప్యాడ్ వద్ద జనం ఎక్కువ వచ్చారని లాఠీఛార్జ్ చేశారు. విచ్చలవిడిగా పోలీస్ యంత్రాంగాన్ని ఉపయోగిస్తున్నారు. పోలీసులు ఉంది లా అండ్ ఆర్డర్ కాపాడడానికా జగన్ పర్యటనను అడ్డుకోవడానికా? అంటూ విగ్రహం వ్యక్తం చేశారు. జగన్ బయటకు వస్తున్నారంటేనే వేలమంది పోలీసులు బంగారుపాళ్యం వచ్చారు. జగన్‌ను చూడడానికి వీల్లేదన్నట్లుగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు అంబటి రాంబాబు. జగన్ చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి రైతుల సమస్యలను తెలుసుకుంటున్నారు. అనేక మార్లు అనుమతిలేదని చివరికి గత్యంతరంలేక అనుమతి ఇచ్చారు. బంగారుపాత్యం హెలిప్యాడ్ హెలిప్యాడ్ వద్ద అనేక ఆంక్షలు పెట్టారు. పెట్రోల్ బంక్‌లో పెట్రోలు కొట్టకుండా నిర్భందిస్తున్నారు. జన సమీకరణ చేస్తే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్పీ మణికంఠ మాట్లాడడం బాధాకరం అన్నారు. అయితే, నారా లోకేష్ ఏం చెప్తే అది చేస్తారా? ఐపీఎస్ అధికారి అనే విషయాన్ని మరిచి నారా లోకేశ్ కోసం చెంచాలు మాదిరిగా కొందరు పోలీసులు పని చేస్తున్నారు అని దుయ్యబట్టారు. అయితే, మీ లాఠీతో జగన్‌కు వస్తున్న ఆదరణను ఆపలేరన్నారు. మామిడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత పెంచుకుంటుంది. జగన్ మాజీ ముఖ్యమంత్రి అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ప్రజల ప్రవాహాన్ని ఉప్పెనను మీరు ఆపలేరు చిత్తూరు మామిడి పంటను ధర లేక రోడ్ల మీద పడవేసి రైతులు ఆందోళన చెందుతున్నారు. అనేక వాహనాలను తనిఖీ చేసి, కొన్ని వాహనాలకు నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు, మామిడి రైతులను పరామర్శిస్తే తప్పు ఏంటి? మీకు ఎందుకు అంత భయం అని నిలదీశారు రాంబాబు, ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. మేము ఎక్కడ జన సమీకరణ చేయటంలేదు. బుర్ర లేని నారా లోకేశ్ మాటలు ఐపీఎస్ అధికారులు వినటం బాధాకరం అన్నారు. కూటమిప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు ఒక్కొక్కటి వికటిస్తున్నాయి. ప్రజలకు మీరు మంచి చేస్తే భయం ఎందుకు? రాష్ట్ర డీజీపీ మాకు కనీసం అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదు. అందుకే ఆయనకు మళ్లీ పోస్టింగ్ పొడిగిస్తున్నారు.

# పేదరికాన్ని రూపుమాపడంలో కలిసికట్టుగా పని చేయాలి:మంత్రి కొల్లు రవీంద్ర

పేదల సంక్షేమాభివృద్ధికి పి-4 కార్యక్రమం



పి-4 కార్యక్రమం అమలుపై జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ, జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంలో భాగంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్నర్షిప్ (పి 4) విధానం ద్వారా పేదల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృషానణజిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం నియోజకవర్గానికి సంబంధించి పి-4 కార్యక్రమం అమలుపై పట్టణ, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు, పార్టీ నాయకులు తదితరులతో సమావేశమై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 కార్యక్రమ ఉద్దేశాన్ని వారు వివరించి, సలహాలు, సూచనలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పి 4 ప్రపంచంలోనే ఒక గొప్ప కార్యక్రమం అని పేర్కొంటూ, మెరుగైన సమాజ నిర్మాణం కోసం రూపకల్పన చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడిన వ్యక్తుల సహకారంతో దిగువ కుటుంబాలను పైకి తీసుకురావాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని, తద్వారా 2029 నాటికి సమాజంలోని పేదరికాన్ని జీరో స్థాయికి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ ప్రణాళిక ద్వారా పేదరిక నిర్మూలన, సమాజ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం అందించేందుకు సాధ్యమవుతుందన్నారు. పి 4 పథకం సమాజంలోని అగ్రశ్రేణి 10 శాతం ధనవంతులను ప్రోత్సహించి, దిగువన ఉన్న 20 శాతం పేద ప్రజలను దత్తత తీసుకొని వారికి మద్దతు ఇచ్చేలా చేస్తుందని, ధనవంతులు మార్గదర్శిగా వ్యవహరిస్తూ దిగువన ఉన్న బంగారు కుటుంబాలకు చేయూతనందించేలా చేస్తుందన్నారు. ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో 19,17,151 బంగారు కుటుంబాలు గుర్తించగా, అందులో 1,64,546 బంగారు కుటుంబాలను 10,343 మంది మార్గదర్శిలు దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. కృష్ణాజిల్లాలో 68,948 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో 2,723 బంగారు కుటుంబాలను 3,44 మంది మార్గదర్శలు దత్తత తీసుకున్నారని, మచిలీపట్నం నియోజకవర్గంలో 9,778 బంగారు కుటుంబాలు గుర్తించామని, అందులో 398 బంగారు కుటుంబాలను 106 మంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని మంత్రి తెలిపారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించా : తెలంగాణ ఎమ్మెల్సీ

**తిరుమల,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ ఎంఎల్సి అంజిరెడ్డి తెలిపారు.

స్వామివారిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. స్వామివారు మహిమాన్విత దేవుడని, ఆయన దర్శనంతో మనసు ఆనందంగా ఉందన్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రొట్టెల పండగకు 2 లక్షల మంది భక్తులు

**నెల్లూరు కలెక్టరేట్, జులై 9, ప్రభాతవార్త** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు 4వ రోజు భక్తుల రద్దీ కొనసాగింది. నెల్లూరు నగరవాసులు భారీగా విచ్చేశారు. బుధవారం సుమారు 2లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

# అంబరాన్నంటిన శాకంబరి ఉత్సవ సంబరాలు



కూరలు, పండ్లతో అలంకరించిన దుర్గమ్మ ఆలయ ప్రాంగణం



శాకంబరిగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జులై 9, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై శాకంబరి ఉత్స వాల సంబరాలు అంబరాన్నంటాయి. బుధవారం నాడు జగన్మాత దుర్గమ్మ వారు శాకంబరి మాతగా దర్శించుకోటానిక భక్తజనం వెల్లువలా తరలివచ్చారు. క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులకు త్వరితంగా దర్శనమయ్యేలా ఇఓ వికె శీనా నాయక్ చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ భక్తుల సౌకర్యాలపై ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. దుర్గమ్మవారిని దర్శించుకున్న అనంతరం భక్తులకు కదంబ ప్రసాదాన్ని అందించారు.

- నేడు గిరి ప్రదక్షణ:

దుర్గమ్మ వారు వేంచేసియున్న ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షణ కార్యక్రమం గురువారం ఆషాఢమాసం గురు పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55లకు ఘాట్‌రోడ్డులో వేంచేసియున్న శ్రీ కామధేను ఆలయం వద్ద ప్రారంభిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. ఈ వ్యాసపౌర్ణమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున గిరి ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలన్నారు.

- నేడు పూర్ణాహుతి :

10 వ తేదీన గురువారం సప్తశతీ పారాయణం, మహావిద్యా పారాయణము, హోమము, శాంతి పౌష్టిక హోమాలు, మంటపపూజ, ఉదయం 9.30కు పూర్ణాహుతి నిర్వహిస్తారు.

- అలరించిన నృత్యనీరాజనం:

దుర్గమ్మవారి ఆలయంలో బుధవారం కోలాటం, నృత్యప్రదర్శనలు భక్తులను అలరించాయి. విజయవాడకు చెందిన శ్రీవాగ్దేవి నృత్యాలయం విద్యార్థులు నృత్యాచార్యులు సప్ప శివకుమార్ ఆధ్వర్యంలో నృత్యాన్ని ప్రదర్శించారు.

- ఇఓకు క్రికెటర్ ఎంఎస్కె ప్రసాద్ అభినందనలు:

దుర్గమ్మవారిని ప్రముఖ క్రికెటర్ ఎంఎస్కె ప్రసాద్ దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించగా ప్రసాద్ ఇఓను అభినందించారు.

# పుట్టపర్తిలో సత్యసాయి భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు

- సౌకర్యాల లేమితో అధికారుల పాట్లు - నేడు కొత్తచెరువులో సిఎం చంద్రబాబు పర్యటన - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భారీ ఏర్పాట్లు

**అనంతపురం జులై 8 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మండలంలో గురువారం పర్యటించనున్నారు. కొత్త చెరువు మండలంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల, సత్యసాయి బాలుర, బాలికల పాఠశాలలో జరిగే మెగ ఆపిటిఎం-2.0(మెగా పేరెంట్ టీచర్స్) కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ పాల్గొంటున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించే ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా గురువారం పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలో జరిగే మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ పాల్గొంటున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా అధికార యంత్రాంగం సర్వశక్తులు వడ్డుతున్నారు. ఇందులో భాగంగా, సత్యసాయి జిల్లాలో కొన్ని ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త ఓ ప్రయత్నం చేస్తోంది. అనంతపురం జిల్లా నుంచి సత్యసాయి జిల్లా కొత్తగా ఏర్పడింది. కొత్త జిల్లాలు ఏర్పాటు చేసినప్పుడు సత్యసాయిబాబా పేరును జిల్లాకు నామకరణం చేయడం హర్షం వ్యక్తం అవుతోంది. అదే సమయంలో పుట్టపర్తి కేంద్రంగా కొత్తగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భవనాలు అధిక శాతం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అనుబంధంగా ఉన్న భవనాల్లోనే నడుస్తున్నాయి. పక్కాగా ప్రభుత్వ భవనాలు లేనందున అధికారులు, సిబ్బంది అనేక అవస్థలకు గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి పోయే ప్రజలు కూడా అనేక అవస్థలకు గురవుతున్నారు. పుట్టపర్తితోపాటు కొత్తచెరువు, బుక్క పట్నం మండలాల్లో వివిధ శాఖలకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఎక్కువ భాగం భగవాన్ సత్యసాయి బాబా నిర్మించిన భవనాల్లోనే కార్యాలయాలు ఉన్నాయి. స్వచ్ఛందంగా ప్రభుత్వ కార్యాలయాలు నడుపుకునేందుకు సత్యసాయిసి సెంట్రల్ ట్రస్ట్ వారు తాత్కాలికంగా అనుమతి ఇచ్చినప్పటికీ అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ భవనాలను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తగిన చొరవ తీసుకోవాలని జిల్లా వాసులు కోరుతున్నారు. సత్యసాయి జిల్లా కేంద్ర మైన పుట్టపర్తికి మడకశిర తదితర అన్ని ప్రాంతాల నుంచి లింక్ రహదారులు ఇంకా పకడ్బందీగా నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ఆ దిశలో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ పూర్తి చర్యలు తీసుకోవాల్సి ఉంది. అదే సమయంలో పుట్టపర్తి మండలంలోని కప్పలబండ ఏపిఐఐటి ఆధ్వర్యంలో ప్రోత్సహించేందుకు 100 ఎకరాల భూమి కొనుగోలు చేశారు.



# రేపు వెలగపూడిలో 'ప్రపంచ జనాభా దినోత్సవం'

- హాజరుకానున్న సిఎం చంద్రబాబు
- ఏర్పాట్లు పరిశీలించిన గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జులై 9:** ఈ నెల 11వ తేదీన తుళ్ళూరు మండలం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం సమీపంలో 'ప్రపంచ జనాభా దినోత్సవం' సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొననున్న నేపథ్యంలో అందుకు సంబంధించి ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ తో కలసి పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు,, వాహనాల పార్కింగ్ , సీటింగ్ , త్రాగునీరు, పారిశుద్ధ్య పనులు తదితర నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు.

# అమరావతి స్ఫూర్తితో 'తుడ' అభివృద్ధి

- సంస్థ పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు, డ్రైన్ల నిర్మాణం
- పంచాయతికార్యదర్శుల సమావేశంలో తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి కీలక నిర్ణయాలు



**తిరుపతి,జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన తిరుపతి నదరానికి శ్రీవారి దర్శనార్థం ప్రతిరోజూ లక్షలాదిమంది భక్తులు వస్తున్నారని, ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని సంతోషంగా తిరిగి వెళ్ళేవిధంగా అన్ని సౌకర్యాలు తుడ కల్పిస్తుందని తుడ ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి తెలిపారు. సిఆర్‌డిఎ పరిధిలో రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకుని తుడ పరిధిలో అభివృద్ధి పనులు మొదలుపెట్టామన్నారు. రాష్ట్రఅభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువమంత్రి నారాలోకేశ్ పడుతున్న కష్టంలో భాగం కావాలన్న సంకల్పంతో తుడ అభివృద్ధికి కష్టపడుతున్నామన్నారు. తుడ అభివృద్ధిలో కీలకమైన గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో బుధవారం తిరుపతిలోని కచ్చపి సమావేశం మందిరంలో తుడ ఉపాధ్యక్షుడు శుభం బన్సల్‌తో కలసి తుడ ఛైర్మన్ దివాకర్‌రెడ్డి సుదీర్ఘసమావేశం నిర్వహించారు. తుడ పరిధిలోని ప్రతి గ్రామానికి రోడ్లు, తాగునీరు, డ్రైన్ల నిర్మాణానికి ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. ఈ పనుల్లో పంచాయతి కార్యదర్శులు పూర్తిసహాయసహకారాలందించాలని ఆయన కోరారు. తుడ పరిధిలో లేఅవుట్ల అనుమతులు సరళతరం చేస్తున్నామని, అక్రమ లే అవుట్లు ,అనుమతులులేని భవన నిర్మాణాలు పంచాయతి కార్యదర్శులు గుర్తించాలన్నారు. సమాజ అభివృద్ధిలో మీ భాగస్వామ్యం కీలకమని స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రచరిత్రలోనే మొదటిసారి 4 మున్సిపాల్టీలు, 9నియోజకవర్గాలు, 39 మండలాల ఎంపిడిఒలు, 1,100పైగా గ్రామపంచాయతీలు కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. పంచాయతి పరిధిలో కార్యదర్శులు అక్రమ లేఅవుట్లు ఎలా గుర్తించాలి, ఎలా అనుమతులు ఇవ్వాలని, భవననిర్మాణాల అనుమతలు తదితర అంశాలనుకూలంకుషంగా వివరించారు. మండలాలు, జిల్లాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైందని, వారి హోదాకు ఎలాంటి భంగం కలగకుండా చూస్తామని తుడ ఛైర్మన్ స్పష్టం చేశారు.

# పరామర్శల పేరుతో జగన్ విధ్వంసకర ర్యాలీలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ జులై 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతుల పరామర్శ పేరుతో విధ్వంసకర ర్యాలీలు చేయడం జగన్ కే చెల్లాయని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. బంగారుపాళ్యంలో హెలీప్యాడ్ నుంచి పర్యటన చేసే స్థలం వద్దకు ర్యాలీగా రావడంపై మండిపడ్డారు. హెలిప్యాడ్ వద్దకు 30 మందికి అనుమతిస్తే 300 మంది వచ్చారన్నారు. సీఎం గా పని చేసిన వ్యక్తి ఈ సమాజానికి ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. ముందు వేసుకున్న ప్లాన్ ప్రకారమే ర్యాలీలు చేస్తున్నారన్నారు. పోలీసులు, విలేకరులపైనా దాడులకు తెగబడుతున్నారన్నారు. మంత్రివర్గం సమావేశం అనంతరం సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్ ,అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. రాబోయే సమస్యలను ముందే ఊహించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. చిత్తూరు,అన్నమయ్య, జిల్లాల్లో మామిడిరైతులుఇబ్బందులు పడ్డారు. 2.5 లక్షల టన్నుల తోతాపురి మామిడి ఉత్పత్తి జరిగింది. మామిడతి ఉత్పత్తి బాగా పెరిగే సరికి ధర తగ్గింది. తోతాపురి మామిడిని పల్ప్ పరిశ్రమలే కొంటాయి. గతేడాది నిల్వలు ఉండటంతో ఆ పరిశ్రమలూ ఆసారి కొనలేదు. తోతాపురి మామిడిని రూ.12కు కొనాలని నిర్ణయించాం. రూ.8కు మామిడికొనాలని ఆయా పరిశ్రమలకు చెప్పాం. ప్రభుత్వం తరపున కిలోకు రూ.4 సాయం చేస్తామని చెప్పాం. అన్నమయ్యజిల్లాల్లో 99శాతం కొనుగోలు చేశాం. చిత్తూరు జిల్లాలో 80 శాతంకొనుగోలు జరిగింది.

## పాపాలు చేసిన జగన్ నాకు శాపాలు పెట్టడం ఏంటి? : మంత్రి నారా లోకేష్


**విజయవాడ,జులై9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంది మీరే కదా జగన్‌గారు అంటూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు.,"ఎక్స్" వేదికగా ఆయన మాజీ సీఎం జగన్‌పై పలు విమర్శలు చేసారు.

ఇప్పుడు దొంగే దొంగా దొంగ అన్నట్టు, ఎందుకీ నాటకాలు? 2020- 21లో మొదటి బ్యాచ్ ప్రారంభం అయ్యింది. యూనివర్సిటీకి కనీసం సొంత బిల్డింగ్ లేకుండా, ఫుల్ టైం ఫ్యాకల్టీ కూడా లేకుండా 3 ఏళ్ళు నడిపించింది మీ ప్రభుత్వంలో కాదా? కనీసం ఫుల్ టైం ఫ్యాకల్టీ కూడా లేకుండా కన్సల్టెంట్లతో నడిపించి, విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు.

10-7Pg5.qxd:10-7Pg5.qxd 1/1/02 5:44 AM Page 1



# భారత్‌పై చైనా 'వాటర్ బాంబ్'!



## బ్రహ్మపుత్ర నదీజలాలపై భారీ డ్యామ్ నిర్మాణం

**ఇటానగర్,జూలై 9:** భారత్‌తో సరిహద్దులో ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. దీన్ని చైనా వాటర్ బాంబ్‌గా ఉపయోగించే అవకాశం ఉందని అరుణాచల్‌ప్రదేశ్ సిఎం పెమా ఖండూ వ్యాఖ్యానించారు. చైనా మిలటరీ కంటే ఈ డ్యాంతోనే అతిపెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా వ్యూహాలకు దీటుగా భారత్ కూడా పలుచర్యలు తీసుకుంటోంది. భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌కు సమీపంలో ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ డ్యాంను చైనా నిర్మిస్తోంది. దీనికి యార్లుంగ్ త్సాంగ్పో ఆనకట్టగా పేరపెట్టింది. టిబెట్‌లో యార్లంగ్ సాంగ్పో నదిగా ప్రసిద్ధమైన బ్రహ్మపుత్ర నదిపై ఈ జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి 2024లో చైనా సర్కారు ఆమోదం తెలిపింది. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ఐదేళ్లలో దీన్ని నిర్మించాలని డ్రాగన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 60 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు. బ్రహ్మపుత్రనది భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశించేందుకు మలుపు తిరిగే ప్రదేశంలో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు సాయంతో చైనా బ్రహ్మపుత్ర నదిలో జలప్రవాహాన్ని నియంత్రించగలదు. భారీ మోతాదులో వరద నీటిని భారత భూభాగంపైకి వదిలి విధ్వంసం సృష్టించగలదు. అందుకే దీన్ని వాటర్ బాంబ్‌గా అరుణాచల్‌ప్రదేశ్ సిఎం పెమా ఖండూ అభివర్ణించారు.

చైనా మిలటరీ కంటే ఈ ఆనకట్టే భారత్‌కు అత్యంత ప్రమాదకరమని పెమాఖండూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేసి ఉంటే ఈ డ్యాం వల్ల భారత్‌కు పెద్దగా సమస్య వచ్చేదికాదని పెమా ఖండూ తెలిపారు. ఎందుకంటే ఆ ఒప్పందం ప్రకారం బ్రహ్మపుత్ర జలాలను కొంతమేర తప్పనిసరిగా కిందకు వదలాల్సి వస్తుందన్నారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయనందున వేసవికాలంలో బ్రహ్మపుత్ర జలాలను భారత్‌లోకి రాకుండా చైనా మళ్లించే అవకాశం ఉందన్నారు. తద్వారా అసోం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు తీవ్ర నీటిఎద్దడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి భారీగా వరద ఉంటుంది. ఒకేసారి పెద్ద మొత్తంలో నీటిని విడుదల చేస్తే దిగువనున్న ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చైనా ఎప్పుడు ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. ఆనకట్ట నిర్మించి వారు అకస్మాత్తుగా నీటిని విడుదల చేస్తే, మన మొత్తం సియాంగ్ బెల్ట్ నాశనం అవుతుంది. ముఖ్యంగా ఆది తెగ సహా ఆ తరహా సమూహాలు అక్కడ ఎక్కువగా నివాసం ఉంటారు. ఆది తెగ ఆస్తి, భూమి, ముఖ్యంగా మానవ జీవితం వినాశకరమైన ప్రభావాలను ఎదుర్కొంటాయి. అసోంలో కూడా బ్రహ్మపుత్ర నది వరద వల్ల భారీ నష్టం సంభవిస్తుందన్నారు.

చైనా నిర్మిస్తున్న డ్యాం పూర్తైతే సియాంగ్, బ్రహ్మపుత్ర నదులు ఎండిపోయే ప్రమాదం ఉందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకోసమే అరుణాచల్‌లో కూడా ఓ ప్రాజెక్టునునిర్మించనున్నాం. దానివల్ల మా నీటి అవసరాలను దానిద్వారా తీర్చుకునే అవకాశం ఉంటుంది. చైనా నిర్మిస్తున్న ప్రాజెక్టు భారత్‌చైనా సరిహద్దుకు కేవలం 30 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. రక్షణ పరంగానూ భారత్‌కు దీనివల్ల సమస్యలు పొంచిఉన్నాయి. యుద్ధ పరిస్థితులు తలెత్తితే ఈ ప్రాజెక్టులో నిల్వచేసిన నీటిని చైనా వాటర్ బాంబ్‌గా ప్రయోగించే ప్రమాదం ఉంది.



## ఆర్థిక నేరస్తురాలు మోనికా కపూర్

# అమెరికాలో అరెస్టు

**న్యూఢిల్లీ, జూలై 9:** రెండుదశాబ్దాలుగా ఆర్థికనేరాల్లో నిందితురాలిగా ఉంటూ తప్పించుకుని అమెరికాలో తలదాచుకున్న ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారు మోనికా కపూర్‌ను ఎట్టకేలకు సిబిఐ భారత్‌కు రప్పించింది. దిగుమతి లైసెన్స్‌లను దుర్వినియోగంచేసి కోట్లాదిరూపాయలు మోసానికి పాల్పడిందన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ఆమె రెండుదశాబ్దాల క్రితమే అమెరికాలో ఆశ్రయం పొందుతున్నారు. ఆమెపై ప్రత్యేకించి మోనికా ఓవర్సీస్ సంస్థపేరిట 2.36 కోట్ల బంగారం దిగుమతుల్లో కూడా మోసం ఉందని సిబిఐ గుర్తించింది. 1998లో ఆమె తన సోదరులు రాజన్‌ఖన్నా, రాజీవ్‌ఖన్నాలతోకలిసి శిక్షార్హమైన నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. షిప్పింగ్ బిల్లులు ఫోర్జరీ చేయడం, ఇన్వాయిస్‌లు, బ్యాంక్ సర్టిఫికేట్లు, ఎగుమతుల్లో అవకతవకలు వంటివాటికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. బంగారం ఉచిత దిగుమతులకోసం ఆరు లైసెన్సులు తీసుకుని వాటిని దుర్వినియోగంచేసారని, వాస్తవానికి ఆ లైసెన్సులు జ్యూయెలరీ ఎగుమతులకు నిర్దేశించినవని సిబిఐ వాదించింది. ఎగుమతులకు బదులుగా అహ్మదాబాద్ కేంద్రంగా ఉన్న డీప్ ఎక్స్‌పోర్ట్స్‌కు విక్రయించినట్లు నేరం మోపారు. అంతేకాకుండా మోనికా సంస్థ దిగుమతులను ఎలాంటి సుంకాలు లేకుండా బంగారం దిగుమతులుచేసుకున్నదని, దీనివల్ల భారత ఖజానాకు 1.44 కోట్లనష్టం వాటిల్లినట్లు అభియోగాలు నమోదుచేసారు. ఆమె సోదరులను ఢిల్లీకోర్టు 2017లో ఒకకేసులో శిక్ష విధించింది. ఇక మోనికా కపూర్ అయితే విచారణ, దర్యాప్తు, కోర్టు విచారణను తప్పించుకుంటూ వస్తోంది. 1999లో ఆమె అమెరికాకు వెళ్లిపోయారు. 2002లో కేసునమోదుకాగా ఛార్జిషీటు 2004లో దాఖలుచేసారు. కాగా మోనికా కపూర్‌ను ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారుగా 2006లో ప్రకటించారు. ఇందుకు సంబంధించి నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ కాగా ఇంటర్‌పోల్ రెండ్‌కార్నర్‌నోటీసు కూడా జారీచేసింది. 2010లో భారత ప్రభుత్వం ఆమెను తమకు అప్పగించాలని అమెరికాను అభ్యర్థించింది. అయితే ఈ అప్పగింత ప్రక్రియ న్యాయపరమైన సవాళ్లతో జాప్యం జరిగింది. కపూర్ తన అప్పగింతను సవాల్‌చేసింది.

తనను అక్కడ చిత్రహింసలకు గురిచేస్తారని, ఆమె వాదించింది. ఐక్య రాజ్య సమితిఒప్పందం ప్రకారం అమెరికా విదేశీ వ్యవహారాలు, సంస్కరణలు పునర్వ్యవస్థీకరణ చట్టానికి వ్యతిరేకంగా 1998లో ఆమె చేసిన క్లెయిమ్‌లన్నింటినీ తిప్పికొట్టారు. కాగా తాజాగా మోనికాకపూర్‌ను అమెరికాలో అదుపులోకి తీసు కుంది. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం ఎఎ 292లో కపూర్‌ను సిబిఐ అధికారులు భారత్‌కు తీసుకువచ్చారు. ఈ అప్పగింత ఒక మేజర్ రికార్డు అని ఉద్దేశ్యపూర్వక ఎగవేతత దారులు ఎక్కడ ఉన్నా ఎప్పటికైనా భారత్‌కు రావాల్సిందేనన్న వాదనను నిజంచేసిందని సిబిఐ అధికారులు చెపుతున్నారు.



## ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగు కన్నుమూత!

**భోపాల్, జూలై 9:** ఆసియాలోనే అత్యంత వృద్ధ ఏనుగుగా పేరుపొందిన 'వత్సల' మహిళా ఏనుగు మంగళవారం తుదిశ్వాస విడిచింది. మధ్యప్రదేశ్‌లోని టైగర్ రిజర్వులో ఇది మృతిచెందింది. ఏనుగు ముందుకాళ్ల గోళ్లకు గాయాలు కావడంతో అభయారణ్యంలోని ఖైరైయాన్ కాలువసమీపంలో కూర్చుని ఉండిపోయింది. వైద్యులు, సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ పైకి లేవలేకపోయింది. తర్వాత మృతిచెందినట్లుపన్నా టైగర్ రిజర్వు ప్రకటన విడుదలచేసింది. 100 ఏళ్లకుపైగా బతికిన ఈ ఆడ ఏనుగును దాదీమా, నానిమా అనే పేర్లతోపిలిచేవారు. వత్సల మృతితో వన్యప్రాణుల చరిత్రలో ఒక అధ్యాయం ముగిసిందని సీనియర్ అటవీ అధికారి ఒకరు తెలిపారు. అటవీ అధికారులు సిబ్బంది సమక్షంలో ఆ ఏనుగుకు అంత్యక్రియులు నిర్వహించామని తెలిపారు వృద్ధాప్యం వల్ల వత్సలకు దృష్టిలోపం వచ్చింది. ఎక్కువదూరం నడవలేకపోయింది. హినౌటా ఎలిఫెంట్ క్యాంప్ నుంచి ప్రతిరోజు స్నానం చేయించడానికి తినడానికి దీన్ని ఖౌరైయాన్ కాలువ వద్దకు తీసుకెళ్లేవారు. ప్రతిరోజూ వత్సలకు వైద్య నిపుణుల సమక్షంలో రీక్షలు నిర్వహించేవారు. పూర్తి సంరక్షణ వల్లనే వత్సల చాలా ఏళ్లు బతికిందని అధికారులు తెలిపారు. కేరళలోని నర్మదాపురంలో పుట్టిన ఈ ఏనుగును పన్నాకు తీసుకొచ్చారు. గత కొన్నేళ్లుగా పన్నా పులుల సంరక్షణ కేంద్రంలో పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ వచ్చింది. వత్సల మృతిపై రాష్ట్ర సిఎం మోహన్ యాదవ్ విచారం వ్యక్తంచేసారు.

# బీహార్‌లోనూ ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారు..



## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు!

**పాట్నా, జులై 9:** బీహార్‌లో ప్రతిపక్షాల ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహారాష్ట్ర తరహాలో నితీశ్‌కుమార్ పార్టీ తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేపట్టిన బీహార్ బంద్‌లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభకు, మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ముందుగా ఇండియా కూటమికి మెజారిటీ ఉన్నట్లు పలు సర్వేలు వెల్లడించాయని రాహుల్ పేర్కొన్నారు. కానీ అనుకోని విధంగా తాము ఆయా ఎన్నికల్లో ఓడిపోయామన్నారు.

అనంతరం ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఎన్నికలకు వారం రోజుల ముందు దాదాపు కోటి మంది కొత్త ఓటర్లను చేర్చినట్లు గుర్తించామన్నారు. అలా కొత్త ఓటర్లను చేర్చిన అన్ని నియోజకవర్గాల్లో బిజెపి గెలుపొందిందని ఆరోపించారు. బీహార్‌లోను అదే కుట్ర పన్నుతున్నారని అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తాము ఓటర్ల జాబితా అడిగినప్పటికీ ఎన్నికల కమిషన్ అధికారులు ఇప్పటివరకు దానిని తమకు అందించలేదని రాహుల్ ఆరోపించారు. రాజ్యాంగ విలువలను రక్షించాల్సిన ఎన్నికల కమిషన్ తన బాధ్యతలు మరిచి బిజెపి సూచనల మేరకు పనిచేస్తోందని విమర్శలు గుప్పించారు. ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న బీహార్ బంద్‌పై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ ప్రభుత్వంలో ఎలాంటి తప్పులు చూపించడానికి అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ నేతలు ఎన్నికల కమిషన్‌ను లక్ష్యంగా చేసుకున్నారని బిజెపి నేత షానవాజ్ హుస్సేన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ బంద్ ముసుగులో వారు చేస్తున్న గూండాయిజాన్ని రాష్ట్ర ప్రజలుస్వయంగా చూస్తున్నారన్నారు. భారత పౌరులు మాత్రమే రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయాలనే ఆలోచనతో మాత్రమే ఇసి ఓటర్ల జాబితాలను సవరిస్తుందన్నారు.

# చైనా, పాక్, బంగ్లాల మైత్రితో భారత్‌కు పొంచి ఉన్న పెనుముప్పు



## సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్

**న్యూఢిల్లీ, జూలై 9:** చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల కలయిక భారత్ సుస్థిరత, భద్రతకు తీవ్ర సవాళ్లను సృష్టించగలదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యానించారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని పలు దేశాల్లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని అదునుగా చేసుకొని, వాటిపై విదేశీ శక్తులు పట్టును పెంచుకునే ముప్పు ఉందన్నారు. దీనివల్ల కూడా భారత్‌కు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ సీడీఎస్ ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో పాక్ కొనుగోలు చేసిన ఆయుధాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనావేనని ఆయన గుర్తు చేశారు. చైనా ఆయుధ తయారీ కంపెనీలతో పాకిస్థాన్ పెద్దఎత్తున ఒప్పందాలను కుదుర్చుకుందని అనిల్ చౌహాన్ తెలిపారు. ఆయా కంపెనీల ఆయుధ తయారీ యూనిట్లు, నిపుణులు పాక్ గడ్డపై కూడా కార్యకలాపాలు సాగిస్తుండొచ్చని అంచనా వేశారు. అణ్వస్త్ర దేశాలైన భారత్ పాక్‌లు మే 7 10 మధ్య తొలిసారిగా నేరుగా సైనిక శక్తులతో తలపడ్డాయన్నారు. నాలుగు రోజుల ఆపరేషన్ సిందూర్ వేళ చైనా సరిహద్దుల్లో ఎలాంటి అసాధారణ సైనిక చర్యలూ చోటుచేసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. చైనా పాక్ మధ్య వ్యూహాత్మక స్నేహం ఉందని, ఆపరేషన్ సిందూర్ చాలా తక్కువ రోజులే కొనసాగడంతో చైనా వైపు నుంచి స్పందన రాలేదని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. అయినప్పటికీ ఆ రెండు దేశాల స్నేహాన్ని తప్పకుండా భారత్ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పాక్ అణ్వాయుధ బ్లాక్ మెయిలింగ్‌కు భయపడకుండా ఆపరేషన్ సిందూర్‌ను భారత్ నిర్వహించిందన్నారు. రెండు అణ్వస్త్ర దేశాల మధ్య సైనిక ఘర్షణకు ఆపరేషన్ సిందూరే ఏకైక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. భారత్ చేపట్టిన ఈ సైనిక చర్య చాలా ప్రత్యేకమైందని, దాని నుంచి ఆసియా దేశాలతో పాటు యావత్ ప్రపంచం పాఠాలను నేర్చుకోవచ్చన్నారు.

**ఇకపైనా సంప్రదాయక సైనిక ఘర్షణలే**

రాబోయే కాలంలోనూ సంప్రదాయక సైనిక ఘర్షణలే జరిగే అవకాశం ఉంది. అణ్వాయుధాల వినియోగం దాకా పరిస్థితులు తీవ్రతరం కావు. ఇందుకు మూడు ప్రాథమిక కారణాలు ఉన్నాయి. మొదటి కారణం ఏమిటంటే అణ్వాయుధాలను తొలుత ప్రయోగించకూడదనే భారత్ పాలసీ. అందుకే ఏ పరిస్థితుల్లోనైనా పాక్ కూడా భారత్‌తో సాధారణ తరహా (సంప్రదాయక) సైనిక ఘర్షణకే దిగుతుంది. రెండోకారణం ఏమిటంటే ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా పాక్ సంప్రదాయక సైనిక ఘర్షణనే మొదలుపెట్టింది. మూడో కారణం ఏమిటంటే భారత్‌తో జరిగే సైనిక ఘర్షణలను ఏ స్థాయికి తీసుకెళ్లాలనేది పాక్ ఇష్టం. పాక్ స్పందించే రేంజ్ కంటే పెద్ద రేంజ్ లోనే భారత్ బలమైన సమాధానం ఇవ్వగలదు. ఈవిషయం పాక్‌కు బాగా తెలుసు. అందుకే అది సంప్రదాయక ఘర్షణకే పరిమితం అవుతుందిఖి అని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

**బాలిస్టిక్, హైపర్ సోనిక్, క్రూయిజ్ క్షిపణులతో పెద్దసవాల్**

సంప్రదాయక సైనిక ఘర్షణను పతాక స్థాయికి తీసుకెళ్లే సత్తా భారత్‌కు ఉందని సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. సైబర్, ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ మార్గాల్లోనూ దాడులు జరిపే సత్తా మన దేశానికి ఉందన్నారు. శత్రువులు ఈ తరహా దాడులు చేసినా ధీటుగా ఎదుర్కోగలమని ఆయన పేర్కొన్నారు. అయితే బాలిస్టిక్, హైపర్ సోనిక్, క్రూయిజ్ రకాల క్షి పణులు, పెద్దసంఖ్యలో డ్రోన్లు, దిశను మార్చుకుంటూ ప్రయాణించే మిస్సైళ్లు, డ్రోన్ల నుంచి పూర్తిస్థాయి రక్షణను కల్పించే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఇంకా ప్రపంచంలో ఎక్కడా అందుబాటులోకి రాలేదన్నారు. రాబోయే కాలంలో ఈ తరహా సవాళ్లను ఎదుర్కొనేలా భారత్ సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఏ క్షణమైనా శత్రుదేశాల దాడులను తిప్పికొట్టగల సైనిక సంసిద్ధత, 365 రోజుల్లో 24/7 అలర్ట్‌గా ఉండే వైఖరి అవసరమన్నారు.

## కర్ణాటకలో సిఎం మార్పు అనివార్యమా?

### అభివృద్ధి కోసమే ఢిల్లీకి వచ్చామంటున్న సిఎం, డిప్యూటీలు

**న్యూఢిల్లీ, జూలై 9:** కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారం ఇప్పుడు ఢిల్లీకి చేరింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇద్దరూ ఒకేసారి హస్తినలో పర్యటిస్తుండటంతో రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు ఊపందుకున్నాయి. కొందరు ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పును కోరుతున్నారనే వార్తల నేపథ్యంలో, ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ అధిష్ఠానంతో సమావేశం కానున్నారనే ప్రచారం ఈ ఊహాగానాలకు ఊతమిస్తోంది. అయితే, ఈ పర్యటన పూర్తిగా రాష్ట్ర అభివృద్ధి పనులకు సంబంధించిందేనని అటు సిద్ధరామయ్య, ఇటు డికె శివకుమార్ స్పష్టం చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డికె శివకుమార్, తాను రాష్ట్ర నీటి పారుదల ప్రాజెక్టులకు నిధుల గురించి చర్చించేందుకు వచ్చానని తెలిపారు. మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు ఉండబోవని ఆయన తేల్చిచెప్పారు. "సీఎం సిద్ధరామయ్య రక్షణ మంత్రితో సమావేశం కోసం వచ్చారు. మా పర్యటనలన్నీ అభివృద్ధి కోసమే" అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, ఆయన పాట్నా పర్యటన నుంచి తిరిగి రాగానే కలుస్తానని డికె వివరించారు. మరోవైపు, పార్టీ కర్ణాటక ఇన్‌చార్జ్ రణ్‌దీప్ సుర్జేవాలా బెంగళూరులో ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. దీనిపై డికె స్పందిస్తూ, జిల్లా స్థాయిలో పార్టీని పునర్వ్యవస్థీకరించాలని అధిష్ఠానం కోరుతోందని, దానిపైనే సుర్జేవాలా కసరత్తు చేస్తున్నారని చెప్పారు. 2023లో కాంగ్రెస్ ఘన విజయం సాధించినప్పటి నుంచి సీఎం పదవిపై చర్చ కొనసాగుతూనే ఉంది. అప్పట్లో కుదిరిందని చెబుతున్న ఒప్పందం ప్రకారమే మార్పు జరగనుందనే వాదనలు వినిపిస్తున్నా, కాంగ్రెస్ దీనిపై అధికారికంగా స్పందించలేదు.

# ఆస్ట్రేలియాపై భారతీయులకు పెరుగుతున్న క్రేజ్!



**మెల్‌బోర్న్, జూలై 9:** పర్యాటకం కోసం ఆస్ట్రేలియా వెళ్లే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సులభతరం చేసిన వీసా నిబంధనలు, పెరిగిన విమాన సర్వీసులు ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అందమైన ప్రకృతి, ప్రత్యేకమైన వన్యప్రాణులు, సిడ్నీ ఒపెరా హౌస్ వంటి అద్భుత కట్టడాలు ఉన్న ఆస్ట్రేలియా అంటే భారతీయులకు ఎప్పటనుంచో ఆసక్తి ఉన్నప్పటికీ, ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. టూరిజం ఆస్ట్రేలియా గణాంకాల ప్రకారం, ఈ ఏడాది మార్చితో ముగిసిన సంవత్సరంలో సుమారు 4.50లక్షల మంది భారతీయులు ఆస్ట్రేలియాను సందర్శించారు. ఇది గతేడాదితో పోలిస్తే 9.4 శాతం అధికమని టూరిజం ఆస్ట్రేలియా కంట్రీ మేనేజర్ (ఇండియా అండ్ గల్ఫ్) నిశాంత్ కాశికర్ తెలిపారు. పర్యాటకుల పెరుగుదలకు ప్రధాన కారణం సులభతరం చేసిన వీసా ప్రక్రియ అని ఆయన వివరించారు. అమెరికా, యూకే వంటి దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియా వీసా విధానం పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండటం, పాస్‌పోర్ట్‌ను భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేకపోవడం, బయోమెట్రిక్స్ లేదా ఇంటర్వ్యూలు వంటివి లేకపోవడంతో భారతీయులకు చాలా సౌకర్యంగా మారిందని పేర్కొన్నారు.

వీసాతో పాటు భారత్‌ఆస్ట్రేలియా మధ్య విమాన కనెక్టివిటీ కూడా భారీగా పెరిగింది. కరోనాకు ముందు వారానికి కేవలం 8 విమానాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 27కు చేరింది. అంతేకాకుండా అమెరికా డాలర్‌తో పోలిస్తే ఆస్ట్రేలియన్ డాలర్ మారకం రేటు స్థిరంగా (సుమారు రూ. 55.56) ఉండటం కూడా సానుకూల అంశమని కాశికర్ అన్నారు. సిడ్నీ, మెల్‌బోర్న్ వంటి నగరాలతో పాటు ఇప్పుడు టాస్మానియా, కంగారూ ఐలాండ్ వంటి కొత్త ప్రదేశాలను చూసేందుకు కూడా భారత పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు.

## గురుత్వాకర్షణ లేని స్థితిలో మెంతి, పెసరసాగుపై అధ్యయనం

### భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లా



**న్యూఢిల్లీ, జులై 9:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వివిధ పరిశోధనలు చేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా ఆయన ఐఎస్ఎస్‌లో రైతు అవతారం ఎత్తారు. రోదసిలో గురుత్వాకర్షణ లేని పరిస్థితుల్లో మెంతి, పెసర సాగుపై ఉండే ప్రభావాలపై అధ్యయనం చేస్తున్నారు. ఇందులో భాగంగా చిన్నపాటి గాజు పాత్రలో మెంతి, పెసర విత్తనాలను వేసి ఐఎస్ఎస్‌లోని నిల్వ ఫ్రీజర్ ఉంచి జీరో గ్రావిటీలో అవి ఏ విధంగా మొలకెత్తుతాయనే విషయాన్ని అధ్యయనం చేశారు. వాటికి సంబంధించిన ఫొటోలను తీశారు. ధార్వాడ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హోసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్ధపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తల సహాయంతో శుక్లా ఈ ప్రయోగాన్ని చేశారు. భూమిపైకి వచ్చాక ఆ మొలకలలో వచ్చిన జన్యుమార్పులు, పోషక విలువలను పరిశీలించినట్లు ఆక్సియం స్పేస్ వెల్లడించింది. మరో ప్రయోగంలో శుక్లా మైక్రో ఆల్గేలను అధ్యయనం చేశారు. వీటికి జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సిజన్, జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పరిశీలించారు. స్టెమ్ సెల్ పరిశోధన, విత్తనాలపై సూక్ష్మ గురుత్వాకర్షణ ప్రభావాన్ని అధ్యయనం చేయడం, వ్యోమగాములు స్టేషన్‌లోని స్క్రీన్‌తో సంభాషించేటప్పుడు సమాచారాన్ని విశ్లేషించే వారి మానసిక సామర్థ్యం వంటి విషయాలను గమనిస్తున్నామని ఈ విషయాలు తనకు ఆనందాన్ని కలిగిస్తున్నాయని శుక్లా పేర్కొన్నారు. పరిశోధకులకు, స్పేస్‌స్టేషన్‌కు మధ్య వారధిగా ఉండి, వివిధ పరిశోధనలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.

యాగ్జియం -4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి గతవారం ఐఎస్ఎస్ చేరుకున్న సంగతి తెలిసిందే. అంతరిక్షంలోకి వెళ్లినప్పటి నుంచి శుక్లా అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణవ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను భారత విద్యార్థుల కోసం చిత్రించారు. ప్రయోగాల్లో భాగంగా వ్యోమగాముల బృందం తమ మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం నిర్వహించింది.

# ఉత్తరకొరియా పౌరులను అప్పగించిన దక్షిణకొరియా

**సియోల్, జూలై 9:** తన ప్రత్యర్థి ఉత్తర కొరియాతో సంబంధాలను మెరుగుపరుచుకునేలా దక్షిణ కొరియా కీలకమైన చర్య చేపట్టింది. ఈ ఏడాది సముద్రంలో రక్షించిన ఆరుగురు ఉత్తర కొరియా పౌరులను సురక్షితంగా వారి స్వదేశానికి తిరిగి పంపినట్లు దక్షిణ కొరియా యూనిఫికేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు లీ జే మ్యుంగ్ పరిపాలనలో ఇరు దేశాల మధ్య సయోధ్యను పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలలో ఇది ఒక ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు.

ఈ ఏడాది మార్చి, మే నెలల్లో వేర్వేరు సమయాల్లో కొందరు ఉత్తర కొరియా పౌరుల పడవలు దారి తప్పి దక్షిణ కొరియా సముద్ర జలాల్లోకి ప్రవేశించాయి. వారిని దక్షిణ కొరియా అధికారులు రక్షించి అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారు తమను స్వదేశానికి పంపాలని పదేపదే కోరుకుంటున్నారని, వారి పూర్తి అంగీకారంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఉదయం ఇరు దేశాల మధ్య ఉన్న సముద్ర సరిహద్దు రేఖ దాటించి వారిని ఉత్తర కొరియా అధికారులకు అప్పగించినట్లు తెలిపింది. ఈ అప్పగింత ప్రక్రియ కోసం ఉత్తర కొరియాను సంప్రదించేందుకు సియోల్ చేసిన ప్రయత్నాలు విఫలమైనప్పటికీ, చివరికి ఉత్తర కొరియా అధికారుల సహకారంతో ఇది విజయవంతంగా పూర్తయింది.

గత నెలలో కొరియాల మధ్య సంబంధాలను మెరుగుపరిచే చర్యలలో భాగంగా, సరిహద్దుల్లో ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా ప్రచారం చేసే లౌడ్‌స్పీకర్లను దక్షిణ కొరియా సైన్యం ఆపివేసింది. ఈ చర్య ఇరు దేశాల మధ్య నమ్మకాన్ని పునరుద్ధరించడానికి, కొరియా ద్వీపకల్పంలో శాంతిని పెంపొందించడానికి సహాయపడుతుందని అప్పట్లో రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. చర్చలను పూర్తిగా నిలిపివేయడం అవివేకమని, అమెరికాతో సమన్వయం చేసుకుంటూనే ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలని అధ్యక్షుడు లీజేమ్యుంగ్ గత వారం వ్యాఖ్యానించిన విషయం గమనార్హం. 195053 యుద్ధం కేవలం యుద్ధ విరమణతో ముగిసింది కానీ శాంతి ఒప్పందం జరగనందున, సాంకేతికంగా ఇరు దేశాలు ఇప్పటికీ యుద్ధ వాతావరణంలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ

ఎలమంచిలి ,జూలై 9, ప్రభాతవార్త



మండలంలోని పిఎన్ఆర్ పేట గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పాటు సుపరిపాలన అందించిందని, ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అభివృద్ధి ఏంటో ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే అర్థమైందని, గత ప్రభుత్వంలో విధ్వంసం జరిగిందని, ఈ ప్రభుత్వంలో వికాసం వైపు అడుగులు పడుతున్నాయని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు అందించడం జరిగిందని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, ఈ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని, నెలరోజుల పాటు సుపరిపాలన కార్యక్రమంపై ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రచారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయరామరాజు, మాజీ మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, రాష్ట్ర అంగన్వాడి సెల్ ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ, గొన్నాబత్తుల శేషు, మండల ప్రధాన కార్యదర్శి గెంజి శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ ఊడి రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదలాడ శ్రీనివాసరావు, మొగ్గ బాబురావు, ఊటకూటి సత్తిబాబు, ఎడ్ల చిన్నబాబు, ఎడ్ల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దేశవ్యాప్త సమ్మె

రాంబిల్లి ప్రభాతవార్త




రాంబిల్లి మండలంలో కార్మికులు పెద్ద ఎత్తున దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనడం జరిగింది, ముందుగా ఎన్ ఏ ఓ బి మెయిన్ గేట్ ముందు గంటపాటు రాస్తారోకో సిఐటియు నాయకులు నిర్వహించారు, అనంతరం రాంబిల్లి ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నుండి రాంబిల్లి సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి కూడలిలో మానవహారం నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు దేవుడు నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ట్రేడ్ యూనియన్ చేస్తున్న లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలని , కార్మికులకు కనీస వేతనం 26000 అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైములు చెల్లించాలని,, మోటారు కార్మికుల నష్టం చేసే జీవో 21 రద్దు చేయాలని, రైతులకు మద్దతు ధర కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చందక రామకృష్ణ, ఐద్వా మండల కార్యదర్శి సిహెచ్ మంగతాయారు, సిఐటియు నాయకులు ఎం నారాయణ రావు, కాసియా, బద్ది భాస్కరరావు, అంగన్వాడీలు ఆశా కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, ఆట, ముఠా, కొబ్బరి ఒలుపు కార్మికులు మరియు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

## సింహాచలం గిరి ప్రదక్షిణలో మజ్జిగ పంపిణీ చేసిన క్రెడాయ్

విశాఖపట్నం, జూలై 9 ప్రభాతవార్త




ప్రతిష్టాత్మకమైన సింహాచలం గిరి ప్రదక్షిణలో పాల్గొన్న వేలాది మంది భక్తులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేస్తూ, క్రెడాయ్ విశాఖపట్నం యువజన విభాగం మహిళా విభాగం బుధవారం ఉదాహరణగా నిలిచాయి. భక్తులకు సేవ చేయాలనే ఉద్దేశంతో, ఈ రెండు విభాగాల సభ్యులు అనుభవాన్ని జోడించుకుంటూ, సమర్థవంతంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రదక్షిణ మార్గంలో కీలకమైన ప్రాంతమైన విశాలాక్షినగర్‌లో మజ్జిగ పంపిణీ కోసం ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రెడాయ్ విశాఖపట్నం ప్రతినిధులు మాట్లాడుతూ,"మా సంస్థ సామాజిక బాధ్యతను కొనసాగించే భాగంగా, గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు సహాయంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఇలాంటి పవిత్ర యాత్రలో భక్తుల కోసం మా వంతు సేవ చేయడం మా కోసం గర్వకారణం," అని పేర్కొన్నారు.క్రెడాయ్ సేవా కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు. శిబిరం వద్ద నిత్యతో పనిచేసిన సభ్యులకు పలువురు భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

## మంజూరైన దక్షిణ కోస్తా రైల్వేని ప్రారంభించాలి

విశాఖపట్నం, జూలై 9 ప్రభాతవార్త



పునర్వ్యవస్థీకరణ బిల్లు ప్రకారం మంజూరైన దక్షిణ కోస్తా రైల్వే ప్రారంభించడానికి అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ సెక్రెటరీ సిహెచ్ శంకరరావు ఒక ప్రకటనలో విమర్శించారు. జోన్ ప్రకటించిన ఐదు సంవత్సరాల వరకు డీఓఆర్ సిద్ధంచేయటానికి కూడా దొరకపాలేదని, ఎట్టకేలకు 2019 మార్చిలో డీఓఆర్ సిద్ధం చెయ్యటానికి ఓఎస్డీను నియమించారని,ఎట్టకేలకు 2019 ఆగష్టు 26 న రైల్వే బోర్డుకు డీ పీ ఆర్ సమర్పించారని ప్రకటనలో తెలిపారు.వెంటనే డీపీఆర్ ఆమోదించాల్సి గెజిట్ నోటిఫికేషన్ జారీచేయాల్సిన కేంద్రప్రభుత్వం ఎట్టకేలకు 2019 డిసెంబర్ 26 న దక్షిణ కోస్ట్ రైల్వే జోన్ ఆమోదించిందని తెలిపారు.కాబినెట్ ఆమోదం పొందిన తర్వాత కూడా అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చెయ్యలేదని తద్వారా భవనాలు,ఇతర మౌలిక సదుపాయాలు లేక కొత్త జోన్ ఏర్పాటు మరింత ఆలస్యమైందని తెలిపారు.

## ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ధర్నా

జగదాంబ, జూలై 9, ప్రభాతవార్త



ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ యొక్క డివిజనల్ యూనిట్ అయిన ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, విశాఖపట్నం డివిజన్ సభ్యులు కేంద్ర ట్రేడ్ యూనియన్ల ఇచ్చిన ఒక రోజు దేశవ్యాప్త సమ్మె పిలుపులో పాల్గొన్నారు.ఐసిఈయు విశాఖపట్నం డివిజన్‌లోని 21 బ్రాంచ్ యూనిట్లలో సమ్మె జరిగింది. విశాఖపట్నంలో జరిగిన సమ్మె ధర్నాను మాజీ ఎమ్మెల్సీ కామ్రేడ్ ఎంవీఎస్ శర్మ ప్రసంగించారు. ఈ సమ్మె ఎన్ డీ ఏ ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా జరిగిందని ఎంవీఎస్ శర్మ అన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ రంగాలను, బ్యాంకులు,ఎల్ ఐ సి, జిఐసి, స్టీల్ ప్లాంట్, బిఎస్ఎన్ఎల్ ఇతర రంగాలను ప్రైవేటీకరించి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీమాలో ఎఫ్ డి ఐ ని 100 % పెంచాలనే ప్రతిపాదన పాలసీదారుల ప్రయోజనాలకు హానికరం అన్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జి ఎస్ టి మరొక ప్రజా వ్యతిరేక చర్య. బ్యాంకులు, ఎల్ ఐ సి లో సిబ్బంది నియామకం అవసరం చాలా ఉందన్నారు. ఈ సమావేశానికి ఐసిఈయు అధ్యక్షురాలు కాం. ఎం కామేశ్వరి అధ్యక్షత వహించారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ

జగదాంబ, జూలై 9, ప్రభాతవార్త



పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పుట్టినరోజు, ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కంచరపాలెం హైవే కప్పరాడ జంక్షన్ వద్ద "మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్" ఆధ్వర్యంలో జరిగిన ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డా॥ఈతలపాక సుజాత, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ, 47వ వార్డు కార్పొరేటర్ కామేశ్వరి హాజరై ఎం ఆర్ పి ఎస్ జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు పెట్ల వెంకటరమణ, డి.రాజేష్ బాబు, కొత్త కన్నారావు, ఈవి ఆర్ వి కుమార్, జార్జి విక్టర్, గొటుకాడ నర్సింగరావు, ఈ.ఈశ్వరరావు, కడితి సామారావు, పి.కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో సందడి..మెగా పేరెంట్స్‌డేకి హోంమంత్రి "అనిత" రాక

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాసంస్థల్లో చేపట్టే మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి అన్ని విద్యాసంస్థల్లో సందడి వాతావరణం నెలకొంది. ఎన్నడూ ఊహించిన రీతిలో పాఠశాలల్లో అతిథులకు ప్రత్యేక ఆహ్వానాలు, మామిడి తోరణాలతో స్వాగతాలు.. పువ్వుల అలంకరణలు.. మొక్కలు నాటే కార్యక్రమాలు.. ఈ విధంగా పాఠశాలల్లో దర్శనమిస్తున్నాయి. ఆయా ప్రధానోపాధ్యాయులు కళాశాల ప్రిన్సిపాల్ లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అన్ని పాఠశాలలో విజయవంతంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ఉద్దేశంతో ఎవరికి వారే పోటీ పడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ పాఠశాలలు అయితే అందంగా తీర్చిదిద్దారు. ఈ మేరకు నక్కపల్లి డిగ్రీ కళాశాల వద్ద జరిగే మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వస్తారని అంచనాలతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను బుధవారం పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి శాఖ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు అద్దూరి లో వరాజు తదితరులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వెంకటేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర హోం మంత్రి చేతుల మీదుగా అడ్డరోడ్డు సర్కిల్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సీసీటీవీ కెమెరాలను, ద్విచక్ర వాహనాలను ప్రారంభించే కార్యక్రమం జరుగుతుందని వెంకటేష్ తెలిపారు. ఈ మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలను మండలం లోని అన్ని విద్యాసంస్థల్లో పార్టీ నాయకులు, సర్పంచులు, తల్లిదండ్రులు, పాల్గొని విజయంతో చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు ప్రిన్సిపాల్ లు సలీమా, ఉషారాణి, శ్రీదేవి, రత్తయ్య లతో పాటు ఎంఈఓ కే. నరేష్ ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## పరపతి సంఘాలకు చైర్ పర్సన్ నియామకం

నక్కపల్లి, ప్రభాతవార్త





పాయకరావుపేట నియోజకవర్గం లోని పలు పరపతి సంఘాలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో కూటమికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులకు ఆయా పరపతి సంఘాలకు చైర్ పర్సన్ లు ఇరువురేసి సభ్యులను నియమించారు. నక్కపల్లి మండలంలోని వేంపాడు సొసైటీకి చైర్మన్ గా మాజీ సర్పంచ్ వెలగా శ్రీనివాసరావు ఆయనతోపాటు సభ్యులుగా అడపా గణేశ్వరరావు, దారబాల నరసింహమూర్తి, గొడిచర్ల సొసైటీకి చైర్మన్ గా దార్ల కృష్ణ, సభ్యులుగా ప్రగడ అప్పారావు, చిట్టూరి గోవిందరావు, ఎస్. రాయవరం మండలం పెనుగొల్లు కు జనసేనకు కేటాయించడంతో రెడ్డి పవన్ కుమార్, సభ్యులుగా సిహెచ్ తాతబ్బాయి, డి. నాగేశ్వరరావు, ఎస్. రాయవరం సొసైటీకి తుమ్మల నాగేశ్వరరావు, సభ్యులుగా గారా చిన్నప్పారావు, కే .రమణ, కోటవురట్ల సొసైటీకి మాజీ ఎమ్మెల్యే కుమారుడు వ్యాచలపు జనార్ధన్ లను ఎంపిక చేశారు. ఈ మేరకు వారు ఆయా సొసైటీలో బాధ్యతలు స్వీకరించాల్సి ఉంది. ఈ సందర్భంగా వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మిక చట్టాలు అనుసరించి కనీస వేతనం చెల్లించాలి

మాకవరపాలెం జూలై 9 ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను గౌరవించి కనీస వేతనాలు అమలుపరచాలని అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ నాయకురాలు ధనమ్మ డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా వామపక్ష సంఘాల పిలుపు మేరకు మాకవరపాలెంలో అంగన్ వాడి ఆశా కార్యకర్తలు భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా మండలంలో తామరం కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కు అందజేసిన అనంతరం గాంధీ విగ్రహం వద్ద కార్యక్రమం చేపట్టారు. సాధారణమైన తన డిమాండ్లను పరిష్కరించేలా పాలకుల మనసు మార్చాలని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని గుల్లిపాడు, జి జగన్నాథపురం, దోసలపాడు, ముకుందరాజు పేట గ్రామాల్లో బుధవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శి సత్యనారాయణ తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు.

## మెగా తల్లిదండ్రుల సమావేశంనకు విస్తృత ఏర్పాట్లు

నక్కపల్లి, ప్రభాతవార్త



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 10న నిర్వహింప తలపెట్టిన విస్తృతస్థాయి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నకు ఏర్పాట్లు పూర్తయ్యాయని స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. మంగళవారం మండలంలో పలు ప్రాధమిక,ఉన్నతపాఠశాలల్లో ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు.పెదబోదుగల్లం హైస్కూలులో హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చేస్తున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.పేరెంట్స్ కి ఆహ్వానాలు పంపడం, గ్రామంలో పెద్దలను కలిసి మెగా పేరెంట్స్ మీటింగ్ కి ఆహ్వానించడం, పాఠశాలను సర్వాంగసుందరంగా అలంకరించడం, పాఠశాలల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు వివరించడం , హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులను అందించడం, గుణాత్మక మైన విద్యావిధానంపై సమావేశంలో చర్చించడం,ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలపై అవగాహనకల్పించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమావేశాలు జరుగుతున్నాయని అన్నారు.పెదబోదుగల్లం హైస్కూలులో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం హెచ్.ఎమ్. ఎస్.జయశ్రీ,ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను 28 కమిటీలుగా విభజించి కార్యక్రమం విజవంతం అయ్యేలా కృషి చేస్తున్నారు. ఈ మేరకు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సలీమా అధ్యాపకురాలు నాగలక్ష్మి కలసి ఈ సమావేశాలకు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తో పాటు మాజీ జెడ్పిటిసి కురం దాసు నూకరాజు, వేంపాడు ఎంపీటీసీ కొంచెం మధు, పళ్ళ రాంబాబులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్ ఫల్గుణరావు,ఎ.వి.ఎల్.ఎన్ కుమారి, వి.పద్మావతి,నాగేశ్వరరావు, రమేష్ బాబు, శ్రీదేవిలు పాల్గొన్నారు.

## ఎండిఓ దెందుకూరి ఆకస్మిక తనిఖీలు.. సిబ్బందికి పలు సూచనలు.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని పలుచోట్ల పడుతున్న వర్షాలకు గ్రామాల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. మండలంలోని పలు గ్రామాల్లో శానిటేషన్ పరిస్థితి ఏ విధంగా ఉంది అనేది క్షుణ్ణంగా పరిశీలించారు. బంగారమ్మపేట, గొడిచర్ల తో పాటు పలు ప్రాంతాల్లో పర్యటించిన అక్కడున్న సచివాలయ, శానిటేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కాలువలు గాని, రహదారులు గాని ఉండకూడదని, వాతావరణ పరిస్థితు లను బట్టి సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నాయి కనుక ఇంటింటికి ఆరోగ్యపరమైన సూత్రాలు పాటించేటట్లు, మరిగించిన మంచినీటిని తాగేటట్లు అవగాహన కల్పించాలని తెలియజేశారు. కొవ్వూరు సుజాత ప్రజా ఫిర్యాదుల విభాగంలో ఇంటికి సంబంధించి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరుగా వాళ్ళ ఇంటికి వెళ్లి విచారణ చేపట్టారు. ఇన్చార్జ్ ఈవోపీ ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శి తోపాటు పలువురు ఉన్నారు .

## గుత్తులపుట్టు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### - డీఎంఅండ్‌హెచ్‌ఓ డా.విశ్వేశ్వర నాయుడు తనిఖీ

పాడేరు,జూలై 9, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గుత్తులపుట్టు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంను అకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. టి విశ్వేశ్వర నాయుడు తనిఖీ చేశారు. గుత్తులపుట్టు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లో కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ ద్వార రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసారు. రోగులకు నిర్వహిస్తున్న రోగ నిర్ధారణ పరిక్షలు అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ఐ.ఆర్.ఎస్ 5 శాతం 2 వ రౌండ్ స్ప్రేయింగ్ ను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం పి.హెచ్.సిల పరిధిలో గుత్తులపుట్టు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం విధులు నిర్వహిస్తున్న కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ వారి యొక్క హెడ్ క్వార్టర్ లో నివాసం ఉంటూ రోజువారి విధుల సమయం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధిగా తేరిచి ఉంచాలను సమయపాలన పాటిస్తూ విధులను నిర్వహించాలని అన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్నరోగులకు మెరుగైన వైద్య సేవలు అందించుటై 14రకాల రోగ నిర్ధారణ పరిక్షలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 105 రకాల మందులను అందుబాటులో ఉండునట్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ మాతా శిశు సేవలు మరియు సంక్రమిత అసంక్రమిత వ్యాధుల సేవలతో పాటు రోజు 25 మందికి రోగ నిర్ధారణ పరిక్షలు జరిపి చికిత్సలు నిర్వహించాలని అనంతరం గ్రామ సందర్శనలు జరుపాలని అన్నారు, ప్రతి నెల వెల్ నేస్ సెషన్స్ 2 పైబడి నిర్వహించాలని, ప్రతి నెల 10 యోగ సెషన్స్ నిర్వహించాలని ప్రతి గురువారం 2 మంచి నీటి నాణ్యత పరిక్షలు జరపాలని, ఈ సంజీవిని కాల్స్ ప్రతి రోజు 10 తక్కవ కాకుండా చేసి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లో ద్వార నిర్వహించిన ప్రతి ప్రోగ్రాం ఫోటోలను వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. జన ఆరోగ్య సమితి కమిటీ మీటింగ్ నెలకు 1 నిర్వహించి తీర్మానం ద్వార నిధులను వెచ్చించాలని అయన తెలిపారు. 13 రకాల రిజిస్టర్లను అందుబాటులో ఉంచాలని ఫ్యామిలి ఫిజిషియన్ క్యాంప్ రిజిస్టర్ 1 సచివాలయంలో ఉండునట్లు చర్యలు తీసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించడం జరిగింది. పి.హెచ్.సిలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ముఖ ఆదారిత హాజరు వారికి కేటాయించిన కేంద్రాలలోనే నమోదు చేసుకోవాలని సిగ్నల్ లేని యెడల సమీప సిగ్నల్ ప్రదేశంలో మాత్రమే విధిగా హాజరు వేయాలని అన్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు ముఖ ఆదారిత హాజరు లాగిన్ లో తని ఖీ చేస్తూ లొకేషన్ ఆదారంగా అప్రువల్ చేయాలని వైద్యాధికారులకు అన్నారు. వైద్యాధికారి అనుమతి లేనిదే కార్యాలయాలకు రాకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయానికి ప్రతి రోజు సాయంత్రం . 3గంటల నుంచి ఆరు గంటల వరకు వైద్యాధికారులు లేదా వైద్య సిబ్బంది తమ సమస్యల గ్రీవెన్స్ ను అందజేయాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పి.హెచ్.సిల పరిధి వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంసిబ్బంది వారి హెడ్ క్వార్టర్ లో నివాసం ఉంటూ విధులను నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు, ఉన్నతాదికారుల ఆదేశాలను పాటించని సిబ్బందిపై శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య వైద్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కూనవరంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

### - కనీస వేతనాలు చెల్లించాలి సిఐటియు నాయకుల డిమాండ్

కూనవరం, జూలై 9, ప్రభాతవార్త




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కూనవరంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించారు. సుమారు 10 కార్మిక సంఘాలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సుమారు 400 మందితో నిర్వహించిన ఈ ర్యాలీ కూనవరం, టేకులబోరు మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు మండల కార్యదర్శి కొమరం పెంటయ్య, జిల్లా నాయకురాలు రాజేశ్వరిలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుపరిచి వారికి కనీస వేతనంగా రూ. 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాలలోనున్న స్కీం వర్కర్లను, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అలాగే కార్మికులకు ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కూడా వారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సున్నం రంగమ్మ, పాయం సీతారామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, మడెం బాబు, రైతు సంఘాల నాయకులు ఆవుల ఉపేంద్ర, మురళి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ లక్ష్మీ ప్రసన్న, లలిత, ఆశా వర్కర్లు సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, వీఆర్ఏ యూనియన్ నాయకులు కామేష్, మిడ్డే మీల్స్ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నక్కపల్లిలో సమ్మె జయప్రదం


నక్కపల్లి, ప్రభాతవార్త




సిఐటియు నక్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో కార్మిక సమ్మె జయప్రదంగా సాగింది. నక్కపల్లి నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద నుంచి కార్మికులు భారీ ర్యాలీగా జాతీయ రహదారిపై నుండి నక్కపల్లి కో ఆపరేటివ్ బ్యాంక్ వద్దకు వెళ్ళి అక్కడ నుండి జాతీయ రహదారిపై నుండి ఉపమాక ఆర్చ్ వద్ద ముగిసింది.ఈ ర్యాలీ లో రైతు మెడకు ఉరితాడు, కార్మిక చట్టాలకు సంకెళ్లు కళారూపాలు ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. ఈసందర్భంగా జరిగిన ర్యాలీకి,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, సిఐటియు మండల కన్వీనర్ ఎం.రాజేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు సమ్మె చేశారు. ఎందరో పోరాటాలు, త్యాగాలు ఫలితం గా వచ్చిన ఎనిమిది గంటల పనిదినాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలు, అందాని, అంబానీల లాభాలు కోసం పది, పన్నెండు గంటలకు పెంచితూ కార్మికుల శ్రమను దోపిడి చేయడానికి పూనుకున్నారు, అంతేకాకుండా నలబై నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి పారిశ్రామికవేత్తల లాభాలు కోసం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేసి కార్మికులను కట్టుబానిసలుగా మార్చి వెట్టిచాకిరి చేయించే ప్రయత్నం చేస్తున్నారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాము. అంతేకాకుండా అంగన్వాడీ,ఆశ, ఐకేపీ,మిడ్డేమీల్, పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు డిల్లీ లో చేసిన పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు చట్టం చేయాలని, ఎం.ఎస్.స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాజేష్, ఎం.దుర్గారాణి, లక్ష్మీ రాజ్యం, సుబ్బలక్ష్మీ, లోవరాజు, తులసీ, వరలక్ష్మి, సత్యనారాయణ, ఎం.మహేష్ బాబు,కోడా కశీ, బి.రాము,బి.చంటి, నారాయణరావు, సూర్యనారాయణ, నాగేశ్వరరావు, తాతాజీ, అర్జున తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న దంట్ల వెంకటస్వామి

ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొద్దపు నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ వైస్ ప్రెసిడెంట్ దంట్ల వెంకటస్వామి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భూతి ఇంచార్జ్ బి అప్పారావు, ఐ టి డి పి అశోక్ కుమార్, పెద్దపల్లి హైస్కూల్ చైర్మన్ బి మానేశ్వర్రావు, దంట్ల భాస్కరరావు, గొర్రెలను వాసు, గల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

# వార్త

గురువారం 10, జూలై 2025




భక్తులతో సెల్ఫీ దిగిన ఎంపీ భరత్, గిరిప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ భరత్ తదితరులు

# సింహగిరి ప్రదక్షణకు పోటెత్తిన భక్తులు



సుమారు 15 లక్షల మంది ప్రదక్షణలో పాల్గొన్నారు... -గిరి ప్రదక్షిణ రథం ప్రారంభించిన అశోక గజపతి రాజు -ప్రశాంతంగా గిరి ప్రదక్షణ -గోవింద నామస్మరణతో మారుమోగిన సింహాచలం -దేవస్థానం, జీవీఎంసీ, పోలీస్ శాఖ స్వచ్ఛంద సంస్థల సేవలు భేష్

8లో

## లోకేష్‌ను కలిసిన రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్



విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్... మంత్రి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్... మాధవ్ ను మంగళగిరి శాలువాతో సత్కరించారు. ప్రతిపక్షంలో ఉండగా శాసనమండలిలో ప్రజా సమస్యలపై కలిసి పోరాడిన సందర్భాన్ని ఇద్దరు నేతలు నెమరు వేసుకున్నారు. మృదు స్వభావిగా పేరున్న మాధవ్‌కు రాష్ట్ర సమస్యలపై సంపూర్ణమైన అవగాహన ఉంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని లోకేష్ అన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి




విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

అధికారులు ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, గిరిజన ప్రాంతాల నుండి కేజీహెచ్ కి వచ్చే రోగులకు సరైన వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర వైద్యాదికారులను కోరారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము బుధవారం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ, నీటి పారుదల, విద్య, వైద్య, ఆరోగ్య, త్రాగు నీటి సరఫరా, రహదారులు, పంచాయతి రాజ్ తదితర శాఖలలో జరుగుతున్న ప్రగతి పై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా కలక్టర్ హరేంధిర ప్రసాద్, అల్లూరి సీతారామరాజు జిల్లా కలక్టర్ దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, అరకు శాసన సభ్యులు రేగటి మత్స్యలింగం, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, జడ్పీ సీఈవో నారాయణ మూర్తి,జెడ్ పిటిసిసి సభ్యులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో ప్రజలకు అత్యవసర వైద్యం కోసం కేజీహెచ్‌కు వస్తారని, అలాంటి వారికి మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే ఏజన్సీ లో పనిచేసే వైద్యులకు, సిబ్బందికి మంచి సదుపాయాలు కలుగజేస్తే తప్పకుండా అక్కడి ఉండి పనిచేస్తారన్నారు. గిరిజన ప్రజలు కేజీహెచ్ లోని ఎస్.టి. సెల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సభ ప్రారంభమైన వెంటనే స్థాయి సంఘ సమావేశాలు, సర్వ సభ్య సమావేశాలు వేరు వేరుగా 8వ పేజీలో

## ఆన్లైన్ బుకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్




విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎకి చెందిన అన్ని రకాల కళ్యాణమండపాలు బుకింగ్ విధానం అంతా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆన్లైన్ బుకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ అన్నారు. బుధవారం ఉదయం విఎంఆర్‌డిఎ బాలల థియేటర్‌లో ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విఎంఆర్‌డిఎకి చెందిన అన్ని ఫంక్షన్ హాళ్లు ఆన్లైన్‌లో ఉంచుతున్నామని, ప్రజలకు అవసరమైన తేదీల్లో ఆన్లైన్‌లో చూసుకొని బుక్ చేసుకునే సదుపాయం కల్పించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్‌డిఎ కార్యదర్శి మురళీ కృష్ణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో విశాఖ కేంద్రంగా ఇసాయ్‌ఫార్మా జిసిసి ఏర్పాటు

### గీతం సందర్శనలో ఇసాయ్‌ఫార్మా సిఐఓ వెల్లడి

8లో




## శ్రీ సంపత్ వినాయఘర్ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త టి.ఎస్.రాజేశ్వరన్ అస్తమయం

విశాఖపట్నం జూన్ 9 ప్రభాతవార్త

ఆశీల్మెట్ట వద్ద గల శ్రీ సంపత్ వినాయఘర్ ఆలయం వ్యవస్థాపక ధర్మకర్త టి.యస్.రాజేశ్వరన్ బుధవారం ఉదయం 6.30 గంటలకు పరమపదించారు. శ్రీ సంపత్ వినాయఘర్ ఆలయ ప్రాశస్త్యం నలుదిశలా తెలిసేలా కృషి చేసిన రాజేశ్వరన్ మృతి పట్ల ఆధ్యాత్మికవేత్తలు, నగర ప్రముఖులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శ్రీ సంపత్ వినయాఘర్ స్వామి శాంతి చేకూరుస్తారని ప్రార్థిస్తూ... రాజేశ్వరన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజేశ్వరన్ పార్థివదేహాన్ని సందర్శనార్థం పిఠాపురం కాలనీ కళాభారతి వెనుక గల తన నివాసం వద్ద 8వ పేజీలో



## విశాఖలో రౌడీ షీటర్ దారుణ హత్య



యువతంటే మార్పును ఆశించే నవతరం. అవకాశాలను అందిపుచ్చుకొని భవితకు బాటలు వేసుకునే శక్తి. తలుచుకుంటే ఏదైనా సాధించే ఆత్మవిశ్వాసం వారి సొంతం. చెడు వ్యసనాలకు బానిసలై కొందరు మాత్రం పెడదోవ పడుతున్నారు. వీరిలో కొందరు యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని కష్టపడుతున్నారు. మరికొందరు లక్ష్యం లేకుండా మద్యం, డ్రగ్స్??, జూదం, నేరాలకు అలవాటై 8వ పేజీలో

# సింహగిరి ప్రదక్షణకు..

సింహాచలం, జులై 9, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి గిరి ప్రదక్షణ బుధవారం ఉదయం 5 గంటల నుండి భక్తులు గుంపులు గా తరలివెళ్లారు. కొందరు భక్తులు మెట్ల మార్గం సింహగిరి చేరుకొని స్వామి వారిని దర్శించికొని టెంకాయ కొట్టి వెళ్లగా కొందరు తొలిపావాంఛ వద్ద నుండి లక్షలాది మంది భక్తులు తరలివెళ్లారు. వరాహ, నరసింహ, రూపాలను ఒక్కటిగా చేసికొని వరహాలక్ష్మి నరసింహ స్వామి వెంజేసిన సింహగిరి కొండ చుట్టూ 32 కిలోమీటర్లు ప్రదక్షణ చేసేందుకు బుధవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఏటా జరిగే గిరి ప్రదక్షణ ఉత్సవానికి జిల్లా నుండి భక్తులు తరలివస్తారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గా సింహగిరి నరహరిని పూజిస్తారు. సింహగిరి చుట్టూ ప్రదక్షణ చేసి మొక్కులు చెల్లించుకుంటారు. కలెక్టర్ హరేందిర ప్రసాద్, పోలీస్ కమిషనర్, సింహాచలం దేవస్థానం ఈ.ఓ త్రినాథరావు ఆధ్వర్యంలో తగు ఏర్పాటు లు చేసారు. భక్తులకు అల్పాహారం అందించేందుకు అందించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలుస్టాలు ఏర్పాటు చేసాయి. వైద్య సేవలు అందించారు. భక్తులు సేద తేరేందుకు పలు చోట్ల కుర్చీలు, గ్రీన్ మాట్స్, పరుపులు ఏర్పాటు చేశారు. సింహచలం తొలి పావంచ దగ్గర గిరి ప్రదక్షిణ రథాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులతో కలిసి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు జెండా ఊపి బుధవారం ప్రారంభించారు. స్వామి వారి రథం కొండ చుట్టూ 32 కిలో మీటర్ల దూరం ప్రయాణించి మళ్లీ తొలి పావంచల వద్దకు చేరుకుంటుంది. మార్గ మధ్యలో భక్తుల పూజలు అందుకుంటూ రథం ముందుకు సాగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ వల్ల భూ ప్రదక్షిణ చేసిన పుణ్యం దక్కుతుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని.. దేవస్థానం, జీవీఎంసీ, పోలీస్ తదితర అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా గిరి ప్రదక్షిణ విజయవంతం చేస్తామని చెప్పారు. దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వేంద్ర త్రినాథరావు, కార్పొరేటర్ పి.వి.నరసింహం తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ప్రజలకు ...

7వ తరువాయి ..

నిర్వహించాలని పలువురు సభ్యులు కోరగా వేరు వేరుగా నిర్వహిస్తామని చైర్ పర్సన్స్ తెలిపారు. శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ స్థాయి సంఘ సమావేశాలలో ఆమోదము పొందిన అంశాలను సర్వ సభ్య సమావేశంలో ప్రవేశపెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అరకు, అనంతగిరి హైడ్రో ప్రాజెక్ట్ వలన ఏజన్సీ ప్రాంతం ముప్పుకు గురవుతుందని పర్యావరణానికి, రైతులకు నష్టం వాటిల్లు తుందని ఈ హైడ్రో ప్రాజెక్ట్ సర్వే వెంటనే నిలిపివేయాలని జెడ్ పిటిసి డి. గంగరాజు తో పాటు జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కొంతమంది సభ్యులు కోరగా దీనికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ సమాధానమిస్తూ అన్ని విషయములు పరిగణలోనికి తీసుకొని గ్రామ సభలు నిర్వహించి, తీర్మానాలు చేసిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయంపై సమీక్షలో ఉచిత విత్తనాలు అందించాలని విత్తనాలు ఎంపికపై రైతులు అవగాహన కల్పించాలని అన్నదాత సుఖీభవ, క్రాప్ ఇన్సురన్సు తదితర అంశములపై రైతులకు అవగాహన కల్పించాలని శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పలువురు సభ్యులు అధికారులను కోరారు. రైతులందరికీ సరిపడే విత్తనాలు ఉన్నాయని అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని అనకాపల్లి జిల్లా వ్యవసాయ శాఖాధికారి వివరించారు. గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ సర్వే కొనసాగుతుందా, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ గురించి తెలపాలని సభ్యులు కోరగా దీనికి విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వ్ కొనసాగుతుందని తక్కువ గ్రామాలని తీసుకొని 250 ఎకరాలు ఒక బ్లాక్‌గా తీసుకొని రీ సర్వ్ జరుగుతుందని అన్నారు. రీ సర్వే సమస్యలు పరిష్కరించడానికి రెవిన్యూ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. అసలు పట్టాదారులు ఎవరో భూమిని ఎవరు అనుభవిస్తున్నారో తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. గిరిజనులకు కెజిహెచ్‌లో సరైన వైద్యం అందడం లేదని ప్రైవేటు వైద్య శాలలో లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సభలో కొయ్యూరు జెడ్ పిటిసి సభలో ప్రస్తావించగా పూర్తి వివరాలు ఇస్తే విచారణ చేస్తామని ప్రభుత్వ వైద్య శాలలతో పాటు ప్రైవేటు నెట్ వర్క్ ఆసుపత్రులలో ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకంలో ఉచితంగా వైద్యం పొందవచ్చునని కలెక్టర్ చెప్పారు. కెజిహెచ్‌లో ఎస్‌టి సెల్ కూడా బాగా పనిచేస్తున్నారని, ఎస్‌టి సెల్ సేవలు కూడా ఏజెన్సీ ప్రజలు వినియోగించుకోవాలని సూచిం చారు. కెజిహెచ్‌లో అందుతున్న సేవలు, ఓపి, ఇన్ పేషెంట్లు, ఆపరేషన్లు జరిగినవి సభ్యులకు తెలియజేయా లని కెజిహెచ్ సూపరింటెండెంట్‌నకు సూచించారు. డి.సి.హెచ్.ఎస్. (జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి) మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సి.హెచ్.సి.), ప్రైమరీ హెల్త్ సెంటర్లు (పి.హెచ్.సి.) పూర్తిస్థాయి సిబ్బందితో పనిచేస్తున్నాయని, అన్ని రకాల వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ముఖ్యంగా, హెచ్.ఐ.వి. మందులు ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కె.జి.హెచ్. సూపరింటెండెంట్ మాట్లాడుతూ, కె.జి.హెచ్.లో అన్ని వైద్య సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గుండె సంబంధిత చికిత్సలు, ఇతర అత్యవసర సేవలు నిరంతరం అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. జిల్లాలో అంబులెన్సులు తక్కువగా ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని తెలియజేశారు. ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలని వారు కోరారు. ఈ సమస్యపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ప్రభుత్వం వారితో మాట్లాడి సీ.ఎస్.ఆర్. నిధుల నుండి త్వరలో అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అంబులెన్స్‌ల కొరతను తీర్చడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. జెడ్.పి.టి.సి. శెట్టి రోషిణి మాట్లాడుతూ, గిరిజన ప్రాంత వైద్యశాలల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని, నిపుణులైన వైద్యులను అందుబాటులో ఉండేలా చూడాలని ఆమె కోరారు. అలాగే, ఈ వైద్యశాలల్లో పూర్తి స్థాయి నర్సులు సిబ్బందిని నియమించాలని కూడా ఆమె విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇది అత్యవసరమని ఆమె నొక్కి చెప్పారు. జెడ్.పి.టి.సి. అచ్చుతాపురం మాట్లా డుతూ, ఒకే ఇంటిలో వృద్ధులు ఉండి, అదే ఇంట్లో హెచ్.ఐ.వి. రోగి కూడా ఉంటే, వారికి ఒక్క పింఛను మాత్రమే ఇస్తున్నారని తెలియజేశారు. దీనివల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమస్యపై విశాఖపట్నం జిల్లా కలెక్టరు స్పందిస్తూ, హెచ్.ఐ.వి. రోగులకు మరియు వితంతు పింఛను లేదా వృద్ధాప్య పింఛను అర్హత ఉన్నవారికి విడివిడిగా పింఛన్లు ఇస్తారని స్పష్టం చేశారు. అటువంటి లబ్ధి దారులు ప్రాజెక్టు డైరెక్టరు, డి.ఆర్.డి.ఎ. వారినిగాని సంబంధిత మండల అధికారులనుగాని సంప్రదించాలని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జడ్.పి.టి.సి., అచ్చుతాపురం వారు మాట్లాడుతూ, అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్ల వెడల్పు పనులు సంవత్సరాల తరబడి జరుగుతున్నాయని, దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ పనులపై వెంటనే కలెక్టరు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనకాపల్లి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వయంగా పర్యవేక్షించి త్వరలో పూర్తి చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ సమస్యపై అనకాపల్లి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, తాను స్వయంగా పనులను పర్యవేక్షించి, త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. పనుల జాప్యాన్ని నివారించి, వాటిని వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. జడ్.పి.టి.సి. శ్రీమతి శెట్టి రోషణి ఎం.ఎల్.ఎ. మత్స్య లింగం మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఉపాధ్యాయులు రాలేదని తెలియజేసారు. అల్లూరి సీతారాజు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు సాయంత్రం లోపు పూర్తి చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. కోఆప్టెడ్ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో రికార్డులు లేవని చెప్పుతున్నారని తెలియజేసారు. విద్యా శాఖాధికారి వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్దుల డేటా పూర్తి డిజిటలైజేషన్ జరిగినదని పూర్తి రికార్డులు వున్నవని తెలియజేసారు. సర్వసభ్య సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నారాయణ మూర్తి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి, కె.రాజ్ కుమార్ ,జిల్లా పరిషత్ పరిపాలనాధికార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో విశాఖ కేంద్రంగా ..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త

ప్రముఖ ఔషధ పరిశ్రమ ఇసాయ్ ఫార్మా త్వరలో విశాఖ కేంద్రంగా గ్లోబల్ కేపబిలిటి సెంటర్ (జిసిసి) ని ఏర్పాటు చేయనున్నదని దీనికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సహకారం అందిస్తోందని ఇసాయ్ ఫార్మా అంతర్జాతీయ ప్రతినిధి (గ్లోబల్ సిఐఓ) మకోటో హెూకెట్సు వెల్లడిరచారు. ఇసాయ్ ఫార్మా ప్రతినిధి బృందంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని బుధవారం సందర్శించిన ఆయన విశాఖ పార్లమెంట్ సభ్యుడు, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, ప్రో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తదితరులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇసాయ్ ఫార్మా గ్లోబల్ సిఐఓ మకోటో హెూకెట్సు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఔషధ రంగంలో మార్పు దిశగా తమ సంస్థ ప్రణాళికలు రూపొందించిందని అందులో భాగంగానే విశాఖలో గ్లోబల్ కేపబిలిటి సెంటర్ (జిసిసి) ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికి అవసరమైన మానవ వనరులు, పరిశోధన సహకారానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలసి పని చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న కంప్యూటర్ సైన్స్ వంటి సాంకేతిక విద్య కోర్సులు, బోధన అంశాలు, పరిశోధనల గురించి తెలుసుకున్నారు. ఔషధ పరిశ్రమల రంగానికి అవసరమైన విధంగా గీతం సహకారం తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ చొరవతో విశాఖలో టిసిఎస్, క్యాప్‌జెమిని, గూగుల్ వంటి సంస్థలో త్వరలో తమ కార్యకలాపాలు ప్రారంభించనున్నాయని, ఇసాయ్ ఫార్మా జిసిసి ఏర్పాటు ప్రత్యేక విశాఖలో ఆకర్షణ కాగలదని అభిప్రాయ పడ్డారు. నైపుణ్యం గల మానవ వనరులకు విశాఖలో కొదవలేదని పేర్కొన్నారు. ఇసాయ్ ఫార్మా ప్రాథమిక దశలో గీతంలోని రసాయన శాస్త్ర ప్రయోగశాలలను ఉపయోగించు కుందని అలాగే విశాఖలో జిసిసి ఏర్పాటులో గీతం సహకరం ఉంటుందన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ విశాఖలోని ఫైజర్, దివీస్, లారస్ ల్యాబ్ వంటి ఔషధ పరిశ్రమలకు అవసరమైన విధంగా కోర్సులను రూప కల్పన చేసామని తెలిపారు. ఇసాయ్ ఫార్మాకు అవసరమైన విధంగా నైపుణ్యం గల మానవ వనరులను అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో గీతం సీనియర్ ప్రొఫెసర్‌లు అరుణ్ కుమార్, శాంతి చిలుకూరి, భరణి చంద్రకుమార్, కె.వి.ఉమాదేవి, గీతం ఐటి విభాగం డైరక్టర్ వి.సాయిరామ్, ఇసాయ్ ఫార్మా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మరియు విశాఖ అధిపతి డాక్టర్ గిరీష్‌దీక్షిత్, మానవవనురల విభాగం అధిపతి డాక్టర్ హేమంత్‌నిక్కమ్, ఐటి విభాగం అధిపతి జోసఫ్ కిరణ్‌కుమార్, ప్రాజెక్టులు మరియు ఇంజినీరింగ్ విభాగం అధిపతి ఆనంద్‌గోల్‌పాడే తదితరులు పాల్గొన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మూర్తి ప్రయోగశాలలో జరుగుతున్న అధ్యయనాలను గీతం విశిష్ట ప్రొఫెసర్ బి.వెంకటరావు టాటా వివరించారు.

# శ్రీ సంపత్ వినాయఘర్ ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ..

7వ తరువాయి ..

ఉంచారు. అంతిమయాత్ర గురువారం ఉదయం 10 గంటలకు తన నివాసం నుండి ప్రారంభమై జ్ఞానాపురం శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయి అని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# 68, 71 వార్డులలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

పారిశ్రామిక నగరమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు జివిఎంసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ గాజువాక నియోజకవర్గం పరిధిలో 68, 71 వార్డులలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వార్డ్ కార్పొరేటర్లు రాజాన రామారావు, గుడివాడ వెంకట సాయి అనూషలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విశాఖ నగర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ముఖ్యంగా పారిశ్రామిక నగరమైన గాజువాక పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అధిక శాతం నిధులు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. బుధవారం 68వ వార్డు పరిధిలోని అక్కిరెడ్డిపాలెం, గోవింద అప్పన్న కాలనీ, మింది, చిన్న అక్కిరెడ్డిపాలెం తదితర ప్రాంతాలలో సుమారు రూ.236.05 లక్షలు జీవీఎంసీ నిధులతో వి ఆర్ సి సి డ్రైన్, సిసి రోడ్లు, సిసి కల్వర్టులు, సిసి డ్రైన్లు, బిటి రోడ్లు, ఎస్ డబ్ల్యూ డ్రైన్ మొదలైనవి అలాగే 71వ వార్డు పరిధిలోని కుంచుమాంబ కాలనీ, విశ్వేశ్వరయ్య నగర్, ఆటోనగర్, శ్రీరామ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.79.41 లక్షలు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు మొదలైన అభివృద్ధి పనులకు రెండు వార్డులలో కలిపి మొత్తంగా రూ.315.46 లక్షల వ్యయం తో శంకుస్థాపన చేశామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు గాజువాక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని మేయరు కొనియాడారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక పరిధిలోని ప్రతి వార్డును జీవీఎంసీ ఎమ్మెల్యే నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖలోని పారిశ్రామిక నగరమైన గాజువాకను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, అంచలంచెలుగా గాజువాకను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నేడు 68, 71 వార్డుల లో సుమారు రూ.315.46 లక్షలు వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. నగర మేరుగా పీలా శ్రీనివాసరావు నగరాభివృద్ధిపై దృష్టి చారించి విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్నాథం, బొడ్డు నరసింహ పాత్రుడు, కార్యనిర్వాహక ఇంజినీరు ఎమ్.ఆర్.ఎస్ అపారావు, ఎమినిటీస్ కార్యదర్శులు, జీవీఎంసీ సిబ్బంది, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో రౌడీ షీటర్..

## జనం మధ్యనే కత్తులతో దాడి చేసిన తీరు -మాధవధార కుంచుమాంబ పండుగలో ఘటన -ఎయిర్ పోర్ట్ పోలీసుల అదుపులో నిందితులు

***తమ విలువైన జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు.కొందరైతే మూతి మీద మీసం రాకుండానే రౌడీ షీటర్లుగా తరవుతున్నారు.ఏ తప్పు ఎవరిదీ..? పెంచిన తల్లిదండ్రులుదా .. ! చదువు చెపుతున్న గురువులదా .. ? లేక తప్పుదారి పడుతున్న వ్యవస్థను గాడి పెట్టలేనీ ప్రభుత్వాన్నిదా.. ? పోలీసు వ్యవస్థదా.. ! తప్పు ఎవరిదైనా యువత అత్యధికంగా పెడదోవ పడుతున్నారన్నది పచ్చి నిజం.. ఈ తరహా లక్షణాలు కల్గిన యువకుల సంఖ్య విశాఖలో పెరిగిపోతుంది.. చెడు వ్యసనాలకు బానిసలై నేరాల బాట పట్టి రౌడీలుగా మారీ చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు ..తాజాగా విశాఖలో యువకుల మధ్య జరిగిన వాగ్వాదం.. పరస్పరం కత్తులతో దాడికి తీయడంతో రౌడీ షీటర్‌గా మారిన యువకుడు అతి దారుణంగా హత్యకు గురైయ్యాడు.. ఈ ఘటన ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిదిలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది..***

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రశాంత విశాఖలో రోజురోజుకి నేరాల సంఖ్య పెరిగిపోతుంది.. ఎక్కడ చూసినా రౌడీయిజం,తాగు బోతుల అల్లర్లు,మర్డర్లు, చిన్నారులు మహిళల పట్ల లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి. దీంతో ప్రజల్లో అశాంతి నెలకొంటుంది. జనల మధ్యనే రౌడీలు కత్తులు దూసుకునే ఘటనల నేపథ్యంలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తాజాగా మంగళవారం రాత్రి ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ గా మారిన కనీసం మూతిమీద మీసం రాని ఓ యువకుడిని కత్తులతో దాడి చేసి హత్య చేసారు. వివరాల్లోకి వెళ్తే పెందుర్తి, సుజాతనగర్కు చెందిన మాసపు లోహిత్ (20) అలియాస్ నాని గతంలో మాధవధార సమీపంలోని శీతల గార్డెన్స్ లో నివాసం ఉండేవారు. స్థానిక మాధవధారలో మంగళవారం జరిగిన కుంచుమాంబ అమ్మవారి పండగలో భాగంగా లోహిత్, పాత స్నేహితులు రాత్రి ఓ చోట చేరారు. ఉత్సవ వేదిక వెనుక వీరి మధ్య పాత కక్షల నేపథ్యంలో వాగ్వాదం జరిగింది. దీంతో లోహిత్ అక్కడి నుండి వెళ్ళిపోతుండగా వీరిలోని ఒక యువకుడు లోహిత్ వెంటపడి అతని మెడ పట్టుకుని కొంత దూరం లాక్కొని వెళ్లి కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో లోహితో పాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రగాయాలతో ఉన్న వీరిని కేజిహెచ్ తరలించగా బుధవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ లోహిత్ మృతి చెందాడు. దాడి చేసిన వారిలో కొందరిని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు. మృతుడు లోహిత్ పై రౌడీ షీట్, దాడి చేసిన యువకునిపై సస్పెక్ట్ షీట్ ఉన్నట్టు స్థానిక పోలీసులు చెప్తున్నారు. ఘటనా స్థలానికి స్థానిక పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. ఎయిర్పోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.నిందితులు పాత కక్షల నేపథ్యంలో ముందస్తు ప్లాన్ ప్రకారమే దాడికి పాల్పడినట్లు చెబుతున్నారు. .ఎప్పటికప్పుడు పోలీసులు రౌడీషీటర్లకు క్లాసులు పీకుతున్నా మరింతగా రెచ్చిపోతున్నారు. కనీసం 20 ఏళ్లు కూడా నిండని వాళ్లు ఎక్కువగా ఉండడం మరింత భయందోలన కలిగిస్తున్నాయి. దీనిపై పోలీసు ఉన్నత వ్యవస్థ ఇటువంటి అసాంఘిక సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటే తప్పా మళ్ళీ ప్రశాంతమైన విశాఖ ను చూడలేమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గిరి ప్రదక్షిణ భక్తులకు ఆర్యవైశ్యుల ఫలహారం పంపిణీ



విశాఖపట్నం జూన్ 9 ప్రభాత వార్త

నగరంలో బుదవారం నాడు జరిగిన సింహాచలం వరాహ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో సీతమ్మధార మెయిన్ రోడ్ హెచ్. బి. కాలనీ లాస్ట్ బస్ స్టాప్ వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ ఎదురుగా గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు ఇడ్లీ, టమాటా బాత్, తీపి బూంది వంటి పలహారములు తయారుచేసి అందించారు. బుదవారం సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రముఖ విద్యా సంస్థల అధినేత శ్రీ పైడా కృష్ణ ప్రసాద్ ప్రారంభించారని, ఈ కార్యక్రమంలో సుమారు 200 కేజిల మినపప్పు, 550 కేజిల ఇడ్లీ రవ్వ తో తయారుచేసిన సుమారు 35 వేల ఇడ్లీలు, 50 కేజీల బొంబాయి రవ్వతో తయారుచేసిన టమాటా బాత్ మరియు 50 కేజీల శెనగపిండి తో తయారుచేసిన బొంబాయి చట్నీ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు నేతి శ్రీనివాస రావు మరియు కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ మాట్లాడుతూ గత 12 సంవత్సరముల నుండి నిర్వహించే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో భాగంగా గిరి ప్రదక్షిణ భక్తులకు బలవర్ధకమైన ఫలహారం పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమ చైర్ పర్సన్స్ శ్రీయుతులు పూసర్ల సుధీర్ మరియు సి.బి.ఎన్. రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు స్వచ్ఛందంగా విరాళ రూపంలో అందించిన పచారీ సరుకులు మరియు నగదు మొత్తంతో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఫలహార ప్రసాదం గైకొనిన భక్తులు ఆర్యవైశ్య యువజన సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి దుర్గా నూకేశ్వర రావు, పి.ఆర్.ఓ. వెదుళ్ళపల్లి బాబురావు, కార్యక్రమ కో చైర్మెన్ ఎన్. సురేష్, కన్యకాపరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్, ఇసుక కొండ సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షుడు విన్నకోట రామమూర్తి, మరియు సంఘం సభ్యులు బొడ్డు రఘు, సుగ్గు శివ, పి.ఎస్.ఆర్. కిషోర్, దుర్గా సోమేశ్వరరావు వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, కె.వి. రమణయ్య, పూసర్ల సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్త.. కార్యదర్శిపై మండిపడిన ఎమ్మెల్యే గంటా

## ప్రజల ఆరోగ్యంతో ఆటలొద్దు



పద్మనాభం, జూలై 9, ప్రభాతవార్త

మండలంలో బి.తాళ్లవలస గ్రామంలో పలు వీధులలో ఉన్న డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తను చూసిన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమంను అయినాడ, బి.తాళ్లవలస గ్రామంలో విజయవంతమైంది.ఈ సందర్భంగా ఆయన రెండు గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో ఆయన తాళ్లవలస గ్రామ వీధులలో డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తను చూసి పారిశుద్ధ్యం పనులు ఎక్కడ చేస్తున్నారని ఆయన గ్రామ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడొద్దని ఆయన మండిపడ్డారు. మొక్కుబడిగా పారిశుధ్య పనులు చేస్తున్నారా అని అధికారలను నిలదీసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలన బాగుంది, కాని రేవిడి గ్రామం నుండి అయినాడ గ్రామం వరకు అధ్వాన్నంగా ఉన్న రోడ్డును అభివృద్ధి చేయాలని అడిగారని , ఈ రోడ్డును త్వరలోనే అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు దాము,లీలావతి, నందీష్, ఎంపీటీసీ లక్ష్మి, పైల శ్రీను, నారాయణరావు, అనిల్, ఎర్రిబాబు, ప్రసాదు, కృష్ణంరాజు,బుచ్చిపంతులు, నందిని, మహేష్, పాల్గొన్నారు.

# మధురవాడ పార్కు స్థలం ప్రభుత్వ ఉత్తర్వులపై హైకోర్టు స్టే

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 9, ప్రభాతవార్త

విశాఖలో మధురవాడలో జీవీఎంసీ బట్టర్ ఫ్లై పార్కు స్థల భూ మార్పిడి కి సంబందించి ఈ ఏడాది మే నెలలో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులుపై హై కోర్టు స్టే విధించింది. జీవీఎంసీ పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు గాని భవన నిర్మాణాలకు మరియు ఇతర వాణిజ్య అవసరాలకు ఇవ్వటం కుదరదని స్పష్టం చేసింది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హై కోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేయగా బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ప్రభుత్వం ఆమోదం పొందిన ఖాళీ స్థలాలను ఉద్యానవనాలు (పార్కులు) ప్రజా ఉపయోగ పనులకే వినియోగించాలని ప్రధాన న్యాయమూర్తి దీరాజ్ సింగ్ ఠాకూర్, చీమలపాటి రవి తో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. జీవీఎంసీ ఆరో వార్డు ఎమ్.ఎస్.ఆర్ లేఔట్ లో బట్టర్ ఫ్లై పార్క్ స్థల మార్పిడి పై గతంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్కు స్థలాలు ఇతర అవసరాలకు వినియోగించకుండా గతంలో సుప్రీం కోర్టు మరియు హై కోర్టు పలు తీర్పులు ఇచ్చినట్టు కోర్టుకు పిటిషనర్ తరుపున న్యాయవాది వాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీభవించి అప్పుడు ఆ ప్రతిపాదనాలను రద్దు చేసింది. ఆ నేపథ్యంలో జీవీఎంసీ కమిషనరుకు ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 72 తేది.20.02.2002 రాష్ట్రంలోని అన్ని నగర పంచాయతీలు / మున్సిపాలిటీలు / మునిసిపల్ కార్పొరేషన్‌లు లేఅవుట్ యొక్క రిజర్వు చేయబడిన బహిరంగ స్థలాన్ని ఉద్యానవనం, ఆట మైదానం, కమ్యూనిటీ నిర్మాణం, పట్టణ అడవుల పెంపకం వంటి ఉద్దేశించిన అసలు ఉపయోగం కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించమని, ప్రత్యామ్నాయ స్థలాలుగా బదిలీకి ప్రతిపాదించవద్దని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ గత ఏడాది సెప్టెంబర్ నెలలో ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మరియు హై కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి మధురవాడలో సర్వే నెంబర్ 192/12%ఆ%లో వున్నా 484.39 స్వేర్ యార్డ్ మేరకు తమ స్థలం మార్పిడి చేసుకోవడానికి అనుమతించమని మళ్ళీ ప్రభుత్వానికి దరఖాస్తు పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావు దరఖాస్తు చేసుకున్నారు. ప్రైవేట్ వ్యక్తులు అభ్యర్థనను జివిఎంసి బటర్‌ఫ్లై పార్క్ ఎల్‌పి.నెం.5/1987లో మధురవాడ లో స్థల మార్పిడి నిర్ణయాన్ని అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఈ ఏడాది మే నెలలో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. భూ మార్పిడికి సంబందించిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులుపై కోర్టు మెమో:-2295189/%వీ%2/2023 తేదీ13-5-2023 పై స్టే విధించింది.

# మాధవధార పరిధిలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, జూలై 08, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో తేన్నేటి నగర్, కళింగ నగర్, సీతన్న గార్డెన్స్ ఫీడర్ పరిదిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార, కనకదుర్గ ఫంక్షన్ హాల్, గాయత్రి విద్య మందిర్, జనతా గారేజ్, గ్యాస్ గోడౌన్,తేన్నెట్టి నగర్, ఎం ఎన్ ఆర్ పార్క్, రామ్ సాయి పార్లర్ నుంచి వాటర్ ట్యాంక్ వరకు,ఎన్ ఏ డి, మాధవస్వామి గుడి రోడ్డు,కళింగ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.


SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హేమాస్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు:
ఋణగ్రహీత: శ్రీ వలిగింటి అప్పారావు, డోర్ నెం. 14-210, లక్ష్మీనగర్, గోపాలపట్నం, విశాఖపట్నం-530027.

డియర్ సార్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 19.09.2024 న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 19.09.2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.77,04,515/- (అక్షరాల డబ్బై ఏడు లక్షల నాలుగు వేల ఐదు వందల పదిహేను రూపాయలు) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 18.11.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.20.11.2024న సాక్షి (తెలుగు) విశాఖపట్నం ఎడిషన్ మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) విశాఖపట్నం ఎడిషన్ దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది. 19.09.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, ద్వారకానగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, మాధవధార గ్రామం, కళింగనగర్, సర్వే నెం.19/1B, ప్లాట్ నెం.3 నందు మొత్తం 183 చ॥గ॥లో ఉత్తరభాగంలోని 112 చ॥గ॥ లేదా 93.64 చ॥మీ॥ స్థలంతో అందులోని డోర్ నెం. 39-22-55/1/1 మరియు 39-22-55/1/2 గల క్రింద అంతస్తు 600 చ॥అ, మొదటి అంతస్తు 916 చ॥అ, రెండవ అంతస్తు 916 చ॥అ॥ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: యస్. గాయత్రి గారి ఇల్లు, పడమర: ప్లాట్ నెం.5, ఉత్తరం: ప్లాట్ నెం.2.

గమనిక: ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జి విశాఖపట్నం వద్ద పెండింగ్‌లో నున్న OS 178/2024 ఫలితానికి లోబడి అమ్మకం ఉంటుంది.

తేది: 09-07-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఫార్మాసిటీ బ్రాంచ్ - 21123, లంకెలపాలెం, అనకాపల్లి జిల్లా - 531019. ఇ-మెయిల్ : sbi.21123@sbi.co.in

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీ చావా శ్రీనివాసు, తండ్రి : శ్రీ రాధాకృష్ణ, డి.నెం. 31-1-9/2, ఎఫ్.నెం.జిఎఫ్-3, భావన హెవెన్స్, రామచంద్ర రెడ్డి వెనుక వైపు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046. శ్రీమతి చావా మనీషా, భర్త : శ్రీ చావా శ్రీనివాసు, డి.నెం. 31-1-9/2, ఎఫ్.నెం.జిఎఫ్-3, భావన హెవెన్స్, రామచంద్ర రెడ్డి వెనుక వైపు, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: HOME LOAN A/C NO:40764972934.

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.09-06-2025 నాటికి రూ.31,81,941/-(అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఎనభై ఒక్క వేల తొమ్మిది వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 09-06-2025, ఎన్‌పిఏ తేది: 03-06-2025

V) ఆస్తి వివరములు: షెడ్యూలు-ఎ : విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ పరిధిలో, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.105/2 మరియు 105/3 లోని 1365 చ॥గ॥లు లేదా 1141.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. స్థలమునకు హద్దులు : తూర్పు: బిల్లా కోటేశ్వరరావు, అన్నం మోహనరావు, కామేశ్వరరావు గార్లకు చెందిన స్థలం - 117 అ॥లు, దక్షిణం : సర్వే నెం.135/3ఎ లోని భూమి - 105 అ॥లు, పడమర : ప్రభుత్వ భూమి - 117 అ॥లు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 105 అ॥లు.,

షెడ్యూలు-బి : విశాఖపట్నం జిల్లా, కూర్మన్నపాలెం గ్రామం పైన తెలిపిన షెడ్యూలు ఎ లోని విస్తీర్ణం 1365 చ॥గ॥ల మొత్తం స్థల విస్తీర్ణంలో 954.82 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో 45.38 చ॥గ॥లు లేదా 37.943 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల భావన హెవెన్స్ క్రింది అంతస్తు నందు 1030 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, కరెంట్ సర్వీస్ మీటర్ నెం. 11133000K2009127, అసెస్మెంట్ నెం.1086534488, డోర్ నెం. 31-1-9/2తో గల నివాస ఆర్‌సిసి ఫ్లాట్ నెం.జి-3. ఫ్లాట్ నెం.జి-3నకు హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు మరియు కామన్ కారిడార్, ఉత్తరం : లిఫ్ట్ మరియు టాయిలెట్.

పైన చెప్పబడిన ఋణగ్రహీత'లు/హామీదారు'లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫార్మాసిటీ బ్రాంచ్ (21123), అనకాపల్లి జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసు తిరిగి వచ్చినందున / ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా ముఖముగా మీకు మరల ఈ నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 09-06-2025
ప్రదేశం : విశాఖపట్నం


సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# భక్తులతో పోటెత్తిన సింహగిరి












## భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు

మాధవధార జూలై 9, ప్రభాతవార్త



ఆషాడ పౌర్ణమి సందర్భంగా వరహా లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణకు వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థ చేసిన సేవలు అమోఘం. దీనిలో భాగంగా బుధవారం మురళి నగర్ ఎన్జీవోస్ కాలనీలో ప్రో యాక్టు ఇండస్ట్రియల్ సేఫ్టీ అధినేతలు బలగం రంగారావు, సుందరిమని ఆధ్వర్యంలో పులిహార, చక్కర పొంగలి, వాటర్ బాటిలను పంపిణీ చేశారు. డాక్టర్ ఎన్ భూలక్ష్మి ఆధ్వర్యంలో మామ్ అండ్ మీ క్లినిక్ ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు కావలసిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బలగం రవీంద్ర, శాంతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణ భక్తులకు ప్రసాద వితరణ

విశాఖపట్నం జూలై 9 ప్రభాతవార్త



జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న శ్రీ లక్ష్మీ వినాయక ఆలయ సన్నిధానంలో శ్రీ గురుపాద సేవాసమితి సభ్యుల సౌజన్యం తో గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులకు, పాదచారులకు, బాటసారులకు ప్రసాదాల ను పంపిణీ చేయడం జరిగింది. వీటితో పాటు గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులకు నీరసం కాళ్ళు నొప్పులు రాకుండా మందు లను స్ప్రేలను అందించడం జరిగింది. ఎన్ ఎమ్ ఓ వైద్య సంస్థకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్ రమణారావు, డాక్టర్ పి సుబ్రహ్మణ్యం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనిల్ నీరుకొండ మెడికల్ కాలేజీకి సంబంధించిన 45 మంది యువ వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని శైవ ఆగమ పండితులు శ్రీ బాలానంద శివా చారియర్ ప్రారంభించగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్ శ్రీ గురుపాద సేవా సమితి సభ్యులు, రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ ప్రతినిధులు , రోటరీ క్లబ్ పోర్ట్ సిటీ ప్రతినిధులు, మహిళా సేవకులు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు . కార్యక్రమంలో పాల్గొన్న సేవకులకు శివాచార్య స్వామి వారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది .

## 51వ వార్డులో కె కె రాజు ఆధ్వర్యంలో పులిహోర పంపిణి

విశాఖపట్నం, జూల్కె 9, ప్రభాతవార్త

వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు , 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అధ్యక్షతన శ్రీ వరహస్వామి గిరిప్రదక్షిణ భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి విశాఖ జిల్లా అధ్యక్షులు , ఉత్తర నియెఆజకవర్గం సమన్వయకర్త కె కె రాజు చేతుల మీదుగా గిరి ప్రదక్షిణ భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ, గుజ్జు వెంకటరెడ్డి , తిరుమలరావు, పొన్నాడ అప్పారావు మాస్టర్ వరలక్ష్మి, పి లక్ష్మణ్ రాణి, డి సింహాచలం వరహాల రాజు, జి పైడి రాజు, చిన్ని , భాను చందర్, తరుణ్కుమార్, భాస్కర్ , జ్కెకుమార్, కిషోర్ , త్రినాధ్ నారాయణరావు ఎర్నిబాబు, రామారావు, సింహాచలం ఢీల్లీ, సాధు, గౌరి రాములమ్మ, రావణమ్మ కుమారి, సంపంగి శ్రీను, సారిపల్లి సంతోష్ కృష్ణవేణి చింతలమ్మ , శాంత కుమారి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఎంవిపీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బాదం పాలు, బిస్కట్స్ పంపిణీ




విశాఖపట్నం, జూలై 9, ప్రభాతవార్త

విశాఖపట్నం ఎంవీపీ సమత కాలేజ్ వద్ద, సింహాచలం దేవస్థానం గిరి ప్రదక్షిణ సందర్భంగా వచ్చిన వేలాది మంది భక్తులు కు ఎంవీపీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బాదం పాలు, బిస్కట్స్ పాకెట్స్ అరటిపళ్ళు, మెడిసిన్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మళ్ళా సురేంద్ర మాట్లాడుతూ 6లక్షలు రూపాయలు ఖర్చుతో ఎంవీపీ హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ ప్రజలకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు వారిని అభినందించారు.

## గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులకు కాళ్లకు మర్దన చేసి ఉపశమనం

### శ్రీ సత్యసాయి మహిళా, పురుష సేవాదళ్ సభ్యులతో భక్తులకు సేవా కార్యక్రమం .. వీక్షించిన ప్రభుత్వ విప్ గణబాబు



విశాఖపట్నం,జూలై 9, ప్రభాతవార్త

గురుపౌర్ణమి సందర్భంగా సింహాచల శ్రీ వరహ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు విశాఖ జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గవర్నమెంట్ విప్, ఎమ్మెల్యే గణబాబు వీక్షించారు. భక్తుల కాళ్లకు మర్దన చేసి భక్తులకు ఉపసమనం కల్పించే ఉత్తమమైన ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. గోపాలపట్నం భజన మండల వారి ఆధ్వర్యంలో విశ్నఖ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షిణకు ప్రత్యేక నూనె ను శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారు తయారు చేయించారు. గత ఎన్నొ ఏళ్ళుగా నిస్వార్ధంగా ప్రేమతో అందిస్తూ వస్తున్నాయి. ఇంతటి ప్రత్యేక సేవను అందిస్తున్న శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులను ఎమ్మెల్యే గణబాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్పొరేటర్ రమణ కూడ సంస్థల సభ్యులను కొనియాడారు. భక్తులందకు టీ, మిర్యాల పాలు, ప్రసాదం, అల్పాహారం కూడా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అపారమైన కృపతో ఏర్పాటు చేసారన్నారు. సమితి కన్వీనర్ , వివిద పదాధికారులు అనేకమంది శ్రీ సత్యసాయి మహిళా , పురుష సేవాదళ్ సభ్యులతో కలిసి టి బిస్కట్లు , ఉపాహారం పానీయాలు, మజ్జిగ, అందజేశారు. భక్తులకు సీతమ్మధార, ఆరిలోవ, ఎంవి పి కాలనీ సాగర్ నగర్ తో పాటు అనేక చోట్ల భక్తులందరకు టీ మిర్యాల పాలు ప్రసాదం, అల్పాహారం అందజేశారు ఈకార్యక్రమంలో శ్రీసత్యసాయి సంస్థల సింహాచలం సమితి కన్వీనర్ అక్కునాయుడు, రాష్ట్ర జాయింట్ సేవా విభాగం సమన్వయకర్త డి రాఘవరావు, సేవా సంస్థల రాష్ట్ర జిల్లా , సమితి, భజన మండలి పదాధికారులు, యావత్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల సమితి కన్వీనర్లు, భక్తులందు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గంటాను కలిసిన ఆనందపురం తహశీల్దార్



విశాఖపట్నం,జూలై 9, ప్రభాతవార్త

ఆనందపురం తహశీల్దార్గా నియమితు ల్కెన సూరిశెట్టి శ్రీనుబాబు బుధవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం ఎంవిపి కాలనీలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఆనందపురం తహశీల్దార్గా తోట శ్రీవల్లికి జిల్లా కలెక్టర్ గతంలో పోస్టింగ్ ఇచ్చిన విషయం విదితమే. అవినీతి ఆరోపణలున్న ఆమెను కనీసం మాట మాత్రంగాన్కెనా చెప్పకుండా కీలకమైన ఆనందపురం తహశీల్దార్గా నియమించడం పట్ల గంటా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో జిల్లా కలెక్టర్ ఆమె పోస్టింగ్ రద్దు చేసి ...భీమిలి డిప్యూటీ తహశీల్దార్ గా పని చేస్తున్న శ్రీనుబాబును పదోననతిపై ఆనందపురం తహశీల్దార్ గా నియమించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనుబాబును అభినందిస్తూ ...శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆనందపురం పరిసరాల్లో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రెవిన్యూ విషయాల్లో ప్రజలకు న్యాయం చేయాలన్నారు.

## బ్రాండిక్స్ ఇండియా అపెరల్ పార్క్‌లో సెక్యూరిటీ సిబ్బందితో ఆత్మీయ సమావేశం

విశాఖపట్నం,జూలై 9, ప్రభాతవార్త



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ పార్క్లో విధులు నిర్వహిస్తున్న సుమారు 200మంది సెక్యూరిటీ సిబ్బందితో సంస్థ భారతీయ భాగస్వామి దొరస్వామి నేతృత్వంలో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించబడిరది. ఈసందర్భంగా ఆయన సిబ్బంది యెఆగక్షమాలు వృత్తి సంక్షేమ వసతులు విధులు నిర్వహణలో ఎదుర్కొనే అంశాలపై వారిని ప్రత్యేంఆ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీ సేవలు సంస్థ ఉద్యోగుల భద్రతకే కాకుండా సంస్థను సందర్శించే ప్రతీ ఒక్కరూ మెఉదటి అనుభూతికి కూడా అద్దం పడతాయి. మీనిబద్ధత బ్రాండిక్స్ బ్రాండ్‌కు విశ్వసనీయతను చేకూర్చుతోంది అని ఆయన ఈసందర్భంగా సెక్యూరిటీ సిబ్బంది సేవలను కొనియాడారు.విధులని నిర్వర్తించడంలో అవసరమయ్యే మానసిక ఒత్తిడి నిర్వహణ శిక్షణ అత్యవసర రవాణా సౌకర్యం , నిరంతర మంచినీటీ సౌకర్యం అందుబాటు వంటి విషయాలను ఎప్పటికప్పుడు బ్రాండిక్స్ సంస్థ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని గుర్తు చేశారు. తమ వేతన చెల్లింపులు ఈఎస్ఐ అండ్ పిఎఫ్, యూనిఫాంల నాణ్యత, డ్యూటీ షెడ్యూళ్ళు వంటి సంక్షేమ అంశాలపై సెక్యూరిటీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బ్రాండిక్స్ సంస్థ పరిపాలనా విభాగం ప్రతినిధులు శ్రీరామ్, నాయుడు, రాజు, రఘు, సెక్యూరిటీ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## సమస్యలపై జడ్పీ సమావేశంలో ప్రస్తావించిన ఎంపీపీ మణికుమారి

**గొలుగొండ జులై 9, ప్రభాతవార్త**



మండలంలో మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురం లో ప్రధాన సమస్యలపై బుధవారం జిల్లా పరిషత్ లో నిర్వహించిన సమావేశంలో ప్రస్తావించినట్లు ఎంపీపీ గజ్జలపు మణికుమారి తెలిపారు. పంచాయతీలో ప్రధానంగా మురుగునీరు ప్రవాహం డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా ఉందని, దళిత కాలనీల్లో విద్యుత్ లైన్ ప్రమాదకరంగా మారాయని సమావేశంలో తెలియజేసినట్లు వివరించారు. మండల పరిషత్ కి వచ్చిన జడ్పీ నిధులు ఖర్చులో పూర్తిగా నిర్లక్ష్యం ఉందని పనులు పూర్తి చేసి పది నెలలైనా నిధులు విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుందని సూచించామన్నారు. ఈ విధంగా వ్యవహరిస్తే ప్రజాప్రతినిధులుగా ప్రజల వద్ద జవాబు చెప్పలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. ఈ అంశాలు అన్నిటిని సమావేశంలోనే కాకుండా జడ్పీ సీఈవో కూడా వివరించినట్లు తెలియజేశారు.

## మానసిక స్థితిపై అవగాహన సదస్సు

**గొలుగొండ జూలై 9 ప్రభాతవార్త**




శారీరక ఆరోగ్యంతో సమానంగా మానసిక ఆరోగ్యం కూడా కీలకమని సమిద స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు పేర్కొన్నారు. సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ (ముంబయి) సహకారంతో బుధవారం గొలుగొండ మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తల కోసం మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత,దానిని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంస్థ ప్రతినిధులు వివరించారు.మానసిక ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన సలహాలను అందించడంతో పాటు,సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచే దిశగా చర్చలు జరిపారు.అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలు స్థానిక సమాజంలో మానసిక ఆరోగ్య సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు తమ వంతు సహకారం అందించేలా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సమిద సంస్థ ప్రతినిధులు ఎన్.కళ్యాణ్,కర్రి నాగేశ్వరరావు,ఎమ్.అశ్వని,ఎన్.చిరంజీవి,సంజీవ్ వాడపల్లి తదితరులు పాల్గొన్నారు.

## గ్రావెల్ అక్రమ తరలింపు.. పట్టుబడిన ట్రాక్టర్లు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లను సీఐ కే. కుమార్ స్వామి మండలంలోని ఎట్టిరో కంపెనీకి జానకయ్యపేట గ్రామానికి మార్గమధ్యంలో పట్టుకున్నారు. బుధవారం ఉదయం జానకయ్య పేట నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా హెట్టిరో వైపు తీసుకు వెళ్తుండగా ఆరు ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని, పట్టుబడిన ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి తాసిల్దార్ పర్యవేక్షణకు పంపించడం జరిగిందని సీఐకే కుమారస్వామి తెలిపారు.

## దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గొలుగొండలో ర్యాలీ రాస్తారోకో

**గొలుగొండ జులై 9 ప్రభాతవార్త**



మండలం సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు త్రిమూర్తులు రెడ్డి మాట్లాడుతూ దేశంలో కార్మికులకు 8గంటల పని దినాలు కేటాయించాలని, అలాగే కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలన్నారు. అలాగే లేబర్ కోడ్ బిల్లు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కన్నబాబు, ప్రెసిడెంట్ సి హెచ్. ఎస్ భ్రమరాంబ, కార్యదర్శి ఎం. మంగ ఆశా నాయకులు కే.మతమ్మ, కే. చిట్టీమ్మ, ఎం. కుమారి, ఆర్. సత్య, కె. వెంకయ్యమ్మ, ఎం. రామలక్ష్మి, మరియు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సిఐటియు

**ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త**




కార్మిక సమస్యలపై జరిగిన కార్మిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుండి దిమిలి రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి దిమిలి జంక్షన్ రోడ్లో మానవహారం చేశారు. అనంతరం ఆర్టిసి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎలమంచిలి మండల కార్యదర్శి చింతకాయల శివాజీ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలని రద్దుచేసి వాటి స్థానంలో పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ అనే నాలుగు కోడ్ లును బిజెపి మాత్రం ఈ లేబర్ కోడ్ లు ప్రజలకి ఎంతో ఉపయోగంగా ఉంటాయని మాయ మాటలు చెబుతున్నారని కానీ ఈ కోడ్ లు కార్మికులకు వ్యతిరేకంగా మేనేజ్మెంట్లుకు అనుకూలంగా ఉన్నాయని అలాగే నేడు కూటమి ప్రభుత్వం కూడా అంగన్వాడి, ఆశ, ఆర్ పి,వివో ఏ, ఎండిఎం,స్కూల్ ఆయాలు, స్కీమ్ వర్కర్స్ లందరూ, గత ప్రభుత్వ హయాంలో వారి సమస్యలపై పోరాటం చేసిన తరుణంలో, వారి టెంట్లోకి లోకేష్ టిడిపి జనసేన బిజెపి నాయకులు మేము అధికారంలోకి వస్తే వీరి సమస్యలందరి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీలు ఇచ్చి నేడు ఆ సమస్యల పరిష్కారం చేయకపోగా స్కీమ్ వర్కర్లపై అదనమైన యాప్ ల భారం విధిస్తూ అనేక రకాలైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని , 8 గంటల పని విధానాన్ని 12 గంటలు చేయాలనే నిర్ణయాలు చేయడం దుర్మార్గమని అధికారం ఉంటే ఒకలా అధికారం లేకపోతే ఒకలా వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ జిల్లా కార్యదర్శి శివరామకృష్ణ, అంగన్వాడి సెక్టర్ లీడర్, శశి, నూకరత్నం, స్కూల్ శానిటేషన్ వర్కర్ జిల్లా కార్యదర్శి జానకి, రైతు సంఘం మండల కార్యదర్శి నగరెడ్డి సత్యనారాయణ, ఆశ యూని యన్ నాయకులు కనకం, వివోఏ మండల కార్యదర్శి అప్పలరాజు, వై సీతారాం పాల్గొన్నారు.

## నేడే చిన దొడ్డిగల్లు సత్తమ్మ తల్లి జాతర..

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ప్రసిద్ధి చెందిన చిన్న దొడ్డిగళ్ళు సత్తెమ్మ తల్లి జాతర గురువారం జరగనున్నదని అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవ ప్రధాన నిర్వాహకులు నడింపల్లి సూర్యనారాయణరాజు (రాజుబాబు) తెలిపారు. భక్తుల పాలిట కొంగు బంగారం గా ఆరాధ్య దైవముగా గత ఎనిమిది దశాబ్దాలుగా చింతలపాటి రాజా వంశీయుల ఇలవేల్పు శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారు నిత్య నీరాజనాలు అందుకుంటున్నారు. . స్వర్గీయ చింతలపాటి వెంకట సూర్యనారాయణ రాజు పద్మనాభ రాజు వెంకటపతి రాజు సోదరుల సారథ్యములోనూ వారి తథానంతరము స్వర్గీయ పిన్నమరాజు సూర్యనారాయణ వర్మ నిర్వహించేవారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసంలోని తొలి ఏకాదశి తర్వాత వచ్చే గురువారము జాతర చేయటం ఆనవాయితీ అమ్మవారి జాతర ఉత్సవాలలో ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. అమ్మవారి ఉత్సవం ఊరేగింపులో తప్పుడు గుళ్ళు, కోలాటం, సాంస్కృతిక వినోద కార్యక్రమాలలో భక్తులు పాల్గొంటారు. ఉత్సవం నిర్వహణలో ప్రసాద వితరణ మంచినీరు వంటి సదుపాయాలను ఆలయ కమిటీ యువసేవ బృందం స్వచ్ఛందంగా సేవలను అందిస్తారు .ఈ జాతరలో భక్తులకు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 40 కేజీల గంజాయి స్వాధీనం

## - నలుగురిని అరెస్టు చేసిన నక్కపల్లి పోలీసులు

**అనకాపల్లి, జూలై 9, ప్రభాతవార్త**

రూ.42,00,000/ (నలబై రెండు లక్షల రూపాయలు) విలువగల 840 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, 4 గురు నిందితులను నక్కపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. బుధవారం ఉదయం నక్కపల్లి మండలం, వేదుళ్లపాలెం జంక్షన్ వద్ద గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 840 కిలోల గంజాయిని ఒక బొలెరో వాహనం, 2 మోటార్ సైకిల్స్, 3 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమార స్వామి మరియు ఎస్సై కె.సన్నీబాబు గారికి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో నక్కపల్లి మండలం వేదుళ్లపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలలో ఏపీ31టీసీ7966 నెంబరు గల బొలెరో వాహనం మరియు రెండు మోటార్ సైకిల్ తో పాటు 840 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడం అయినదని చెప్పారు. చింతపల్లి మండలం మామిడి పాలెం గ్రామానికి చెందిన సుర్రే అర్జున్ అను వ్యక్తి తన స్నేహితుడైన కొదమ నాగరాజు (పెద్దపేట గ్రామం, రోలుగుంట మండలం), పాంగి అర్జునరావు (సిద్దపేట గ్రామం, రోలుగుంట మండలం), వంతల సురేష్ (దేగలపాలెం గ్రామం, చింతపల్లి మండలం), అను వ్యక్తులతో ఒడిస్సా లోని జనబ ప్రాంతం లో గంజాయిని కొనిపించి అక్కడ ఉయ్యాల బ్రిడ్జ్ వద్ద బొలెరో వాహనం లో మొత్తం 840 కేజీ ల గంజాయిని, 20 బస్తాలతో లోడ్ చేయించి ధారకొండ మరియు చింతపల్లి మీదగా డౌనూరు తీసుకువచ్చి, డౌనూరు చెక్ పోస్ట్ కు ముందు పోలీస్ వారికి దొరక కుండా మనుషులతో తోటలలో ఉన్న కాలిబాట ద్వారా మోయించి మరలా డౌనూరు చెక్ పోస్ట్ దాటిన తరవాత మరలా



బొలెరో లో లోడ్ చేయించి, నర్సీపట్నం, తాళ్ళపాలెం మీదగా కర్ణాటక కు తీసుకువెళ్తుండగా పట్టుకోవడం జరిగినదని, ఈ కేసులో ప్రమేయం ఉన్న ఇతర నిందితులను కూడా పట్టుకోవడానికి ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు బృందాన్ని అభినందించి ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులను అందజేశారు. ఇటీవలి కాలంలో ఇది అత్యధిక స్వాధీనలలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు.ఈ మీడియా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు మరియు నక్కపల్లి సీఐ కె.కుమార స్వామి, నక్కపల్లి ఎస్సై కె.సన్నీబాబు, ఇతర అధికారులు, మరియు నక్కపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 1వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అగనంపూడి జూలై 9, ప్రభాతవార్త**



జీవీఎంసీ 71వ వార్డు కుంచుమాంబ కాలనీలో 75లక్షల జీవీఎంసీ నిధులతో రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను ఆపామని విశాఖకు పలు పరిశ్రమలను తీసుకువస్తున్నాం అని చెప్పారు.దీని వలన యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజాన రామారావు బొండా జగన్,పల్లా శ్రీనివాసరావు, పీవీఎన్ పాత్రుడు,రౌతు శ్రీనివాసరావు,పులి వెంకటరమణారెడ్డి,గంధం శ్రీనివాసరావు, బీజేపీ మహిళా అధ్యక్షురాలు కట్టా పద్మ, మాజీ కార్పొరేటర్ పప్పు రాజారావు,మాజీ వార్డు అధ్యక్షులు పప్పు శంకరరావు 71 వ వార్డు అధ్యక్షులు బొడ్డేడ నాయుడు,ప్రధాన కార్యదర్శి పైడి రామచంద్రరావు క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ నక్క రాజారావు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయండి:యంఇఓ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పాట్లుపై పలు ఉన్న తపాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం విడుదల చేసిన అజెండాలో అంశాల ప్రకారం సమావేశం నిర్వహించాలని, సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులతో పాఠశాలప్రగతిపై ఏమి చర్చించారో వ్రాతపూర్వకంగా నమోదుచేయాలని,ఆటలను ఆడించాలని అన్నారు .ఈ సమావేశానికి తల్లిదండ్రులు,గ్రామపెద్దలు,కమిటీ సభ్యులుకు ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వాగతం పలకాలన్నారు. ఫొటో బూత్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈరోజు దేవవరం, డొంకాడ, నక్కపల్లి,డి.ఎల్.పురం పాఠశాలల్లో ముందస్తు ప్రదర్శనలను ఆయన తిలకించారు.

## బోయపాడులో ఇంటింటికి టిడిపి ప్రతినిధులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్య పేట శివారు బోయపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సారథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నక్కపల్లి మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో క్లస్టర్ బాధ్యులు గోసల శ్రీకాంత్ పర్యవేక్షణలో బుధవారం ఇంటింటికి వెళ్లి మహిళలతో సుపరిపాలనలో సంవత్సరం పరిపాలన విజయవంతంపై ఇంటింటికి వెళ్లి తెలియజేస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గింజల శ్రీనివాస్, మత్స్యకారు నాయకులు గోసల తాతారావు, మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు ,ఎంపీటీసీ పిక్కిసత్తియ్య, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు, మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, బోయపాడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిక్కి చినతాత, పిక్కి నూకరాజు, వాసుపల్లి వాసుపల్లి రాము,వాసుపల్లి నూకరాజు,బూతు ఇంచార్జ్ పిక్కి శివాజీ,మైలపిల్లి ప్రసాదు, దారులు, మఠం అప్పలరాజు, మడదా రాంబాబు, బొందు సత్యారావు,గరికిన జయకృష్ణ, పిక్కి అప్పలరాజు,వాసుపల్లి అమ్మోరియ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోర్స్ పై భారీ ప్రదర్శన

**అనకాపల్లి, జూలై 9, ప్రభాతవార్త**




దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా ఈరోజు అనకాపల్లిలో ముఠా కార్మికులు, అంగన్వాడి, ఆశ మున్సిపల్, బెవరిజీస్ హమాలీలు, స్కూల్ స్వీపర్లు, వివో ఏలు, వ్యవసాయ పరిశోధన క్షేత్రం కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యాలయం నుండి భారీ ప్రదర్శన నాలుగు రోడ్ల మీదగా మానవహారం నిర్మించి ఆర్డీవో కార్యాలయం వద్ద ముగింపు చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. లోకనాదం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి నష్టం కలిగిస్తున్నాయని, పారిశ్రామికవేత్తల కోసం ఈ లేబర్ కోడ్స్ అమలులోకి తీసుకొచ్చార,ని కార్మికుడికి సంఘం పెట్టుకునే హక్కు వేతనాలు పెంచుకునే హక్కు, పని భద్రత లేకుండా పోతా ఉందని కావున ఈ లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. స్కీముల్లో పనిచేస్తున్న ఆశ, అంగనవాడి, మిడ్‌డేమీల్, విఒఎ, స్కూల్ స్వీపర్లు, పంచాయతీ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని, వీరికి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు.ముఠా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేస్తామని హామీ ఇచ్చిందని నేటికి సంవత్సరం పూర్తి అయిన చట్టం చేయలేదని, ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు మానుకొక పోతే ఈ ప్రభుత్వంకి ప్రజలు గద్దె దించుతారని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు,రైతు కూలి సంఘం కార్యదర్శి కె మోహన్, ఎఐఫ్‌టియు కార్యదర్శి రాంబాబు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కాసులమ్మ,ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రమణమ్మ, సిఐటియు జిల్లా నాయకులు గంటా శ్రీరామ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి. శ్రీలక్ష్మి, దేవరాజు యూనియన్ కార్యదర్శి కొండారావు, పార్సిల్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కే.అప్పలరాజు, స్కూల్ ఆయా యూనియన్ నాయకులు వీ.రూపవతి, మిడ్ మీల్ డే నాయకురాలు సూర్యలక్ష్మి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అజయ్, శేఖరు, గ్రామపంచాయతీ యూనియన్ కార్యదర్శి ఈ అప్పారావు, అర్ ఏ.అర్.ఎస్. నాయకులు కె. నందీశ్వరరావు,బి.శెట్టి అప్పారావు, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు అప్పా రావు, వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు, రైతు సంఘం నాయకులు కే తేలయ్య బాబు, యేసురాజు, యురాజు,టి.సురేష్,భారతి, కళ్యాణం తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే విజయ్ కుమార్

**ఎలమంచిలి జులై 9, ప్రభాతవార్త**



పట్టణంలోని జడ్పీ విశ్రాంతి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మోడి వరహాలమా అనే వృద్ధురాలు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ కలిసి తన మనోవేదన వినిపించారు. ఎమ్మెల్యే 5000 రూపాయలు పెన్షన్ గా ఇచ్చి ప్రతి నెల టెన్షన్ వచ్చేలా చూసే బాధ్యత తనదిగా సేకరిస్తానని మాటిచ్చారు. పట్టణంలోని బుధవారం మున్సిపాలిటీ ధర్మవరం వీధిలో పరిధిస్తున్నప్పుడు మోడి వరహాలమ్మ అనే 96 సంవత్సరాలు వృద్ధురాలు చూసి ఆమె ఎస్ఎంఎస్ ఏమిటంటే ప్రశ్నించుగా తనకు తోడుగా ఎవరూ లేరని టెన్షన్ రావడం లేదంటూ ఎమ్మెల్యే విన్నపించుకుంది. ఆమె సమస్యను స్వయంగాదన్న ఎమ్మెల్యే తక్షణమే తన సొంత నగదు ఐదువేల రూపాయలను వృద్ధురాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, కోటారు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, ప్రగడ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

## స్వయంగా అర్జీలు సేకరించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త**



పట్టణంలోని జడ్పీ గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ జనవాని కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని స్వయంగా వినతులను స్వీకరించి సమస్యలపై సంబంధిత అధికారులతో అక్కడే చర్చించి సమస్యలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి బుధవారం నియోజకవర్గం లోని 4 మండలాలు ఇక్కడే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా పార్టీలతో సంబంధం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులు న్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఇతంశెట్టి సన్యాసినాయుడు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, ఉటకూటి రమేష్ నాయుడు,కొటారు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పీట్లా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, ఎంపీడీవో, అధికారులు, నాలుగు మండలాల కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

**ఎలమంచిలి, జులై 9, ప్రభాతవార్త**



నూతనంగా నియమితులైన అంగన్వాడీ టీచర్, ఆరు అంగన్వాడి ఆయాలకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రీ ఝాన్సీ, ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పప్పల చలపతిరావు, కర్రీ సాయి కృష్ణ

**ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ మనోపాక మండలం టి సిరసపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పనిని భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం అధ్యక్షుడు పెంటకోట విజయ్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి జానకి, యూనిట్ ఇంచార్జ్ మహేష్, సీనియర్ నాయకులు ఎం వి ఆర్ నాయుడు, తెలుగు యువత నాయకులు మోహన్, గ్రామ శాఖ అధ్యక్షులు పలమరశెట్టి రాజు, దాడి జగన్నాధరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి జాతీయ నాయకులు జోషిని మర్యాదపూర్వకంగా కలిసిన వియ్యపు సత్యనారాయణ

**ఎలమంచిలి, జూలై 9, ప్రభాతవార్త**



బిజెపి జాతీయ నాయకులు జోషి బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ పిల్ల రామాకుమారి, విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర టైలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వియ్యపు సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఆడారి శ్రీధర్, ఆర్టిస్ట్ శంకర్రావు, సూరిశెట్టి సూర్య, మద్దాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొత్స జన్మదిన వేడుకలు...

**ఎలమంచిలి,జూలై 6, ప్రభాతవార్త**



శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బోదుపు గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జన్మదినం వేడుకల్లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బోదుపు గోవింద్ మాట్లాడుతూ వైసిపి సీనియర్ నాయకులు శాసనమండలి ప్రతిపక్ష నేత సత్యనారాయణ ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం ప్రజాసేవ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కౌన్సిలర్లు కొఠారి కొండబాబు, దాసరి కుమార్, పెట్టా సత్తిబాబు, పిల్లా త్రినాథ్, రాపేటి సంతోష్, పార్టీ మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, సర్పంచ్ మర్రి రాజు, బొడ్డేటి లక్ష్మణ్, గొల్లగాని నాగు (నగేష్), ఏ బి ఎల్ రాజు, నర్సింగరావు, ప్రగడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

Main tab page 62_Main tab page 62.qxd 7/10/2025 12:36 AM Page 1






## 64 మంది విద్యార్థులకు ముగ్గురే ఉపాధ్యాయులు

**రాజవొమ్మంగి, జూలై 09, (ప్రభాతవార్త)**

అమినాబాద్ పంచాయితీ ఏ. బి. కాలనీ గ్రామంలో గల యం. పి. యు. పి. పాఠశాలలో విద్యాబోధనకు ముగ్గురే ఉపాధ్యాయులు ఉన్నారు. మూడో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకూ 64 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలరోజులు సమీపిస్తోంది. ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకూ ప్రతీ తరగతికి ఐదు పాఠ్యాంశాలను బోధన సాగాలి. విద్యా ప్రగతి నానాటికి దిగజారే అవకాశం ఉంది. ఈవిషయంపై మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణదొరను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఇద్దరు టీచర్స్ ఉండగా మరొక ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## జాతీయ రహదారికి బీటలు.. జారీ పోతున్న రోడ్డు అంచులు

**రాజవొమ్మంగి, జూలై 9, (ప్రభాతవార్త)**





జడ్డంగి గ్రామ శివారున 516 ఈ జాతీయ రహదారి బీటలు వచ్చి విడిపోతుంది. రోడ్డు కూడా ఈప్రాంతంలో కుంగిపోతుంది. రోడ్డు మార్జిన్లకు ఇరుప్రక్కల వేసిన గ్రావెల్ ఇటీవల కురిసిన వర్షాలకు జారిపోతుంది. రోడ్డు పరిస్థితకు తగు చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

## 14న ఆర్ఐటిఐలో నేషనల్ అప్రెంటిస్షిప్ మేళా: ప్రిన్సిపల్ ఉమాశంకర్

**అరకు రూరల్, జూలై 9, (ప్రభాతవార్త)**



అరకులోయ ఆర్ ఐ టి ఐ నందు ఈనెల 14వ తేదీ సోమవారం నాడు పి ఎం నేషనల్ అప్రెంటిస్ మేళా జరగనున్నట్లు ప్రిన్సిపాల్ ఉమా శంకర్ తెలిపారు బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 14న జరిగే అప్రెంటిషిప్ మేళాలో ఈస్ట్ కోస్ట్ రైల్వే కోరమండల్, జయ భేరి ఆటోమొబైల్, వీర రాఘవులు కన్స్ట్రక్షన్, భగవతి ప్రొడక్ట్, క్యాసిన్ టెక్నాలజీస్ లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు ఆయా ట్రేడ్ ల్లో ఐటిఐ లో ఉత్తీర్ణ లైన వారు అర్హులని, ఈ మేళాకు వచ్చే అభ్యర్థులు వారి బయోడేటా తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, రెండు ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 9959553187, 9949385184, అనే నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సీజనల్‌గా ప్రబలే అంటువ్యాధులపై అవగాహన

**పాడేరు, జూలై 9, (ప్రభాతవార్త)**



జిల్లాలో సహజంగా సీజనల్‌గా ప్రబలే అంటువ్యాధులలో కండ్ల కలకఒకటి.ఇది సాధారణంగా జులై,ఆగష్టు మరియు సెప్టెంబర్ నెలలో వచ్చే అవకాశం ఎక్కువ.ఈ వ్యాధి బ్యాక్టీరియా లేదా వైరస్ వలన సోకే అంటువ్యాధి. ఇది ప్రమాదకర మైన వ్యాధి కాదు.ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నివారించవచ్చునని, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రోగ్రామ్ మేనేజర్ డా.టి.విశ్వేశ్వర నాయుడు వ్యాధి లక్షణాలు,తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. వ్యాధి లక్షణాలు: ఈ వ్యాధి సోకిన వారు కళ్ళు ఎర్రబడటం,నీరు కారడం,దురద,మంట, పూసి కారడం, నొప్పిగా ఉంటాయి. ఈ వ్యాధి అంటువ్యాధి.ఇది ఒకరు వాడిన వస్తువులు ద్వారా ఒకరికి సోకే అవకాశం ఎక్కువ.కావున ఈ వ్యాధి సోకిన వారు వాడిన వస్తువులు వాడకూడదు. జాగ్రత్తలు: ..గోరువెచ్చని నీటితో కళ్ళను శుభ్రం చేసుకోవాలి. శుభ్రమైన తువ్వాలు గాని రుమాలుతో గాని తుడవాలి. అవసరం మేరకు నల్ల కళ్లద్దాలు వాడుకోవాలి ..వైద్యుల సూచనల మేరకు మాత్రమే కంటి చుక్కల మందులు వాడుకోవాలి. ..మీకు దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది వైద్యాధికారి,ఆప్తల్మిక్ అధికారిని, ఆరోగ్య కార్యకర్త గాని సంప్రదించవచ్చు. చేయకూడనివి: ..కళ్ళను నలపరాదు ..కళ్ళ కలక ఉన్న వ్యక్తి వాడిన రుమాలు,దిండ్లు, దుప్పట్లు వాడరాదు ...మీ పిల్లలు కళ్ళు ఎర్రగా ఉన్న స్కూల్ కి పంపరాదు. ..నాటు వైద్యం, కళ్ళలో పసరు మందులు వేయరాదు. కావున పై సూచనలు పాటించి అవగాహన కలిగిఉండాలన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ భారాన్ని తగ్గించాలి ఆఫ్ లైన్ లో డిగ్రీ అడ్మిషన్లు కల్పించాలి

**పాడేరు,జూలై9, (ప్రభాతవార్త)**



పాడేరు ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి హాస్టల్స్ లో త్రాగటానికి, స్నానం కు హిట్ వాటర్ ఏర్పాటు చేయాలనీ,పూర్తి స్థాయి నోటు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జీవన్ కృష్ణ డిమాండ్ చేసారు.స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. జీవన్ కృష్ణ మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి హాస్టల్స్ లో త్రాగటానికి, స్నానం కు హిట్ వాటర్ ఏర్పాటు చేయాలనీ,పూర్తి స్థాయి నోటు పుస్తకాలు ఇవ్వాలని, టీచర్లను నియమించాలని, గురుకుల బాలికల కళాశాలలో అన్ని సబ్జెక్ట్ గ్రూపులను అప్ గ్రేడ్ చేయాలని, ప్రతి హాస్టల్స్ లలో హెల్త్ వర్కర్లను నియమించాలని,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. కార్తీక్ మాట్లాడుతూ ఇంటడ్యూయల్ డిగ్రీ విధానం అమలు పరుస్తున్నామని ఉత్తర్వులు ఇచ్చి ఆచరణలోకి వెళ్లకుండానే రివ్యూ జరిపి సింగిల్ మేజర్ విధానమే కొనసాగిస్తామని చెప్పడం హాస్యస్పదం అన్నారు. గత ప్రభుత్వ విధానాలను నిలదీసిన విద్యాశాఖ మంత్రి లోకేష్ నేడు అదే బాటలో అడుగులు వేస్తున్నారని గుర్తచేసారు. రాష్ట్రంలో ఉన్న స్టేక్ హోల్డర్స్ తో సంప్రదించకుండా ఇష్టానుసారంగా పూటకు నిర్ణయం చేయడం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమే అని దుయ్యబట్టారు. ఉన్నత విద్యా మండలి గతంలో చేసిన నిర్ణయానికి అనుగుణంగా డిగ్రీలో ద్యూయల్ మేజర్ కొనసాగించాలని డిమాండ్ చేసారు. అదే విధంగా ఇంటర్న్‌షిప్ భారాన్ని తగ్గించి, మైనర్ సబ్జెక్ట్‌లకు క్రెడిట్ పాయింట్స్ పెంచాలని కోరారు. విద్యార్థి చదువుకు తగ్గట్టుగా ఇంటర్న్‌షిప్ ఇవ్వాలని, ఇంటర్న్‌షిప్ చేస్తున్న సందర్భంలో విద్యార్థులకు తగిన స్టైఫండ్ ఇచ్చే విధంగా సంబందిత పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటర్న్‌షిప్ చేస్తున్న ప్రాంతాలలో విద్యార్థులకు భద్రత ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలవడి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకూ అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంబించకపోవడం దుర్మార్గం అన్నారు. రోజురోజుకి డిగ్రీలో చేరే వారి సంఖ్య తగ్గుముకం పడుతున్న నేపథ్యంలో ఉన్నత విద్యామండలి వైఖరి డిగ్రీ విద్యను మరింత దిగజార్చే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున అఫ్‌లైన్ పద్దతిన డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు, డి. చందు విద్యార్థులు, వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

## నేడు రాజవొమ్మంగిలో గురుపౌర్ణమి పూజలు

**రాజవొమ్మంగి, జూలై 9, (ప్రభాతవార్త)**



రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో గురువారం తెల్లవారు జామునుండే గురుపౌర్ణమి సందర్భంగా పూజలు ప్రారంబమవుతాయని ఆలయకమిటీ తెలిపారు. పూ లాభిషేకం, పాలాభిషేకం, పంచామృతాభిషేక పూజలు జరుగుతాయని అన్నారు. అభిషేకములను నారిం లింగేశ్వరరావు, నాగలక్ష్మి దంపతులు, కండిపల్లి అమ్మజీ లు జరిపిస్తున్నారని ఆలయ కమిటీ వివరించారు. అన్నదాన కార్యక్రమం ఉందన్నారు. జడ్డంగి సాయిబాబా ఆలయంలో పూజలు, అన్నదాన కార్యక్రమం ఉన్నట్లు కమిటీ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు అందరికీ అందించడమే మా లక్ష్యం

**- సూపరిపాలనలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు,జూలై9, (ప్రభాతవార్త)**



అల్లూరి జిల్లా పెదబయలు మండలం గలగండలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు సుకుమారి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా మహిళలు పూలమాల వేసి తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించిప్రజల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా నీ మంచినీటి సమస్య మా గ్రామంలో తీవ్రంగా ఉందని ప్రజలు చెప్పడంతో వెంటవెంటనే అర్ డబ్ల్యూఎస్ ఈఈ తో మాట్లాడి వెంటనే మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు అనంతరం జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతుందా లేదా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించాలన్న ఉద్దేశం తోనే సుపరిపాలన తొలి అడుగు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమం చేసి చూపిస్తున్నారని రాష్ట్ర జిసిసి చైర్మెన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో పెదబయలు మండలం అధ్యక్షురాలు సికారి సుకుమారి,రైతు సంగం పార్లమెంట్ ఉపాధ్యక్షులు కూడ. భూషణరావు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాంగి. నాగేశ్వరావు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, బాకూరు సర్పంచ్ వెంకటరమణ రాజు, శోభకోట సర్పంచ్ శశి భూషణ్,నారంజి. ప్రసాద్, బత్తిరి. రామారావు, కిముడు. మహేశ్వరీ, సీకరి. వెంకటరమణ, కోడా. కోటి, లైకోన్, కొర్రా. సుబ్బారావు, అచ్చిబాబు, గంపరాయి గ్రామ సర్పంచ్ బోర్గం అప్పారావు, తంగుల మహేష్,పూజరి. రాజారావు, ఉల్లి. పోతురాజు, జన్ని. సూరిబాబు, పూజరి. చిట్టిబాబు, కుంతురు. బొజ్జయ్య, అంబిరి. నైకం బాబు, పొయ్యా. లక్ష్మయ్యా, కొర్రా. బిషనాథ్, కొర్రా. కృష్ణారావు, పాంగి. కోటి బాబు జన్ని. రత్నాలమ్మ, కీల్లో గోరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో కార్మికుల సమ్మె విజయవంతం

**అరకులోయ, జూలై 9, (ప్రభాతవార్త)**



కార్మికుల సమస్య పరిష్కారం కోరుతూ బుధవారం దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సమ్మె అరకులోయలో విజయవంతం అయ్యింది. కార్మికులకు నష్టం కలిగించే కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సమ్మెను చేపట్టారు. దీనిలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక గిరిజన మ్యూజియం వద్ద బైటాయించి నినాదాలు చేశారు. సమ్మె కారణంగా ప్రముఖ పర్యటక కేంద్రాలు పద్మపురం గార్డెన్, గిరిజన మ్యూజియం, కాఫీ హౌస్‌లు మూతపడ్డాయి. పెట్రోల్ బంకులు కార్మికులు విధులు బహిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ అధ్యక్షతన జరిగిన సమ్మె కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న పాలకవర్గాన్ని మెడలు వంచి కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయించే విధంగా పెద్ద ఎత్తున పోరాడుతామని, అందుకు కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పథకం ప్రకారం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సేవా రంగాలు, ప్రభుత్వ రంగాలును ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని, ఫలితంగా ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఉండవన్నారు. సిఐటియు మండల కార్యదర్శి భగత్ రాం మాట్లాడుతూ ఏ ప్రభుత్వ రంగంలో పనిచేసినా కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. టూరిజం ప్రైవేటీకరనను అడ్డుకోవాలన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన ఎస్.బి.ఐ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అరుణ్ మాట్లాడుతూ లాభాలు వస్తున్న బ్యాంకులు ప్రైవేటీకరణ చేయాలన్న కుట్రను అడ్డుకోవాలని అన్నారు. ఏపీ కాఫీ రైతు సంఘం జాతీయ సహాయ కార్యదర్శి చినబాబు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడండి రైతులు మీకు అండగా ఉంటారని తెలిపారు. కార్మిక సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు ,ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి పి బాలదేవ్ , బుజ్జి బాబు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ కార్మిక సంఘాల నాయకులు, డి నాగమ్మ, వెంకట లక్ష్మి, దాడి రాజు, రఘు, ధర్మ, అభిన, దామోదర్, కన్నమ్మ, కొండమ్మ, వెంకట్, బుద్దు, కమంద్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యపోరాటాల తోనే హక్కులు సాధ్యం

**- సి. ఐ. టి. యు జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు**

**రాజవొమ్మంగి, జూలై 9, (ప్రభాతవార్త)**




కార్మికులు ఐక్య పోరాటాలతోనే హక్కులు పొందటం జరుగుతుందని సి. ఐ. టి. యు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో రాజవొమ్మంగిలో కార్మికులు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతమయ్యింది. కార్మిక ఎర్రజెండాలతో ఎరుపెక్కింది. గ్రామమంతా నిరసనలతో హోరెత్తింది. తొలిత కార్మికులు రాజవొమ్మంగిలో భారీ ర్యాలీ రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై బిగ్గరగా నినదించారు. అనంతరం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్ద జరిగిన బహిరంగ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు మాట్లాడుతూ స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ, మిడ్డే మీల్స్ వర్కర్ల కనీస వేతనం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రజా సంఘ నాయకులు కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ భవన నిర్మాణం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రవాణా రంగ కార్మికులు ఇతర రంగాల కార్మికుల సమస్యల పరిష్కరించాలన్నారు. గిరిజన సంఘ నాయకులు సింగిరెడ్డి అచ్చారావు మాట్లాడుతూ లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరిగే ఐక్య ఉద్యమాలకు కార్మికులు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. కార్మికుల సమ్మెకు రాజవొమ్మంగి అల్లూరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఏ. సూరిబాబు ఆధ్వర్యంలో సభ్యులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో,ప్రజాసంఘాల నాయకులు టి. శ్రీనివాస్, సింగిరెడ్డి అచ్చారావు, కోండ్ల సూరిబాబు, పి ప్రసాద్, ఈకా శ్రీను, సీహెచ్ కుమారి, సత్యవతి, వరలక్ష్మీ,ఏ అమ్మిరాజు, చంద్రావతి, చంటమ్మ, చినతల్లి, పార్వతి, ఎస్ వీరబాబు, రాజు, మోహన్, నూకరాజు, సత్తిబాబు, భారీగా ఆశవర్కర్లు, అంగన్వాడీ వర్కర్స్, మహిళాసంఘ విఓఏలు, వివిధ కార్మిక సంఘాలుభారీఎత్తున పాల్గొన్నారు.

## 2047 సం. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం చేరుకోవాలి

**రాజవొమ్మంగి, జూలై 9, (ప్రభాతవార్త)**



స్వాతంత్ర వచ్చి 100 ఏళ్ళు పూర్తి కానున్న 2047 సం. నాటికి ప్రతీ గ్రామంలో అందరూ ఆనందంగా ఉండ టానికి ఇప్పటి నుండే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వ రరావు అన్నారు. బుధవారం రాజవొమ్మం గి మండలపరిషత్ కార్యాలయంలో పంచాయితీ పురోగతి సూచిక పై మండల స్థాయి అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, చిన్నపిల్లలు ఆరోగ్యం, త్రాగునీరు, పరిశుభ్రత, ఆర్థిక అసమానతలు లేకపోవడం, మహిళలు ఐక్యతతో సమానత్వం వంటి అన్ని లక్ష్యాలు పూర్తి కావాలన్నారు. మండల స్థాయి అధికారులు శాఖలు వారీగా అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, తహసీల్దారు అల్లు సత్యనారాయణ, యం.ఇ.ఓ కె.వి.వి. సత్యనారాయణదొర, ఉపాధిహామీ ఏ. పి. ఓ శ్రీనివాసరావు, ఏ. ఓ చక్రధర్, ఏ. ఇ సీతారాంనాయక్, హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయితీ కార్యద ర్శులు, సచివాలయ ఉద్యోగులు,డిజిటల్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు: యంఇఓ సత్యనారాయణ

**రాజవొమ్మంగి, జూలై 09, (ప్రభాతవార్త)**



పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె. వి. వి. సత్యనారాయణ దొర అన్నారు. బుధవారం రాజవొమ్మంగి విద్యా శాఖ కార్యాలయ ఆవరణలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డిలు సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. మానవ మనుగడకు వనాలతో విడదీయరా ని బంధం ఉందని కె. వి. వి సత్యనారాయణదొర అన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, సిఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సతీష్, ఆదినారాయణ రెడ్డి, మంగరాజు, సిబ్బంది ఉష, సుజాత, ఏసుబాబు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు పాటించాలి: ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా

**ఎటపాక: జూలై 9, (ప్రభాతవార్త)**



మండల పరిధిలోని పురుషోత్త పట్నం గ్రామం లో ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం భూములు కు ఆంధ్రా హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చింది అని కోర్టు నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరు గౌరవించాలని చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పత్రిక సమావేశం లోవెల్లడించారు.భద్రాచలం దేవస్థానం అధికారులు పురుషోత్త పట్నం గ్రామం లో ఉన్న ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడాని వెళ్లిన ఆలయ సిబ్బందికి స్థానికులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దేవస్థానం అధికారులు ఆంధ్రా ప్రాంతంలోని అక్రమాలు తొలగించడానికి వచ్చే ముందు స్థానిక పోలీస్ స్టేషన్ నకు సమాచారం ఇవ్వాలి అని సోమవారం ఇరు వర్గాల మధ్య జరిగిన వాగ్వాదం లో ముందుగా మాకు ఎటువంటి సమాచారం అందించలేదు అని అన్నారు. ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ విషయం పై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నత స్థాయి అధికారులు చర్చిస్తారు అప్పటి వరకు కోర్టు ఉత్తర్వులు అనుసరిస్తూ పురుషోత్త పట్నం గ్రామస్తులు సమన్వయం పాటించాలి అని కోరారు.ఈ ఘటనపై భద్రాచలం దేవస్థానం అధికారులు,పురుషోత్త పట్నం గ్రామస్తులు పిర్యాదు చేసారు అని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం: మూతబడిన చాపరాయి జలపాతం

**డుంబ్రిగుడరూరల్, జూలై 9, (ప్రభాతవార్త)**




కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను లేబర్ కోడ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన కార్మికుల సమ్మె బుధవారం సాయంత్రం అయింది. మండల కేంద్రంలో అంగన్వాడి కార్మికులు, ఆశ కార్యకర్తలు, వివో లు, సహకార బ్యాంక్ సిబ్బంది, వీఆర్ఏలు, టూరిజం కార్మికులు తోపాటు వివిధ శాఖల పని చేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని భారీ ర్యాలీ చేపట్టారు. మూడు రోడ్ల జంక్షన్ నుంచి బిఎస్ఎన్ఎల్ టవర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం మూతబడింది. ఈ సందర్భంగా మహిళ శ్రామిక సంఘం జిల్లా నాయకులు వి విజయ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు మాట్లాడుతూ లేబర్ కోడ్ విధానం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు.పెంచిన పనిగంటలను తగ్గించి కనీస వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పి సురేష్ కుమార్, సత్యనారాయణ, అంగన్వాడి సంఘం మండల అధ్యక్షురాలు కె కొండమ్మ, వి ఏ ఓ సంఘ అధ్యక్షుడు భాస్కరరావు,ఆశా అధ్యక్షురాలు సన్నమ్మ,అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## నేడు తల్లితండ్రుల ఆత్మీయ సమావేశం

**డుంబ్రిగుడరూరల్, జూలై 9, (ప్రభాతవార్త)**

నేడు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం డుంబ్రిగుడ మండల కేంద్రం కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్నామని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ భవాని బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ఆత్మీయ సమావేశానికి, పాఠశాల, కళాశాల విద్యార్థినిలు విధిగా హాజరై ఆత్మీయ సమావేశంలో విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## జిల్లాలోని రెడ్ క్రాస్ శాశ్వత భవనం కొరకు రాష్ట్ర శాఖకు వినతి

**పాడేరు, జూలై 9, (ప్రభాతవార్త)**



అల్లూరి జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత భవనం నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించాలని రాష్ట్ర శాఖకు గవర్నర్ సమక్షంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వై డి రామారావు కు అల్లూరి జిల్లా బృందం వినతి పత్రం అందజేశారు. బుధవారం విజయవాడలో గల తుమ్మనపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఆరవ వార్షిక సర్వసభ్య సమావేశానికి జిల్లా బృందం హాజరైనన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ నజీర్ పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీలో సీజనల్ వ్యాధుల పట్ల, సికెన్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి మీ ఇంటికి మీ డాక్టర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రక్తపు నిలువలు పెంచి ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడేందుకు రెడ్ క్రాస్ సొసైటీ ఎంతగానో కృషి చేస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు ప్రధాన కార్యదర్శి జి గౌరీ శంకర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్రా నాగరాజు, కోశాధికారి సూర్యారావు, సభ్యులు సంజీవరావు,రవి,శ్రీనివాస్, ప్రసాద్, విజయలక్ష్మి, కృపారావు, సుబ్రహ్మణ్యం జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి ఆధార్ నమోదు: జేసి

**పాడేరు, జూలై 9, (ప్రభాతవార్త)**



ప్రతి చిన్నారి తప్పని సరిగా ఆధార్ నమోదు చేయాలని ఐటిడి ఏ ఇంచార్జి ప్రాజెక్టు అధికారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ ఆదేశించారు. బుధవారం ఐటిడి ఏ కార్యాలయంలో గ్రామ వార్డు సచివాలయం, ఐసిడి ఏస్, పి ఎం యు అధికారులతో చిన్నారులకు ఆధార్, జనన ధృవీ కరణ పత్రాలు జారీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో 4765 మంది పిల్లలకు ఆధార్ కార్డులు, 3484 మందికి జనన ధృవీ కరణ పత్రాలు లేవన్నారు. ఈనెలాఖరు లోగా ఆధార్ లేని చిన్నారులకు ఆధార్ జారీ చేయాలని సూచించారు. జనన ధృవికరణ పత్రాలు జారీ కి సచివాలయం కార్యదర్శి, వి ఆర్ ఓ, ఆర్ ఐ, తాహాశీల్దారులు సమన్వయంతో జనన ధృ వీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఆధార్ నమోదుకు ప్రభుత్వం నిర్దేశించిన మేరకు డబ్బులు చెల్లించాలని, మధ్య వర్తులు డబ్బులు చెల్లించకూడదన్నారు.

## పాడేరులో కార్మికులు భారీ ర్యాలీ

**పాడేరు,జూలై9, (ప్రభాతవార్త)**




దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పాడేరులో కార్మిక ప్రభంజనం. సాయిబాబా గుడి నుంచి. పాత బస్టాండ్ రోడ్ మీదగా ఆర్టిసి కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ ఎదురుగా కార్మికులతో కలిసి బహిరంగ సభ నిర్వహించారు. నాలుగు లేబర్ కోట్లు రద్దు చేసే వరకు పోరాటం జరుగుతుందని. 14 సంవత్సరాలుగా కనీస వేతనాలు ఇవ్వలేదని మండి పడ్డారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు క్రమబద్ధకరణ చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని. రవాణా రంగం. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని. నినాదాలు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్. సిపిఎం జిల్లా కార్యదర్శి. పి అప్పల నరస మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ఏఐటీయూసీ. నాయకులు. సాయి శంకర్ తోపాటు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి లింగేరి.సుందరరావు,మీడికల్అండ్ హెల్త్ ప్రధాన కార్యదర్శి ఎస్. నాగరాజు,అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.భాగ్యలక్ష్మి,చిన్నారి,ఆశ యూనియన్ నాయకులు దశమ్మ,పంచాయతీ కార్మికులు అప్పారావు,అర్జున్,కోపరేటివ్ బాంక్ కార్మికులు అప్పలనాయుడు, మెడికల్ కార్మికులు రత్నాలమ్మ,మాధురి,తల్లి బిడ్డ ఎక్స్ప్రెష్ కార్మికులు దామోదర్,సింహాచలం, విష్ణు, సెక్యూరిటీ కార్మికులు చంటిబాబు, కాఫీ రైతుల సంఘం నాయకులు పీ. లక్కు,గిరిజన సంఘం నాయకులు డీ బొజ్జన్న,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జీవన్, కార్తిక్, వరహాలు,చిన్నారవు పాల్గొన్నారు.

## 'పుడమితల్లి ఆరోగ్యమే మానవాళికి ఆరోగ్యం'

పాచిపెంట, జూలై 9, ప్రభాతవార్త: పంటలు పండించే పుడమి తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ పండిన పంటలు తినే మానవాళి ఆరోగ్యంగా ఉంటారని పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ అన్నారు. మండలంలో బుధవారం పోలం పిలుస్తుంది కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ పాల్గొన్నారు. వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు మాట్లాడుతూ ప్రతి రైతు పంటల బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను సి ఆర్ పి తిరుపతి నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.



## 'మానవాళి మనుగడకు మొక్కలు దోహదం'

పాచిపెంట, జూలై 9, ప్రభాతవార్త: మానవాళి మనుగడకు మరియు కాలుష్య నివారణకు ఎంతో దోహదపడుతున్న మొక్కలను ప్రతి ఒక్కరు నాటాలని మిర్తివలస సర్పంచ్ కొత్తల సత్యవతి అన్నారు. ఎనర్జీ ఎస్ పథకంలో భాగంగా తోటవలస గ్రామ సమీపంలో గల చెరువు గట్టుపై సర్పంచ్ సత్యవతి మొక్కలు నాటారు. మండలంలో 5వేల 150 కొబ్బరి జీడి మామిడి మొక్కలను నాటే కార్యక్రమం మండలంలో గల గ్రామపంచాయతీలు పరిధిలో గల చెరువులు గట్లపై నాటించారని ఎంపీడీవో బివిజె పాత్రో తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ , ఏఎంసీ చైర్మన్ ముఖి, టిడిపి మండల ఉపాధ్యక్షులు కే పోల్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పూసర్ల నర్సింగరావు, ఏపీవో నాగలక్ష్మి, నీటి సంఘం అధ్యక్షులు బలరాం, పిఏసిఎస్ దండి మోహన తవిటి నాయుడు గ్రామస్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీలకు వైద్య సేవలు'



కొమరాడ, జూలై 9, ప్రభాతవార్త: సురక్షిత ప్రసవమే లక్ష్యంగా గర్భిణీలకు వైద్య సేవలు అందించాలని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. కెఆర్బిపురం, కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసారు. వైద్యాధికారులు డా.సిహెచ్ అరుణ్ కుమార్, డా. శిరీష, డా. గణేష్ పట్నాయక్, డెమో వై.యోగేశ్వర రెడ్డి,ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బిఎల్ఓలకు శిక్షణ

నెల్లిమర్ల, జూలై 9, ప్రభాతవార్త: నెల్లిమర్ల నియోజకవర్గంలోని 248 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారులకు (బిఎల్ఓ) ఈనెల 10వ తేదీ నుంచి ఐదు రోజులపాటు రోజుకు 50 మందికి వంతున ఈఆర్ఓ నూకరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నెల్లిమర్ల నియోజకవర్గం ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ వివిఆర్ జగన్నాధరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లిమర్లలోని సి కె ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాల్లో జరుగుతుందని ఆయన తెలిపారు.

## 'పొలం పిలుస్తోంది'ని సద్వినియోగం చేసుకోవాలి

కొమరాడ, జూలై 9, ప్రభాతవార్త: పొలం పిలుస్తోంది కార్యక్రమంను గంగిరెగువలస గ్రామంలో బుధవారం కొమరాడ వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుశిక్షణా కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్. శ్రీనివాసరావు, శారద మరియు కురుపాం వ్యవసాయ సహాయ సంచాలకులు ఆర్.అన్నపూర్ణ, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ గ్రీవెన్సెస్, కౌలు రైతులు కార్డులు, పంటల భీమా, వరి పంట నారు మడిలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, కంది విత్తనాల పంపిణిని చేపట్టారు.



## 'గర్భిణీల్లో రక్తహీనత నివారణపై దృష్టి సారించాలి'

పార్వతీపురం రూరల్, జూలై 9, ప్రభాతవార్త: సురక్షిత ప్రసవమే ధ్యేయంగా గర్భిణీలకు వైద్య సేవలు అందజేయాలని జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. పార్వతీపురం మండలం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణీలకు నిర్వహించిన ఆరోగ్య తనిఖీలు, వైద్య పరీక్షలు, వాటి నివేదికలు రికార్డులు, ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు. హీమోగ్లోబిన్ శాతం కొంత మంది గర్భిణీల్లో వృద్ధి చెందకపోవడాన్ని గమనించి అందుకు గల కారణాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఐరన్, కాల్షియం మాత్రలు, పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా లేదా గృహ సందర్శనలు చేసి గమనించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణీలతో మాట్లాడి వారి ఆరోగ్యస్థితి, అందుతున్న వైద్య, అంగన్వాడీ సేవలపై అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులకు గురికాకుండా అక్కడున్న గర్భిణీలకు సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డా. రఘు, వైద్యాధికారులు డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్, డా. శ్రీకాంత్, సూపర్వైజర్ శ్రీరాములు నాయుడు, నాగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొత్తవలసలో ధర్నా

కొత్తవలస, జూలై 9, ప్రభాతవార్త: కొత్తవలస మండల కేంద్రంలో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మోడీ అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేచట్టాలకు వ్యతిరేకంగా కొత్తవలస మండల కేంద్రంలో కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రికసమ్మె సీఐటీయూ, ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల నుంచి వందలాదిమంది కార్మికులు, కర్షకులు రోడ్లపైకి వచ్చి మోడీకి వ్యతిరేకంగా నినదించారు.దేవి కూడలి వద్దనుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు వెళ్లి మానవహారం చేపట్టారు. మోడీ పాలనలో కార్మిక, కర్షక వర్గం పెను ప్రమాదంలో పడిందని ధ్వజమెత్తారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాడి అప్పారావు, సిఐటియు నాయకులు కాకర తులసి, ఆర్.శంకరావతి, జిల్లా పాల రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సిఐటియు అనుబంధ సంఘాలు అంగన్వాడి ఆశా మిడ్డేమీలు హమాలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ కూలీలు గ్రీన్ అంబాసిడర్లు గ్రామ సేవకులు ఆటో కార్మికులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా 'కూటమి' ప్రభుత్వం: ఎమ్మెల్యే జయకృష్ణ

వీరఘట్టం, జూలై 9, ప్రభాతవార్త: రైతులకు అన్ని విధాలా అండగా నిలబడి ఆదుకోవాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కిమ్మి గ్రామ సచివాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచి రైతన్నలను ఆదుకున్నది ఏకైక ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రైతులుకి అవసరమయ్యే యూరియా, డీఏపీలు కావలసినన్ని ఉన్నాయని ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. రైతులకు అండగా ఈ ప్రభుత్వం నిలుస్తుందని, అలాగే రైతన్నలకు అండగా వారికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ బియ్యం నిల్వ చేసిన షాప్‌లో సోదాలు

సాలూరు, జూన్ 9, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలకు తక్కువ ధరకు అందించే చౌకదారు డిపో బియ్యం పక్కదారులు పడుతుందని తెలియడంతో పోలీసుశాఖ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతుంది. అందులో భాగంగా బుధవారం పట్టణ పెద్ద బజారులో ఉన్న షాప్ లో రేషన్ బియ్యం (పిడిఎస్) అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం మేరకు టౌన్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు బుడ్డెపు సురేష్ షాపులో 75 బస్తాలు 3 వేల 250 కేజీల డిపో రైస్ గుర్తించారు. ఈ రైస్ ఎక్కడిదని ప్రశ్నించగా చుట్టు పక్కల గ్రామాలలో ఉన్నవారి దగ్గర నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు విక్రయిస్తామని షాపు యజ మాని తెలియజేశారన్నారు. దీంతో డిపో బియ్యం అక్రమంగా నిల్వచేయడం నేరమని అందువలన సివిల్ సప్లయర్స్ డిప్యూటీ తహసిల్దార్ కు సమాచారం అందించి రైస్‌ను స్వాధీనం చేసామని టౌన్ సీఐ తెలియజేశారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రామభద్రపురంలో కదం తొక్కిన కార్మికులు

రామభద్రపురం, జూలై 9, ప్రభాతవార్త: రాంభద్రపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీ బొమ్మ వరకు ప్రదర్శన జరిగింది. జిల్లా నాయకుడు బలస శ్రీను, జిల్లా నాయకురాలు అరుణ, సత్యవతి, రాధా, జ్యోతి కుమారి, భవాని, వెంకీ, గ్రీన్ అంబాసిడర్ జి.రామకృష్ణ, రైతు సంఘం నాయకులు లంక ఈశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం లంక ఎర్రంనాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్స్ ముల్లి రామారావు, కోటి పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు



నెల్లిమర్ల, జూలై 9, ప్రభాతవార్త : ఎన్నికల హామీలను అమలు చేయకుండా చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని మాజీ ఎంఎల్ఎ బడుకొండ అప్పలనాయుడు, ఎంఎల్సీ డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్ బాబు) విమర్శించారు. వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని అలుగోలు గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం వారు ప్రారంభించారు. పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జూలై 9, ప్రభాతవార్త : నాణ్యమైన ఆహారంతో నిరుపేదల ఆకలిని తీర్చేందుకే అన్న క్యాంటీన్లు వెలిశాయని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానికంగా గల అన్న క్యాంటీనును కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి, అక్కడి పరిసరాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఒక సామాన్యుని మాదిరిగా లైనులో నిల్చొని స్వయంగా టోకెన్ తీసుకొని, అన్న క్యాంటీన్‌లో తయారైన ఆహారాన్ని రుచి చూసారు. జిల్లాలో పార్వతీపురం, పాలకొండ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయని, ఒక రోజుకు ఒక వ్యక్తికి ఆహారం అందించడానికి రూ.90లు ఖర్చు కాగా, పేదల కొరకు కేవలం రూ.15లకే ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం రాయితీ ఇస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

చీపురుపల్లి, జూలై 9, ప్రభాతవార్త: ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యల కోసం పోరాడుతున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ చీపురుపల్లి పట్టణ పరిధిలోని కార్మికులు బుధవారం నాడు నిరసన ర్యాలీ జరిపారు. సమస్యలను పరిష్కరించాలంటూ కార్మిక లోకమంతా ఒక్కసారిగా కనీవినీ రీతిలో వేలాదిగా తరలివచ్చిన కార్మికులను చూసి చీపురుపల్లి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. చీపురుపల్లిలో భారీ ర్యాలీ చేపట్టడంతో పాటు స్థానిక మూడు రోడ్లు కోడలి వద్ద మానవహారాన్ని ప్రదర్శించారు. సిఐటియు నాయకులు టీవీ రమణ, అంబాల గౌరి నాయుడు, జే.విశ్వనాథరాజుతోపాటు అంగన్వాడీలు ఆశ వర్కర్లు బిల్డింగ్ కార్మికులే కాకుండా మరిన్ని రంగాల నుండి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సూసైడ్ నోట్ రాసి ఒకరి ఆత్మహత్య

సాలూరు, జూలై 9, ప్రభాతవార్త : నమ్మిన స్నేహితుడే మోసం చేయడంతో సూసైడ్ నోట్ రాసి పట్టణానికి చెందిన ఒక వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆ వివరాలు టౌన్ సీఐ అప్పలనాయుడు స్థానిక విలేకరులకు తెలియజేస్తూ పట్టణ తెలగవీధికి చెందిన ఇందూరి నాగభూషణరావు మామిడిపల్లి జంక్షన్ వద్ద మణికంఠ ఎలక్ట్రికల్ షాపు నడుపుకొని జీవిస్తున్నాడని తెలిపారు. అతని స్నేహితుడైన కృష్ణారావు వద్ద 40 లక్షల అప్పుగా తీసుకొనగా వడ్డీ కట్టడం కష్టంగా మారిందన్నారు. దీంతో అదే షాపును డబ్బి కృష్ణారావుకు 75 లక్షలకు అమ్మడం జరిగిందని అలాగే కృష్ణారావుకు రావలసిన 40 లక్షల రూపాయలను తీసుకొని 10 లక్షల రూపాయలు నాగ భూషణరావుకి ఇచ్చాడన్నారు. మరల ఆషాపును నాగ భూషనానికి అద్దెకి ఇస్తూ నెలకు 30 వేలు వసూలు చేయడంతో అద్దె కట్టుకోలేక అలాగే ఇతర అప్పులకు వడ్డీలు చెల్లించుకోలేక మనస్థాపనతో బుధవారం ఆ షాపులో ఉరివేసుకొని మృతి చెందాడన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై అనిల్ కుమార్ తెలియజేశారు.



**సూసైడ్ నోట్‌తో పాటు వాట్సాప్ మెసేజ్‌లు :**

తన చావుకు కారణం తెలియజేస్తూ సూసైడ్ నోట్ రాస్తూ అలాగే వాట్సాప్ మెసేజ్‌లు వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసి నాగభూషణరావు ఉరి వేసుకోవడంతో పట్టణంలో ఈ వార్త వైరల్ అయ్యి సంచలనం రేపింది.

## ఘనంగా 'బొత్స' జన్మదిన వేడుకలు

గుర్ల, జూలై 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గల వైస్సార్సీపీ కార్యాలయంలో గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు,రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శి కే.వి సూర్యనారాయణ రాజు(పులి రాజు) జడ్పిటిసి సీర అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల నేతలు బెల్లాన బంగారు నాయుడు,వరద ఈశ్వర్‌రావు, బోళ్ల మణి, తోట తిరుపతిరావు, అట్టాడ రామకృష్ణ, కెంగువ మధుసూదన రావు, జమ్ము స్వామినాయుడు, రెడ్డి భాస్కరరావు అప్పల నరసయ్య తదితరు మండల నేతలంతా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## తప్పును ఎత్తి చూపండి... మీ వెనుక మేమున్నాం: మజ్జి శ్రీనివాసరావు

బొబ్బిలి, జూలై 9. ప్రభాతవార్త: తప్పును ఎత్తి చూపండి... మీ వెనుక మేమున్నాం .అంటూ బొబ్బిలి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక సూర్య రెసిడెన్సిలో నియోజకవర్గస్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి చిన్న శీను ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సంవత్సర పాలనలో తెలుగుదేశం పార్టీ ఏమి చేసిందో ఎలా మోసం చేసిందో సోషల్ మీడియాలో మీరంతా ఎత్తిచూపాలని పిలుపునిచ్చారు కార్యకర్తలకు ఏమి జరిగినా మేమందరం బాధ్యులుగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ వేణుగోపాల్ నాయుడు. తూముల భాస్కరరావు అన్ని మండలాల నుంచి ఎంపీటీసీలు జడ్పీటీసీలు మండల ప్రెసిడెంట్లు హాజరయ్యారు.



## కురుపాం మండల టీడీపీ కన్వీనర్‌గా కొండయ్య



కురుపాం, జూలై 9, ప్రభాతవార్త: కురుపాం మండల టీడీపీ కన్వీనర్‌గా కలిశెట్టి కొండయ్యను ఎన్నుకున్నారు. బుధవారం కురుపాం కోటలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ ఆధ్వర్యంలో కురుపాం మండల తెలుగుదేశం పార్టీ నూతన కన్వీనర్‌గా కలిశెట్టి కొండయ్య,ప్రధాన కార్యదర్శిగా బెజ్జుపురపు శంకరరావును కురుపాం మండల నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకొని నియమించారు. క్లస్టర్ ఇంచార్జ్‌లుగా సుకేష్ చంద్ర పండా,రంజిత్ కుమార్ నాయికోను నియమించారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణ

మక్కువ,జూలై 9, ప్రభాతవార్త: ఆర్ జి ఎస్ ఏ కార్యాచరణ ప్రణాళిక 2025-26లో భాగముగా పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్‌పై బుధవారం ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు గ్రేడ్ 1 గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ సహాయకులకు,ఇంజినీరింగ్ సహాయకులకు మరియు ఏఎన్ఎం లు అందరు మండల పరిషత్ సమావేశం హాల్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపారాణి అద్వర్యంలో నిర్వహించారు. పంచాయతీల పురోగతి పైన సిబ్బందికి డిప్యూటీ ఎంపీడీవో సూర్యనారాయణ శిక్షణ ఇచ్చి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## పాచిపెంటలో సచివాలయం సిబ్బందికి శిక్షణ



పాచిపెంట, జూలై 9, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాచిపెంట మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశం భవనంలో సచివాలయం సిబ్బందికి బుధవారం శిక్షణా తరగతిని ప్రారంభించారు. మండలంలో గల గ్రామ పంచాయతీలు పురోగతి సూచికపై శిక్షణ తరగతులు దోహదపడతాయని ఎంపీడీవో అన్నారు. ఇంజనీరింగ్ సహాయకులు డిజిటల్ అసిస్టెంట్లు మండలములో గల పంచాయితీ కార్యదర్శుల ఇంజనీరింగు సహాయకుల డిజిటల్ సహాయకులకి మరియు మండల స్థాయి అధికారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి ప్రమీల అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పాత్రో యువ, పి ఆర్ డి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నేడు మెగా పేరెంట్స్ మీటింగ్

మక్కువ,జూలై 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలో గల గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో నేడు నిర్వహించబోయే మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని జూనియర్ కళాశాల సిబ్బంది తెలిపారు. విద్యార్థుల చదువుపై కళాశాల సిబ్బందితో చర్చించి బోధనాపరమైన అంశాలపై చర్చించుకోవడానికి తప్పక విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్న భోజనాన్ని చేసి వెళ్లాలని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## కురుపాం పిఏసీఎస్ అధ్యక్షునిగా కిశోర్‌కుమార్



కురుపాం, జులై 9, ప్రభాతవార్త: కురుపాం నియోజకవర్గంలో గల నాలుగు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి సిఫార్సు మేరకు ప్రభుత్వం కురుపాంకు అధ్యక్షుడుగా డి.కిషోర్ కుమార్, సభ్యులుగా టి.సత్యనారాయణ, కే.సత్యంనాయుడు, శివిని పిఏసీఎస్‌కు అధ్యక్షకునిగా పి.కుమారి, సభ్యులుగా ఏ.వేణుగోపాలరావు రౌతు కాశీనాయుడు, కొమరాడ అధ్యక్షుడుగా జి.సుదర్శనరావు, ఎం.హైమావతి, ఎం.రమేష్. బీజేపురంకు డి.సోములు. సభ్యులుగా బి. నర్సింగరావు, వి.అప్పలనాయుడులను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం పిఏసీఎస్ శాఖకు సంబంధించిన ఉద్యగాలే ఇప్పటి వరకు నిర్వహిస్తున్నారు. నేటి నుండి ఈ పదవులను రాజకీయ నేపథ్యంలో ఉన్నవారికి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వీరు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిజేసారు.

# విజయనగరం వార్త

## పార్వతీపురం మన్యం

## ప్రగతిపథంలో కూటమి ప్రభుత్వం: ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, జూలై 9, ప్రభాతవార్త: ఏడాది పాలనలోనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో కూటమి ప్రభుత్వం పరుగులు తిస్తున్నదని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. బుధవారం నియోజకవర్గంలో జియ్యమ్మవలస మండలం బీజేపురం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అడహాక్ మండల కన్వీనర్ పల్లా రాంబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, దత్తి లక్ష్మణరావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్,జిల్లా నాయకులు జోగి భుజంగరావు, గురనా శ్రీరామమూర్తి నాయుడు, దాసరి రామారావు నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## సంక్షేమం, అభివృద్ధిలో కూటమి పాలన: చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు

గరివిడి, జూలై9, ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందని చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. టిడిపి పాలన ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు ఏడాది కాలంలో జరిగిన పలు అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించే క్రమం లో చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం సాయంత్రం మండలంలోని వెదుళ్లవలసలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళా వెంకట రావు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదల ముంగిటకు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. ప్రజలతో ఆయన మమేకమయ్యారు. ప్రజల నుండి సానుకూల స్పందన లభించింది. కరపత్రాలు పంచిపెట్టారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆయన నిరుపేదలకు అడిగి తెలుసుకున్నారు. కళా వెంకటరావు, ఆయన అనుచరులకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు,మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు సారేపాక సురేష్, మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకట రావు, మాజీ వెదుళ్ళవలస సర్పంచ్ మన్నెపురి సూర్యనారాయణ, వెంపడాపు రమణమూర్తి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దేవాడ మైనింగ్ బ్లాక్‌లో మాంగనీసు అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

### -సమగ్ర విచారణతో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

అమరావతి, జూలై 9, ప్రభాతవార్త: విజయనగరం జిల్లా గరివిడి మండలం దేవాడ మైనింగ్ బ్లాక్ లో అనుమతించిన దానికంటే ఎక్కువగా, నిబంధనలకు విరుద్ధంగా మాంగనీసు తవ్వకాలు సాగిస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయానికి ఫిర్యాదులు అందాయి. ఏడాదికి 10 లక్షల టన్నుల ఖనిజాన్ని తవ్వాల్సి ఉండగా అంతకు మించి మైనింగ్ చేస్తున్నారని, దేవాడ మైనింగ్ బ్లాక్ లో ఖనిజాల ఈవేలంలోనూ అక్రమాలు చోటు చేసుకున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోనే వేలం వేశారని, ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభ్యంతరాలను పరిగణించలేదని తెలిపారు. వీటిని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పరిశీలించారు. దీనిపై సమగ్ర నివేదిక అందించాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. అనుమతులు ఇచ్చిన విధానంపై, ఈవేలం ప్రక్రియ గురించి, ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభ్యంతరాలను తెలియచేయాలన్నారు. దేవాడ మైనింగ్ బ్లాక్ లో మాంగనీస్ తవ్వకాలపై సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని విజయనగరం జిల్లా యంత్రాంగంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు చర్చించారు. ఉప ముఖ్యమంత్రి కోరిన వివరాలతో నివేదిక అందించాలని తెలియ చేశారు.

## 11న రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విజయనగరంలో పర్యటన

విజయనగరం, జూలై 9, ప్రభాతవార్త: రాష్ట్ర ఏపీ ఎన్జీవో అధ్యక్షులుగా మరియు జెఎసి చైర్మన్‌గా ఎన్నిక కాబడిన విద్యాసాగర్ మరియు రాష్ట్ర ఏపీ ఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా మరియు జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఎన్నిక కాబడిన కామ్రేడ్ డివి రమణ మొదటిసారిగా 11వ తేదీ శుక్రవారం నాడు విజయనగరం జిల్లాకు పర్యటనకు రాబోతున్నారు. ఉదయం 9:30 గంటలకు జిల్లాలోకి ప్రవేశం, 10.30 గంటలకు వీటీ అగ్రహారం వై జంక్షన్ నుండి జెడ్పీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ, 12 గంటలకు జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా, తాలూకా యూనిట్ కార్యవర్గంతో మరియు జేఏసీ మిత్ర సంఘాల కార్యవర్గంతో సమావేశం అనంతరం సన్మాన కార్యక్రమం జరుగుతుంది. కావున పై కార్యక్రమంకు జిల్లాలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లు, యూనిట్ కార్యవర్గ సభ్యులు మరియు రితిది మిత్ర సంఘాలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా జిల్లా అధ్యక్షులు టి.శ్రీధఫర్ బాబు , కార్యదర్శి సురేష్ సహా అధ్యక్షులు జీ.వి.ఆర్.ఎస్ కిషోర్ కోరారు.




## ఘనంగా బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకలు

విజయనగరం. జూలై 9, ప్రభాతవార్త: శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ (సత్తిబాబు) జన్మదిన వేడుకలను బుధవారంఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించి బొత్స సత్తిబాబు పేరు మీద పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం పేదవారికి చీరలు, ప్రసాదం పంపిణీ చేశారు. తదనంతరం విజయనగరంలోని డెఫ్ డంబ్ స్కూల్‌లో కేకు కట్ చేసి స్కూల్ పిల్లలందరికి బ్యాగ్స్ పంపిణీ చేసి, అందరికి మధ్యాహ్న భోజన ఏర్పాటు చేశారు. అనంతరం సిరిసహస్ర రైసింజ్ ప్యాలస్ నందు ప్రదీప్ నాయుడు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) కేకు కటింగ్ చేసి, సుమారు 100 మంది నిరుపేదలకు కిరాణా సామాగ్రిని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రంలో దుష్టపాలన: ధర్మాన కృష్ణదాస్

ఆమదలవలస,జూలై 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో దుష్ట పరిపాలన సాగుతుందని రైతులు కనీస మద్దతు ధర లేక అల్లాడిపోతున్నారని చేసిన అప్పులు కట్టలేక పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక విలవిలలాడిపోతుంటే వారిని పరామర్శించేందుకు వారి స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రతిపక్షనేతగా జగన్మోహన్ రెడ్డి వెళుతుంటే ఎన్నో ఆంక్షలు విధించి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతున్నారని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చింతాడ రవికుమార్ అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పార్టీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంత మంది ఎన్ని విధాలుగా వ్యతిరేకించిన ఆగే సింహం జగన్మోహన్ రెడ్డి కాదు అని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏడాది గడిచిన అమలు చేయలేదని బాబు ఇచ్చే షూరిటీ మోసం గ్యారంటీ అనేది తిరిగి పునరావృతం అయిందని గుర్తు చేశారు.2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు కమిటీలు తో కాలయాపన చేసి రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కారన్నారు. చింతాడ రవికుమార్ నియోజకవర్గ ఇంచార్జ్ కాకుండా రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అని పార్టీ నేతలు స్పష్టం చేశారు. బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎన్ని రామచంద్రరావు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లీ అప్పలనాయుడు,పొందూరు సరుబుజ్జిలి ఆముదాలవలస బూర్జ మండల పార్టీ ప్రతినిధులు మండల అధ్యక్షులు జడ్పిటిసిలు బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## చెక్కుబౌన్స్ కేసులో ఒకరికి జైలు

గజపతినగరం, జూలై 9. ప్రభాతవార్త: చెక్ బౌన్స్ కేసుకు సంబంధించి ఒకరికి ఏడాది జైలు, 6,70,000 జరిమానా విధించినట్లు స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం పురిటిపెంట గ్రామానికి చెందిన కాపారపు శ్రీనివాస్, తనకు బకాయి పడ్డ బడేవలస గ్రామానికి చెందిన మీసాల బంగారు నాయుడుపై కోర్టులో కేసు వేశాడు. బంగారునాయుడు ఇచ్చిన చెక్కు లావాదేవీలు ద్వారా నగదు సకాలంలో శ్రీనివాసరావుకు అందకపోవడంతో చెక్ బౌన్స్ కింద స్థానిక మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ ఏడాది జైలు శిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారు.

10-7P□g7exHMNWJQE.qxd:10-7P□g7exHMNWJQE.qxd 1/1/02 6:53 AM Page 1



# కీలక పోస్టుల భర్తీకి చర్యలు

## ఎంవిఐ పాసింగ్ పెరేడ్‌లో రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్




బుధవారం ఎంవిఐల గౌరవ వందనం స్వీకరిస్తున్న రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికిరవాణా శాఖలో పలు కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బుధవారం రాజా బహదూర్ వెంకటరామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసిన 96 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ ఔట్ పరేడ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంవిఐల గౌరవ వందనం స్వీకరించి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏవీఎంబలకు ఆవార్డులు ప్రదానం చేశారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎంవీఐలకు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక ప్రజా యుత కార్యక్రమాలు తెచ్చిందని దాంతో తెలంగాణ రవాణా శాఖ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. పోలీస్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ తీసుకున్న పిఎంవీఐలు రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మీ శక్తి ఉపయోగించాలని యాక్సిడెంట్‌లో డెత్ రేట్ తగ్గించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘన చేస్తున్న వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తూ కఠినంగా వ్యవహరించాలని సూచించారు.రవాణా శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్( ఏఐ) తీసుకొచ్చి వెహికిల్ ఫిట్‌నెస్ చేస్తున్నామన్నారు. మీరంతా రవాణా శాఖలోకి రావడంతో ఈ డిపార్ట్ మెంట్ మరింత పటిష్టమైందన్నారు.దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడితే క్యాష్ లెస్ ట్రీట్మెంట్ విధానం కేంద్రం తీసుకొచ్చిందని, రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకో వాలని ఇప్పటికే విధుల్లో ఉన్న 300కి పైగా సిబ్బందికి 2నెలలచొప్పున శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.హైదరాబాద్‌లో ఈవీ, సిఎన్జీ ఎల్పీజ్ వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.దేశంలో రవాణాశాఖలో నియామకం అవుతున్నవారందరికీ మీరు రోల్ మోడల్‌గా ఉండాలని,జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకుని మీ తల్లితండ్రులతో పాటు మీ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# మూతపడిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణకు సహకరించండి

## కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామికి విజ్ఞప్తి చేసిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త :**తెలంగాణాలో మూతపడిన రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల పునరుద్ధరణకు చొరవ చూపాలని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్‌డి కుమార స్వామికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణకు కేంద్ర మంత్రి హెచ్ డి కుమార స్వామి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు సిసిఐ, ఎస్ఐఐఎల్ పై కేంద్రమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి,ఉపాధి కల్పన రంగాలను బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణకు నోచుకున్నట్లుగానే సిసిఐ,ఎస్ఐఐఎల్‌ల పునరుద్ధరణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి ఈ సందర్భంగా ఆయనకు వివరించారు.సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ అవసరాన్ని, ప్రాధాన్యతను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి తెలిపారు.గతంలో పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పునరుద్ధరణను రూ. 5000 కోట్లతో చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆదిలాబాద్ లోని సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) మూతపడడానికి దారితీసిన పరిస్థితులను,ఈ పరిశ్రమల పునరుద్ధరణతో యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. వెనుకబడిన, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ పరిశ్రమల పునరుద్ధరణతో ప్రాంతీయాభివృద్ధిలో సమతుల్యత సాధ్యమై రాష్ట్రం,దేశం ప్రగతిబాటలో పయనిస్తాయని కేంద్రమంత్రికి వివరించారు.ఆర్థిక, సామాజిక పురోగతికి దన్నుగా నిలిచే ఈ పరిశ్రమలను పునరుద్ధరించాల్సిందిగా కోరారు.సమగ్ర వివరాలతో కూడిన లేఖను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి అందించారు.ఈ నెలాఖరులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చి, తెలంగాణలో నెలకొని వున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరుతో పాటు, సంబంధిత పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు చేపట్టే దిశగా సమీక్షను నిర్వహిస్తానని కేంద్రమంత్రి మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు చేయపోతే యుద్ధమే: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్,జులై 9,ప్రభాతవార్త:** స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో జారీ చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే రాష్ట్రంలోని బిసిలంతా కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేస్తామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాజారామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 (4), ఆర్టికల్ 16 (4) ప్రకారం ఏ వర్గాలకైతే సరైన ప్రాతినిధ్యం లేదని భావిస్తే.. కుల గణన లెక్కల ఆధారంగా వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన ద్వారా 63 రిజర్వేషన్లు ఇచ్చి, బీసీలకు లక్షకుపైగా ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అధికారం తమ చేతుల్లో ఉన్న.. కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. బీసీలను మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లితే మండల్-2 ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీసీ హిందూ ఆజాది జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరులు, బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు వాసుకే యాదవ్, గొర్ల కాపరుల సంక్షేమ సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండెబోయిన అయోధ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుడు అంజి యాదవ్, శ్రీరామ్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** కార్పోరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రారంభించిన సివిల్స్ అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు.ఈమేరకు హైదరాబాద్‌లో బుధవారం ఒక ప్రకటనలో ఈ పథకం ద్వారా రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమ్స్‌లో పాసై మెయిన్స్‌కు హాజరవుతున్న అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణకు గడువు ఈనెల 7వ తేదీతో ముగిసిపోయిందని, అయితే అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకుదాన్ని ఈ నెల 12వ తేదీ వరకుపెంచుతూనిర్ణయంతీసుకున్నట్లు వెల్లడించారు.




బుధవారం చలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో గుజ్జ కృష్ణ, దుర్గానరేశ్ తదితరులు

# 23, 24 తేదీలలో 'చలో ఢిల్లీ' : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 9 ప్రభాతవార్త:** దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 'చలో ఢిల్లీ' పేరిట ఓబిసి జాతీయస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ సదస్సులకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి బిసిలు పాల్గొంటారని చెప్పారు. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బోను దుర్గానరేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన చలో ఢిల్లీకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బిసిలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి పథకం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కవిత హైందవి, జోషి, రవియాదవ్, పగిళ్ళ సతీష్, జిల్లపల్లి అంజీ, రాందేవ్, నిఖిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐ రామకృష్ణపై దాడిని ఖండించిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త :**కోర్ట్ ఆదేశాల మేరకు విధి నిర్వహణలో భాగంగా ఫీల్డ్ ఎంక్వయిరీకి వెళ్ళిన గద్వాల మండలం,జోగులాంబ గద్వాల జిల్లా రెవిన్యూఇన్స్పెక్టర్ రామకృష్ణపై జరిగిన దాడిని తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్రకమిటి తీవ్రంగా ఖండిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి బిక్షం ఒక ప్రకటనలో తెలిపారు.క్షేత్ర స్థాయిలో సిబ్బంది లేకున్న అనేక కష్ట నష్టాలకు ఓర్చి విధులు నిర్వహిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లపై దాడులు దురదృష్టకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. నిబద్ధత, అంకిత భావంతో పనిచేస్తున్న రెవిన్యూ కుటుంబసభ్యులకు రాష్ట్రకమిటి అన్ని వేళలలో, అన్నిరకాలుగా అండగా ఉంటుందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు వేగవంతానికి కీలక నిర్ణయం

## ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా గ్రూప్-1 అధికారులు

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలును వేగవంతం చేయడానికి కీలక చర్యలు తీసుకుంటోంది. జిల్లాల హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లుగా గ్రూప్1 అధికారులను (డిప్యూటీ కలెక్టర్లు) నియమిస్తోంది. ఇప్పటివరకు 3.71 లక్షల ఇళ్లు మంజూరు కాగా 40 శాతం లోపే గ్రౌండింగ్ అయ్యాయి. సిబ్బంది కొరత, నిధుల జాప్యం, నిర్మాణ సామగ్రి ధరలు, లబ్ధిదారుల ఎంపికలో అస్పష్టత వంటివి జాప్యానికి కారణాలుగా అధికారులు భావిస్తున్నారు. ఈ సవాళ్లను అధిగమించి పథకాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా గ్రూప్ 1 అధికారులను పీడీలుగా నియమిస్తోంది. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, నిజామాబాద్, గద్వాల, మహబూబాబాద్, కరీంనగర్ జిల్లాలకు కొత్తపీడీలను నియమించారు. వీరంతా రెవెన్యూశాఖలో డిప్యూటీ కలెక్టర్ల స్థాయి అధికారులు. వీరిని డిప్యుటేషన్‌పై గృహనిర్మాణ శాఖకు బదిలీ చేశారు.సాధారణంగా హౌసింగ్ పీడీలుగా ఎస్ఈ (సూపర్ఇంటెండెంట్ ఇంజనీర్) స్థాయి అధికారులు ఉంటారు. ప్రస్తుతం పలు జిల్లాల్లో డీఈఈ (డివిజనల్ ఇంజనీర్), ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)లు పీడీలుగా కొనసాగుతున్నారు. అయితే, వీరి పర్యవేక్షణలో పథకం అమలు అనుకున్నంత వేగాన్ని అందుకోలేకపోవడంతో పలు జిల్లాల్లో పథకం నత్తనడకన సాగుతోంది. ఈ నేపథ్యంలో పథకం అమలులో వేగం పెంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తాజాగా,సూర్యాపేట, సిరిసిల్ల, వనపర్తి జిల్లాలకు హౌసింగ్‌శాఖలోని సీనియర్ అధికారులను పీడీలుగా నియమించారు. ఈ నియామకాలు పథకం అమలులో జాప్యాన్నితగ్గించి, వేగాన్ని పెంచుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. హౌసింగ్ శాఖలో సిబ్బందికొరత పథకం అమలులో ఒక ముఖ్యమైన అడ్డంకిగామారింది. ఈ సమస్యను అధిగమించడానికి, ప్రభుత్వం మండలానికి ఒక్కో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) చొప్పున పొరుగుసేవల పద్ధతిలో 712మందిని నియమించాలని భావించింది. వీరితో పాటు, డీఈఈలు (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు), వర్క్ ఇన్స్పెక్టర్ల నియామకాలను కూడా చేపట్టనున్నట్లు ప్రకటించింది. అయితే, ఇప్పటివరకు కేవలం 315మందిని మాత్రమే నియమించారు.

# విద్యార్థులకు మోడీ కిట్స్ ఇస్తా

## సైకిళ్లు పంపిణి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



బుధవారం కరీంనగర్‌లో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణి చేస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పదవతరగతి చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. మొదట కరీంనగర్‌టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి,ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మా లో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని అన్నారు.వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని జిల్లా కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా. నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లి దండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పని చేస్తూ మీఅందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమ శిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మా గాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే.ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు.మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728!!కోట్లు మాత్రమే కేటాయిస్తే. ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28వేల 650 కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8!!లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది.మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్షల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్‌ను అందిస్తామని అన్నారు.

# నియోజక వర్గాల్లో పంచాయితీలు సహజం

## మంత్రి వివేక్ వెంకట స్వామి



బుధవారం గాంధీభవన్‌లో వినతులు స్వీకరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త :**బిఆర్ఎస్‌లో కెటిఆర్, కవితకు మధ్యనే పంచాయితీ ఉన్నప్పుడు నియోజవర్గాల్లో పంచాయితీ సహజం అని అన్నారు మంత్రి వివేక్. అందర్నీ కలుపుకుపోయి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి..సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కొన్ని లైవ్ లోనే పరిష్కరించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి గత బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు. గత10 ఏండ్లు మంత్రులతో ప్రజలు మాట్లాడే అవకాశం లేదని అన్నారు మంత్రి వివేక్. కానీ తమ ప్రభుత్వంలో ర్జాగా మంత్రులను కలిసే అవకాశం ఉందని చెప్పారు. బీఆరెస్ హయాంలో పోలీసుల పహారా ఉండేదని.. కానీ తమ ప్రభుత్వంలో ఇప్పటి వరకు ఎవ్వరిపైనా కేసులు కూడా పెట్టలేదని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ధర్నా చౌక్ ఎత్తివేసిందని కానీ తమ ప్రభుత్వం ధర్నాలకు అవకాశం ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పాలన అందిస్తుందని అన్నారు.పాశమైలారం ఘటన జరిగిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారని.. కానీ గతంలో కొండ గట్టు ఘటన జరిగితే కేసీఆర్ పోయిన పాపాన పోలేదని విమర్శించారు. పాశమైలారం ఘటన వద్దకు సీఎం వెళ్లినా కూడాసీఎం వెళ్ళలేదని కేటీఆర్ ట్వీట్ చేయడంపై మంత్రి మండిపడ్డారు.పిసిసి చీఫ్ మహేష్ కుమార్ ఇన్షియేటివ్ తో మంత్రులతో ముఖాముఖీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే మంత్రితో ముఖాముఖి కార్యక్రమం అన్నారు.మంత్రులు, ఎమ్మెల్యేలు జనంలో ఉండాలని సీఎంఆదేశించారని చెప్పారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యేలే సుప్రీం అని అన్నారు మంత్రి వివేక్. ఇన్నాళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టత ఇచ్చారని తెలిపారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జాయిన్ అయ్యి పార్టీ కోసం పనిచేసిన వారికి కూడా కొంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారని అన్నారు. పీసీసీ పదవులు.. పార్టీ పదవుల గురించి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పరిశీలిస్తున్నారని తెలిపారు. పాత, కొత్త విబేధాలు లేవనీఅందరినీ కలుపుకుని ముం దుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.గురువారం కేబినెట్ లో యాక్షన్ టేకెన్ రిపోర్ట్ గురించే చర్చ ఉంటుందని తెలిపారు మంత్రి వివేక్. గత కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలు అమలు అవుతున్నాయెూ లేదో డిస్కషన్ ఉంటుందని అన్నారు. గిగ్ వర్కర్ల చట్టం గురించి ప్రిపరేషన్స్ నడుస్తున్నాయని.. గిగ్ వర్కర్స్ హక్కుల కోసం చర్యలు తీసుకుంటామని సీఎం సలహా మేరకు అసెంబ్లీలో పెట్టే అవకాశం ఉందని తెలిపారు.

సిగాచి 43 మంది చనిపోయిన ఘటనలో ఎంక్వైరీ చేయాల్సి ఉందని తెలిపారు. డిసెంబర్ లో ఇన్ స్పెక్టర్ రిపోర్టు ఇచ్చారు అందులో అన్నీ మెన్షన్ చేశారని చెప్పారు. కంపెనీ సూచనలు పాటించి ఉంటే ఇంత పెద్ద ప్రమాదం జరిగి ఉండేది కాదని తెలిపారు.మేనేజ్‌మెంట్స్, ఫెడరేషన్స్ తో25 న మీటింగ్ ఉందని భవిష్యత్తులో ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఏంచేయాలో అక్కడ నిర్ణయం తీసుకుంటామన్నారు.

# సమ్మెతో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

## సింగరేణికి రూ.76 కోట్ల నష్టం!

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ పిలుపు మేరకు సింగరేణిలో ఒక రోజు టోకెన్ సమ్మెలో కార్మికుల పాల్గొన్నారు. దీంతో బుధవారం సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్ పడింది. ఫలితంగా సంస్థకు పెను భారంగా పరిణమించింది.ఒక్కరోజు సమ్మెతో 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దాదాపు 76 కోట్ల రూపాయల విలువైన బొగ్గు ఉత్పత్తికి నష్టంతో పాటు, సమ్మెలో పాల్గొనే కార్మికులకు కూడా వేతన రూపంలో కొంత నష్టం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ విధంగా కార్మికులు దాదాపు 13 కోట్లు నష్టపోవాల్సి వస్తుందని అంచనా. ఎట్టి పరిస్థితుల్లో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనకుండా సహకరించి ఉత్పత్తికి అవాంతాలు కలుగకుండా చూడాలని సింగరేణి యాజమాన్యం విజ్ఞప్తి చేసినా వాటిని కార్మికులు ఖాతరు చేయలేదు. ఈ సమ్మెకు ముందునే కార్మిక సంఘాలన్నీ సింగరేణిలో సమావేశం నిర్వహించారు. ఒక్కరోజు సమ్మె విజయవంతం కోసం కార్మిక సంఘాలన్నీ గేట్ మీటింగ్ నిర్వహించాయి. విస్తృతంగా ప్రచారం చేశాయి. తొలుత మార్చి 20న సమ్మె చేయాలని అనుకున్నా భారత్, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమ్మె వాయిదా పడింది. కాగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఐదు జాతీయ సంఘాల్లో నాలుగు సమ్మెకు మద్దతు తెలిపాయి. బీజేపీ అనుబంధ సంఘం మాత్రం సమ్మెకు దూరంగా ఉంది. విప్లవ కార్మిక సంఘాలు సైతం సింగరేణి సమ్మెకు మద్దతు ప్రకటించాయి. కార్మికుల హక్కులు రక్షించుకోవాలంటే సమ్మెలో కచ్చితంగా పాల్గొనాలని కార్మిక సంఘాలు ముందుగానే నిర్ణయించి, ఈ సమ్మెను విజయవంతం చేశాయి.

# కల్తీకల్లు బాధితులకు మెరుగైన వైద్యం

## మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్,జులై 9, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి కల్తీకల్లు ఘటనలో మృతుల సంఖ్య పెరుగుతోంది. బాధితులలో నిన్న ఒకరు మృతి చెందగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మరణించారు. ఈ ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు. నిమ్స్ డాక్టర్లతో ఫోన్‌లో మాట్లాడి బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.బాధితులందరికీ మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. కాగా మంగళవారం కల్లు కాంపౌండ్ లో కల్లు తాగిన వారిలో 19 మంది అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే.

# విత్తనోత్పత్తితో నష్టపోయిన రైతులకు రూ.4 కోట్లు చెల్లింపు

## రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తనోత్పత్తి చేసి నష్టపోయిన 671మంది రైతులకు నష్టపరిహారం కింద 4కోట్ల రూపాయలు ఇప్పించడం జరిగిందని రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి తెలిపారు.బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో పర్యటించి రైతు సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని ములుగులో మొక్క జొన్న విత్తనోత్పత్తిలో జరిగిన మోసాలు తమ దృష్టికి వచ్చాయని చెప్పారు. మల్టీనేనల్ కంపెనీలు రైతులతో ఒప్పందం చేసుకొని విత్తనోత్పత్తి చేస్తున్నాయని తద్వారా పలువురు రైతులు నష్టపోయారన్నారు. దీంతో విత్తన కంపెనీల నుండి రైతులకు పరిహారం ఇప్పించామని చెప్పారు. ఇలా ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేదని తామే మొదటి సారిగా నష్టపరిహారం ఇప్పించామని వెల్లడించారు. కాగా ఏడాదిన్నర కాలంలోనే ప్రభుత్వం రూ.లక్ష 4వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. రైతు కమిషన్ రైతులకు భరోసాగా పనిచేస్తోందని వివరించారు. తాము మళ్లీ ఆదర్శ రైతును ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు. మోడీ సర్కార్ విత్తన చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

# కూలీల నుండి వ్యాపారులుగా..




పద్మజ ఆదాయం నెలకు రూ.40 వేలు. ప్రభావతి రూ.30వేలకు పైనే సంపాదిస్తారు. వీళ్ల మాదిరిగానే ఆ చుట్టుపక్కల గ్రామాల్లో వందల మంది మహిళల ఆదాయం ఇప్పుడు రూ.20-40 వేల మధ్య ఉంటోంది. అలాగని వాళ్లేమీ ఉద్యోగాలు చేయలేదు. పని చేస్తున్నది వ్యవసాయ రంగంలో ఈ మార్పు ఎలా సాధ్యమైందంటే...

వ్యవసాయ కూలీల్లో ఎక్కువ మంది మహిళలే వారి ఆదాయాలు మాత్రం దేశంలో అరకొరగా ఉంటాయి. మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా కర్మడ్ పరిధిలోని మహిళలూ మినహాయింపు కాదు. కానీ ఇప్పుడు వాళ్లు రోజుకు రూ.700 నుంచి రూ.1500 వరకూ సంపాదిస్తు న్నారు. సావిత్రీబాయి పూలే పౌండేషన్, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్)ల చొరవతో వీరి జీవితాల్లో విప్లవాత్మక మార్పు వచ్చింది. ఈ రెండు సంస్థలూ కలిసి 2020లో రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎపిఒ) ఏర్పాటు దిశగా అడుగులు వేశాయి. దీనికోసం 'వి'ఫర్ విమెన్ ఎంపవర్‌మెంట్ సంస్థను ఏర్పాటు చేశాయి. ఈ సంస్థ డైరెక్టర్ల బోర్డులోని ఏ మహిళల సంస్థ పరిధిలో మూడు వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నాయి. శంభాజీనగర్‌కు 30 కి.మీ. దూరంలో ఉండే కర్మడ్ పరిసర గ్రామాలకు చెందిన 3,500 మందికి పైగా మహిళలకు ఇక్కడ ఉపాధి లభిస్తోంది ఉల్లి, వెల్లులి, అల్లం, టొమాటో, మొక్కజొన్నల్ని ఇక్కడ ప్రాసెస్ చేస్తారు హోటళ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు ఉత్పత్తులను అందిస్తున్నారు. రుణాలు అందించడంతో పాటు యూనిట్ల అవకాశాలను ఏర్పాటు చేయడం, సాంకేతికత, మార్కెట్ చూపుతోంది నాబార్డ్, మొక్కజొన్నను ప్రాసెస్ చేస్తే ఆరు రకాల ఉత్పత్తులు వస్తాయి పౌల్ట్రీ ఆహారం, నూనె, పిండి.. లాంటి ఉప ఉత్పత్తుల్ని వేర్వేరు కంపెనీలకు అమ్ముతారు.

**రూ. 74 కోట్ల టర్నోవర్...**

మహారాష్ట్రలో ఉల్లి, టొమాటో రైతులు ఎక్కువ. ఒకప్పుడు గిట్టుబాటు ధర లభించక వీళ్లంతా ఇబ్బంది పడేవారుప. ఈళ్ల నుంచి పంటలను కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయించడానికి 'వి ఫర్ విమెన్' ప్రాధాన్యత ఇస్తోంది. ఈ సంస్థ 2024-2025లో రూ. 74 కోట్ల టర్నోవర్ సాధించింది. వీరికి మొక్క జొన్న ఉల్లిపాయల ప్రాసెసింగ్ నుంచే అధిక ఆదాయం వస్తోంది. రోజుకు సగటున 3 టన్నుల మొక్కజొన్నను ప్రాసెస్ చేస్తారు. ఈ పరిశ్రమలో పనిచేసే పద్మజ మేదపాటక్ మాట్లాడుతూ. గతంలో వ్యవసాయ కూలీగా వెళ్లినప్పుడు రోజుకు రూ.300 వచ్చేవి. కాన్నీ ఇప్పుడు రోజుకు రూ.1000- 1500 దాకా వస్తున్నాయి. దీంతో జీవితం మారి పోయింది' అని చెబుతారు. సంపాదన పెరిగాక మహిళలు కుటుంబం అప్పులు తీర్చేయడమే కాదు, పొదుపు. దిశగానూ అడుగులు వేస్తున్నారు.


# గురువులకు అభివందనాలు



మన సనాతన ధర్మంలో గురువుకు చాలా పెద్దపీట వేశారు మన పెద్దలు. 'తల్లి, తండ్రి,' 'గురువు, దైవం' అంటే తల్లి, తండ్రి తర్వాత గురువుకు ప్రాధాన్యతనిస్తున్నాం. గురువే జగత్ మూలం. అందుకే ఆలయం లేని గ్రామం గురువులేని జ్ఞాన సమపార్జన నిష్ప్రయోజనమని గురువు పాత్రను గొప్పగా నిర్వహిం చాయి పురాణాలు. ప్రతి మనిషిలోను జ్ఞానం ఉంటుంది, సత్ప్రవర్తన ఉంటుంది, మంచి ఉంటుంది. వాటిని బయటకు తీసి జ్ఞానాన్ని బోధించి ఋజువర్తన నేర్పించి మంచి మార్గంలో నడిపించే దైవమే గురువు. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జీవితాన్ని ఇస్తారు. ప్రాచీన కాలం నుంచి గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. సంప్రదాయాలు, కాలం మారుతున్న నేటి తరుణంలో గాడి తప్పుతున్న సమాజాన్ని సన్మార్గంలో పెట్టడంలో గురువులు పాత్ర ఎంతో కీలకమైంది. 'గురువు' అంటే జ్ఞానాన్ని బోధించేవాడని అర్థం. గురువులో 'గు' శబ్దం అంధకారానికి చిహ్నం. 'రు' అంటే అంధకారాన్ని తొలగించే



కాంతి అని అర్థం. అజ్ఞానమనే చీకటిని పారద్రోలి స్వయం ప్రకాశమగు పరబ్రహ్మను తెలియజేసే శక్తి గురువు. వ్యక్తులు, సమాజం దారి తప్పినప్పుడు దానిని సన్మార్గంలో పెట్టే అంకుశం ఆచార్యుడు. అందుకే "ఆచార్యదేవోభవ" అంటూ గురువుని దైవంతో సమానంగా పూజిస్తుంది మన భారతీయ సంస్కృతి. తల్లిదండ్రులు జన్మని ఇస్తారు, సహోదరులు ప్రేమను పంచుతారు, స్నేహితులు ఆప్యాయతను అందిస్తారు, పరిచయం ఉన్న ప్రతి ఒక్కరితో ఇలా ఏదో ఒక అనుబంధాన్ని కలిగి ఉంటాం. వారందరితో అనుబంధం మనం జీవించి ఉన్నంతవరకే ఉంటుంది. కానీ గురువు సకల జ్ఞానాన్ని మనకు అందిస్తారు. గురువుతో ఉన్న సంబంధం అద్భుతమైనది, ఆధ్యాత్మిక మైనది, వెలకట్టలేనిది. అందుకే మనకి మార్గదర్శకంగా నిలిచిన వారిని గురు స్థానంలో ఉంచుదాం. ఈ గురు పూర్ణిమ ఇప్పుడు వచ్చినటువంటిది కాదు. ద్వాపరం చివరలో వ్యాసుల వారి జయంతిని గురుపూర్ణిమగా చెప్పుకొంటాం. ప్రధానంగా గురుపూర్ణిమని వ్యాసుల వారి జయంతి అని చెప్పుకోవడానికి కారణమేమిటంటే ఆ కాలం నుండి మన భారతదేశంలో ఉన్నటువంటి భారతీయ తత్వంలో అప్పుడు ఉన్నటు వంటి హైందవ సంప్రదాయమే ఉంది కనుక అక్కడ ఈ సంప్ర దాయం కొనసాగాలంటే గురుతత్వం ఉండాలి. ఇది ఏ గురుతత్వం వల్ల వచ్చింది అంటే ఆయన విభజించినటువంటి వేదాల వల్ల, ఆయన రచించినటువంటి పురాణాల వల్ల, ఉప పురాణాల వల్లభారతం వల్ల, మన సంస్కృతి మిగిలింది. ఆయన గురుతుల్యంగా ఉన్నారు కాబట్టి ఆ గురుతుల్యమైనటువంటి వారి యొక్క జన్మదినం ఆషాడ పౌర్ణమి కనుక ఆ రోజు నుండి గురుపూర్ణిమి ఆషాడ పౌర్ణమిగా గురుపౌర్ణమిగా జరుపుకుంటున్నాము. 2025వ సంవత్సరం గురు పౌర్ణమి ఆషాడమాసం శుక్లపక్షం జూలై 10న గురువారం రోజున వచ్చింది. ఈ గురు పౌర్ణమి రోజు ప్రతి ఒక్కరూ తమ గురువుల్ని భక్తిశ్రద్ధలతో గౌరవించి పూజిస్తారు. ఎవరైతే విద్యను అందిస్తారో లేదా ఎవరైతే గురు స్థానంలో ఉంటారో వాళ్ళని పూజించడం కావచ్చు, వాళ్ళని గౌరవించడం కావచ్చు ఇదొక సంప్రదాయకంగా మన పూర్వీకుల నుంచి వచ్చినటువంటిదిగా భావించి ఈరోజు మన గురువుల్ని సత్కరించి గౌరవించుకుంటాం. ఇలా సమస్త గురువుల్ని ఈ రోజున ఆరాధిస్తే మంచి శుభాలు కలుగుతాయని భక్తుల, శిష్యుల నమ్మకం."గురువే సర్వలోకానాం" అంటే లోకాన్నంతటిని శాసించేవాడు, లోకాన్నంతటినీ సన్మార్గంలో పెట్టేవాడు గురువే. కనక ఆ గురువును ఆరాధిస్తే మనకి సద్బుద్ధి కలిగి మంచి శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఇలా గురువుల పరంపర కొనసాగుతుండగా ఈ కలియుగంలో ఇప్పుడు గురువులు జ్ఞానాన్ని అందిస్తున్నారు కావున గురువుల్ని ఆశ్రయిస్తే



శుభాలు కలుగుతాయి. భక్తులు శ్రద్ధా భక్తులతో గురువును ఆశ్రయిస్తే తప్పకుండా గురువు యొక్క అనుగ్రహం కలిగి అనేక శుభాలు కలుగుతాయి. ప్రపంచంలో ఉన్న మానవులకు రెండు రకాల కోరికలు ఉంటాయి. అవి 'భౌతికం, ఆధ్యాత్మికం'. ఎక్కువ మంది భౌతికమైన కోరికల్ని కోరుతారు. మంచి విద్య, మంచి ఉద్యోగం, మంచి జీవితం లాంటివి. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు మంచి సంస్కారాన్ని ఇస్తే విద్య నేర్పే గురువులు ఆ సంస్కారానికి మెరుగులు పెట్టి మన భవిష్యత్తుకి పునాదులు వేస్తారు. ప్రపంచంలో ఏ గొప్ప స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా వారికి బలమైన పునాదులు వేసింది వారి గురువులే. వారు చేసేదల్లా ఆ పునాదులపై కష్టపడి శ్రమించి ఆ పునాదులపై అంతస్తులు వేసుకుంటూ ముందుకు సాగడమే. లౌకికమైన విద్య ఉదర పోషణకు, ఆధ్యాత్మిక విద్య మరు జన్మ లేకుండా చేసేందుకు ఉపయోగపడుతుంది. "విద్యా దధాతి వినయం/ వినయా ధ్యాతి మాత్రతం/ పాత్రత్వ ధన మాప్నోతి/ ధనాతే ధర్మంతతా సుఖం/" .అంటే విద్య వినయాన్ని ఇస్తుంది. వినయం యోగ్యతను ప్రసాదిస్తుంది. యోగ్యతతో ధనప్రాప్తి కలుగుతుంది. ధనంతో ధర్మం, ధర్మంతో సుఖం కలుగుతాయి. దాంతో ఈ జగత్ సుభిక్షంగా ఉంటుంది. అందుకే తరాలు మారినా, యుగాలు మారినా గురు స్థానం ఎప్పుడూ గురు స్థానమే. ఆది గురువు వ్యాసుడు, దత్తాత్రేయ. సద్గురువు షిరిడి సాయి, రఘువేంద్ర మొదలు మనకు పాఠం చెప్పిన ప్రతి ఒక్క గురువు అందరూ పూజ్యనీయులే. గురువులందరికి శతకోటి వందనాలు, జేజేలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# కొత్త అందాలతో మ్యాటీలు

ఫ్యాషన్ ఫ్యాషన్







కాలేజీకీ స్టైలిష్‌గా, ఆఫీసుకి సింపుల్‌గా, హుందాగా వెళ్లే అమ్మాయిలు.. ట్రెడిషనల్ లుక్‌ని ఏం ఇష్టపడతారు? అంటూ పెదవి విరిచే రోజులు కావివి. పెళ్లి, పండుగ.. ఇలా శుభ సందర్భం ఏదైనా పట్టు చీరలు కట్టేస్తున్నారు. అలనాటి నగల డిజైన్లను ఎంచుకొని ధరించడంలోనూ ముందుంటున్నారు. అలా వీరి మనసు ఇప్పుడు మ్యాటీలపైకి మళ్లింది. చెవులకు చెంపసరాలు ఉన్నా సరే! ముఖానికి మ్యాటీలు తెచ్చే మెరుపు అంతా ఇంతా కాదు. అందుకే ఒకప్పుడు పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలకు చేయించాల్సిన నగల్లో ఇవి ముందుండేవి. అయితే, కాలచక్రంలో కొన్నేళ్లపాటు కనుమరుగై మళ్లీ ఇప్పుడు కొత్త అందాలను అద్దుకుని వచ్చేశాయి. అయితే సాదాసీదాగా కాకుండా పసిడి చెక్కుళ్లు, ముత్యాలు, పచ్చలు, టెంపుల్ డిజైన్లతో అదరగొట్టేస్తున్నాయి. మరి ఆ డిజైన్లను మీరూ ఒకసారి చూస్తారా?











# డెలివరీ తర్వాతే ఎందుకు ?



జుట్టు రాలడం. ఎక్కువమంది అమ్మాయిల్లో తరచుగా కనిపించే సమస్య అయితే, ప్రసవం తర్వాత కాస్త ఎక్కువగా కనిపిస్తుంది. అలా ఊడిపోవడాన్ని పూర్తిగా ఆపలేకపోవచ్చు కానీ, కొన్ని చిట్కాలు పాటించడం వల్ల తీవ్రతను కొంతవరకు తగ్గించండి. ప్రసవనంతరం హార్మోన్ల అసమతుల్యత, మానసిక ఒత్తిడి కారణంగా మహిళల్లో ఎక్కువగా జుట్టు రాలిపోతుంది. మొదట్లో ఈ సమస్య ఎక్కువగా కనిపించినా, మెల్లగా తగ్గుతుంది. దీని కోసం ప్రొటీన్, ఐరన్, జింక్, ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. వీటితోపాటూ జీవనశైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలని బిగుతుగా ఉంటే పోనీటెయిల్ వేసుకోకుండా జుట్టును వదులుగా వదిలేయాలి. తలస్నానం చేసినప్పుడు కురులను గాలికి అదనిచ్చి, పెద్దపళ్లు ఉన్న దువ్వెనతో చిక్కు తీసుకోవాలి, ముఖ్యంగా విటమిన్ డి3, బి12 లోపం, థైరాయిడ్ వంటి సమస్యలను చెక్ చేసుకుంటే మేలు గర్భధారణ సమయంలో థైరాయిడ్ కొందరిలో వచ్చినా జుట్టు ఎక్కువగా రాలుతుంది. దీనితోపాటు ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగ, మెడిటేషన్, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్‌లు వంటివి.

# వ్యథ: బాధలు చెప్పకుంటే తీరవు



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: బాధలు చెప్పుకుంటే తీరవు నా భర్త నాకు, నా పిల్లలకు నరకం చూపిస్తున్నారు. ఆయన వ్యసనాలు మాకు శాపంగా పరిణమిస్తోంది. ఏరి కోరి ఎంచుకున్న భర్తతో వేగలేకపోతున్నాను. బిడ్డల కోసం ఆత్మహత్య చేసుకోలేక పోతున్నాను. నా చదువు, జ్ఞానం తెలివితేటలు బూడిదలో పోసిన పన్నీరులా అయ్యాయి. క్షణం, క్షణం ఒక యుగంలా బ్రతుకు సాగిస్తున్నాను. ఆఫీసులో సక్రమంగా పనిచేయలేక పోతున్నాను. ఎంటెక్ చదివి మల్టీనేషనల్ కంపెనీలో మంచి ఉద్యోగం చేస్తున్నాను. పదేళ్ళ క్రితం పలు మ్యారేజిబ్యూరోల ద్వారా అన్వేషించి మంచి ఉద్యోగం చేస్తున్న వ్యక్తిని ఎంచుకుని పెళ్లి చేసుకున్నాను. ఆయన కూడ ఎంటెక్ చదివి ఒక మల్టీనేషనల్ కంపెనీలో మేనేజరుగా పని చేస్తున్నారు. నెలకు రెండు లక్షల జీతం సంపాదిస్తున్నారు. నాకు ఒకటిన్నర లక్షరూపాయలు జీతం వస్తోంది. ఆయన హోదా, జీతానికి ఆకర్షితురాలిని అయ్యాను. ఇద్దరి జీతంతో విశాలమైన ఇల్లు, మంచి కారు సంపాదించుకుని దర్జాగా బ్రతకవచ్చని భావించాను. అయితే పెళ్ళయిన రెండు రోజులకే ఆయనకు తాగుడు అలవాటు ఉన్నట్టు తెలుసుకున్నాను. వారం తరువాత ఆయన తాగుడు అలవాటు గూర్చి చర్చించాను. అది ఆరోగ్యానికి, అన్యోన్యతకు మంచిదికాదని సున్నితంగా చెప్పాను. తన ఉద్యోగ బాధ్యతల్లో అప్పుడప్పుడు పార్టీలు ఇవ్వడం, పార్టీలో పాల్గొనడం తప్పదని చెప్పుకొచ్చారు. నలుగురితో కలసినపుడు కంపెనీకోసం కొద్దిగా అయినా తాగక తప్పడం లేదని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. అయితే క్రమంగా మానేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఆ వ్యవసనం క్రమంగా ఆయనను లొంగ దీసుకున్నది. ఇప్పుడు ఒళ్ళు తెలియకుండా తాగుతున్నారు. ఇంటికి వచ్చి నానా అల్లరిచేస్తున్నారు నా మీద, పిల్లల మీద చేయి చేసుకుంటున్నారు. బూతులు తిట్టి నానా భీవత్సం చేస్తున్నారు. ఈ స్థితిలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి.

- ఒక సోదరి, నెల్లూరు



జవాబు: అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. సుఖమయ దాంపత్య జీవితానికి డబ్బు, హోదాకంటే సఖ్యత, సాన్నిహిత్యం ముఖ్యం. మన సమాజంలో పెళ్లిళ్ల పట్ల దృక్పధం మారి పోతోంది. జీతాన్ని బట్టి అబ్బాయి, ఉద్యోగాన్ని బట్టి అమ్మాయిని ఎంచుకుంటున్నారు. డబ్బు, హోదానే సర్వస్వం అనుకుంటున్నారు. ఏమి చేసినా, ఎలా సంపాధించినా డబ్బు ఉంటే చాలనుకుంటున్నారు. వ్యక్తిత్వం ప్రవర్తన సంస్కారం, కుటుంబ నేపథ్యం గూర్చి ఎవరూ పట్టించు కోవడం లేదు. వ్యసనాలను నాగరిక లక్షణంగా భావించే స్థితికి చేరుకుంటున్నాము. పెళ్ళయిన తరువాత ప్రేమ, అన్యోన్యత, అనురాగం కోరుకుంటు న్నారు. దీనితో దంపతుల మధ్య సంఘర్షణలు తలెత్తుతు న్నాయి. కేసులు, విడాకులు, ఆత్మ హత్యలు శరణ్యంగా భావిస్తున్నారు. ఇలాంటి వారి కోసం మన పెద్దలు ఒక సామెత చెప్పారు. ముళ్ల కంపమీద ఆరబెట్టిన బట్టను నెమ్మదిగా తీసు కోవాలి. అంటారు. పెళ్లికి ముందే జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం. పెళ్లయిన తరువాత లోపాలు గుర్తిస్తే నెమ్మదిగా, సున్నితంగా పరిష్కరించు కోవడం మంచిది మీవారు పూర్తిగా వ్యసనానికి బానిస అయ్యారు. ఆయన హితోపదేశాలు వినరు, భయపెట్టినా లొంగరు. కాబట్టి ఏదో ఒక విధంగా ఆయనను డి-అడిక్షన్ కేంద్రంలో చేర్పించి చికిత్స చేయించండి. పరిస్థితిని బట్టి 15 రోజులు లేదా నెల అయినా అక్కడే ఉంచండి. తరువాత కూడ జాగ్రత్తలు తీసుకోండి. అంతే తప్ప నిత్యం బాధపడుతూ బ్రతకడం మంచిది కాదు.

# పెనం మీదే పూరీలు

పూరీలు గోధుమపిండితో చేస్తాం. నూనెలో వేయిస్తాం. కానీ బియ్యప్పిండితో.. పైగా నూనెలో దేవకుండానే పూరీలు తయారైతే ఎలా ఉంటుంది? ఇది అతిశయం కాదు, నిజంగానే చేయొచ్చు. రుచీ, ఆరోగ్యం కూడా. అందుకోసం.. బియ్యప్పిండి 2 కప్పులు, బంగాళదుంప ఒకటి, కొత్తిమీర తరుగు చారెడు, మెంతి ఆకుల పొడి, చిల్లీ ఫ్లేక్స్ చెంచా చొప్పున, ఉప్పు రుచికి తగినంత, నూనె నాలుగు చెంచాలు తీసుకోవాలి. ఎలా చేయాలంటే.. బంగాళదుంపను ఉడికించి, పొట్టు తీయాలి. అడుగుభాగం మందంగా ఉన్న పాత్రలో కప్పున్నర నీళ్లు పోసి సన్న సెగ మీద మరిగించాలి. అందులో చల్లీ ఫ్లేక్స్ ఉప్పు, మెంతి ఆకుల పొడి, బియ్యప్పిండి వేసి కలియబెట్టాలి. అన్నీ కలిశాక అర నిమిషం మూత పెట్టేసి ఉంచి, తర్వాత దించేయాలి. అందులో బంగాళదుంపను తురిమి మొత్తం కలిసిపోయేలా బాగా కలపాలి.



మెత్తటి పిండి తయారయ్యాక.. పూరీలు చేసి ఎనం మీద చెంచాతో కొద్దిగా నూనె రాస్తూ కాల్చుకోవాలి. నూనెలో వేసిన పూరీలకు మల్లేనే పొంగుతాయివి.రంగూ రుచీ కూడా వారెవా అనిపిస్తుంది. నచ్చితే మీరూ చేసి చూడండి.

# బాడీలోషన్ రాస్తున్నారా?



ఎప్పటికప్పుడు మారే వాతావరణం చర్మంపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. తద్వారా చర్మం పొడిబారి నిర్జీవంగా మారుతుంది. అయితే చర్మంలో తేమని నిలిపి ఉంచడానికి ఏదో ఒక క్రీమ్/బాడీ లోషన్ రాసుకుంటే సరిపోతుందనుకుంటారు చాలా మంది. కానీ వీటిలో కూడా చర్మతత్వానికి నప్పే లోషన్లను ఎంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అప్పుడే ఫలితం ఉంటుందంటున్నారు.

**కాస్త తడిగా ఉన్నప్పడే..** ముఖానికి చర్మానికి క్రీమ్‌లు, లోషన్లు.. మొదలైనవి రాసుకునే ముందు చర్మాన్ని శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. అలాగే చర్మం కాస్త తడిగా ఉన్నప్పుడే వాటిని రాసుకోవాలి. అప్పుడే అది చర్మ గ్రంథుల్లోకి చేరే అవకాశం ఉంటుంది. తద్వారా చర్మం తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు. స్నానం చేసిన వెంటనే.. క్రీమ్ లేదా బాడీ లోషన్స్ ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా.. స్నానం చేసిన వెంటనే రాసుకోవాలి. ఎందుకంటే ఆ సమయంలో చర్మ కణాలు తెరుచుకొని ఉంటాయి. కాబట్టి ఆ సమయంలో క్రీమ్ లేదా లోషన్స్ రాసుకుంటే అది చర్మ గ్రంథుల్లోకి చేరి సులభంగా ఇంకుతుంది. అలాగే స్విమ్మింగ్ పూల్ ఈత కొట్టిన తర్వాత కూడా తప్పకుండా క్రీమ్ లేదా బాడీ లోషన్ రాసుకోవాలి. లేదంటే నీటిలో ఉండే క్లోరిన్ వల్ల చర్మం మరింత పొడిగా మారే ప్రమాదం ఉంటుంది.

**చర్మం ఉష్ణోగ్రతను బట్టి..** అలాగే చర్మం కాస్త ఉన్నప్పుడే క్రీమ్ లేదా లోషన్స్ రాసు కుంటే అవి చర్మంలోకి సులభంగా ఇంకుతాయంటున్నారు నిపుణులు. అందుకే క్రీమ్ లేదా లోషన్ రాసుకునే ముందు చర్మం చల్లగా అనిపిస్తే.. గోరువెచ్చని నీళ్లలో ముంచిన టవల్‌తో తుడుచుకొని ఆపై లోషన్‌ను చర్మానికి అప్లై చేసుకోవాలంటు న్నారు.

**ఎన్నో ప్రయోజనాలు..**

1 పొడిబారి నిర్జీవంగా మారిపోయిన చర్మానికి క్రీమ్ లేదా లోషన్ రాసుకోవడం వల్ల అది తేమను సంత రించుకుంటుంది.

2. బాడీ లోషన్ చర్మంపై ఉన్న మచ్చల్ని క్రమంగా తగ్గించ డానికీ ఉపయోగపడుతుంది. అలాగే బాడీ లోషన్ వెదజల్లే పరిమళాలు మానసిక ప్రశాంతతనూ అందిస్తాయి. గరుకుగా ఉండే చర్మ ఏ భాగాలపై తరచుగా క్రీమ్ లేదా లోషన్స్ అప్లై చేయడం వల్ల కొన్నాళ్లకు అవి మృదువుగా మారతాయి.

# తెర

# మళ్లీ చుక్కెదురు



పూజాహెగ్డేతో బ్యాడ్ టైమ్‌కు మళ్లీ చుక్కెదురైంది. బంతాడేసుకుంటోంది. మొన్నటి వరకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్ పై రచ్చ చేసిన బ్యూటీ... ఇప్పుడు కొత్తగా అవకాశాలు రావడం లేదు. రజనీకాంత్ కూలీలో స్పెషల్ సాంగ్ చేస్తున్న పూజా హెగ్డే, విజయ్ మూవీ ఖిజన నాయగన్ఖి లోనూ, లారెన్స్ ఖికాంచన 4ఖిలో పూజా హెగ్డే నటిస్తోంది. బాలీవుడ్‌లో మెరుపులు మెరిపిస్తున్నా... కోలీవుడ్‌లో మాత్రం ఆమె అవకాశాలను వేరొకరు చేజిక్కించుకుంటున్నారు. తెలుగులో పూజా హెగ్డే ఛాన్స్ లను శ్రీలీల కొట్టేస్తే... మరో చోట ప్రేమలు బ్యూటీ మమిత చేజిక్కించుకోవడం సెన్సేషన్‌గా మారింది. తాజాగా స్టార్ హీరో మూవీ నుంచి పూజాను తప్పించి మరో బ్యూటీని తీసుకోవడం వైరల్‌గా మారింది. కుబేర విడుదల తర్వాత హీరో ధనుష్ వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతున్నాడు. అక్టోబర్‌లో ఇడ్లీ కడ్డ రిలీజ్‌కు సిద్ధం అవుతుండగా, మరో భారీ పీరియడ్ డ్రామాకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్న గుసగుసలు మొన్నటి వరకు ఫ్యాన్స్‌లో క్యూరియాసిటీని పెంచాయి.
మొదట పూజా హెగ్డే పేరు బలంగా వినిపించి, అందరూ ఫైనల్ అనుకున్నారు. కానీ, ఇప్పుడు ఊహించని ట్విస్ట్‌తో మరో బ్యూటీ ఎంట్రీ ఇచ్చింది. ఆ ముద్దుగుమ్మనే మమితా బైజు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు మరో నాలుగైదు సినిమాలతో బిజీగా మారిందీ బ్యూటీ.

ప్రేమలు సినిమాతో సౌత్ ఇండియాను అట్రాక్ట్ చేసిన మమితా, ఇప్పుడు ఈ భారీ అవకాశంతో మరో మెట్టు ఎక్కబోతోంది. ధనుష్‌తో జోడీ కడుతూ తన పాపులారిటీని మరింత పెంచుకోబోతోంది. ఈ వారంలో సినిమా పూజా కార్యక్రమంతో ఘనంగా షురూ కాబోతోంది. ఈ ఏడాది చివర్లో షూటింగ్ పూర్తి చేసి, 2026 ప్రారంభంలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ చిత్రాన్నిరాయన్స్ డైరెక్టర్ విఘ్నేష్ రాజా తెరకెక్కిస్తున్నాడు. అభిమానులు మమితా ధనుష్ జోడీని తెరపై చూసేందుకు ఎగ్జైటెడ్‌గా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని అప్డేట్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మమితా ఈ సినిమాతో తన క్రేజ్‌ను మరో స్థాయికి తీసుకెళ్తుందని అంచనా. ఇక ధనుష్ నటన, విఘ్నేష్ రాజా విజన్‌తో రాబోతున్న ఈ పీరియడ్ డ్రామా ఎలా ఉంటుందనేది చూడాలి.



# కష్టపడితేనే విజయం

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తుతున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ఖిఓ భామ అయ్యో రామఖి. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మంచు మనోజ్ బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ సుహాస్ ఎటువంటి నేపథ్యం లేకుండా హీరోగా ఎదిగాడు. నేపోకిడ్స్ అయినా సినిమా పరిశ్రమలో కష్టపడాల్సిందే. కష్టపడితేనే విజయం. నేను ఈ విషయాన్ని ఓ నెపోకిడ్‌గా చెబుతున్నా. యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన సుహాస్ జర్నీ ఎంతో ఇన్‌స్పిరేషన్. తమిళంలో విజయ్‌సేతుపతిలా తెలుగులో సుహాస్ కూడా అలాంటి స్టారే.. అన్ని తరహా సినిమాలను చేస్తాడు. ఇండస్ట్రీలో సక్సెస్ కావడం కష్టమే. కాని కష్టపడితే సక్సెస్ సాధిస్తాం. ఈ సినిమా విజయం సాధించి నిర్మాతలకు, దర్శకుడికి బ్రేక్ నివ్వాలి. మంచి టీమ్‌తో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కావాలిఖి అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. అందరూ ఈ సినిమా చూసిన తరువాత మాళవిక ప్రేమలో పడిపోతారు. అలీ, అనిత, పృథ్వీ లాంటి సీనియర్ ఆర్టిస్టలతో నటించడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రతి అబ్బాయి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్యలు ఇద్దరూ ఎంతో కీలకంగా ఉంటారు. ఈ పాత్రలకు సంబంధించిన ఎమోషన్స్ ఈ చిత్రంలో అందరి హృదయాలను హత్తుకుంటాయి. అందరి సపోర్ట్‌తో మంచి సినిమాలు చేస్తున్నారు. త్వరలో నా కెరీర్‌కు సంబంధించిన మరిన్ని బిగ్‌న్యూస్ తెలియజేస్తాను అన్నారు. నిర్మాత హరీష్ నల్లా మాట్లాడుతూ స్నేహితుడు ప్రదీప్ సహకారంతో సుహాస్‌తో మా జర్నీ ప్రారంభమైంది. సుహాస్ కథ ఒకే చెప్పగానే సినిమా హిట్ అనుకున్నాను. మణికందన్ ఫోటోగ్రఫీ విజువల్స్ ఈ సినిమాలో ఎంతో రిచ్‌గా ఉంటాయి. బ్రహ్మ కడలి వేసిన సెట్స్ చూస్తుంటే నాకే ఆశ్చర్యమేసింది. ఇంత తక్కువ ఖర్చుతో ఇలాంటి సెట్స్ వేశాడా అనిపించింది. రథన్ సంగీతం ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. ఈ సినిమాకు మాటీమ్ మల్టీటాస్కలు చేశారు. దర్శకుడు మంచి టీమ్‌ను సెట్ చేసుకున్నాడు. అందువల్లే ఈ రోజు మంచి అవుట్‌పుట్ వచ్చింది. రామ్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుంది. సినిమా చూశాను. కొత్త దర్శకుడిలా కాకుండా ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా చేశాడు. ఈ చిత్రంలో సుహాస్ పర్‌ఫార్మెన్స్ మరో రేంజ్‌లో ఉంటుంది అన్నారు. దర్శకుడు రామ్ గోధల మాట్లాడుతూ ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన హరీశ్ శంకర్, మారుతిల సహకారం మరువలేనిది. ఈ సినిమా లైఫ్ టైమ్ మెమెరీ. ఈ సినిమా చేయడానికి కారణం సుహాస్. ఆయన కోసం ఎన్నో కథలు రాస్తాను. ఎన్నో సినిమాలు తీయలని ఉంది అని చెప్పారు.

# హైదరాబాద్ కల్చర్‌ను చూపిస్తున్నాం

## హీరో రవీందర్

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్‌లుగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్‌పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సినిమా టీజర్‌ను వర్సటైల్ యాక్టర్ జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇది నాకు ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా.. అని అన్నారు. అతిథిగా వచ్చిన నిర్మాత సాంబశివరావు మాట్లాడుతూ 'రాజు గాని సవాల్' సినిమా ప్రేక్షకులకు సవాల్ విసరాలి అన్నారు. నటుడు రవీందర్ బొమ్మకంటి మాట్లాడుతూ ఈ చిత్రంలో నేను ఎదురుచూస్తున్న క్యారెక్టర్ దక్కింది. నెగిటివ్ షేడ్స్‌లో బాగా పర్ ఫార్మ్ చేస్తానని నమ్మకం ఉంది. నటి పద్మ మాట్లాడుతూ సినిమాలో నేను హీరోకు అక్క క్యారెక్టర్‌లో నటించాను. తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఒక పండుగను పాట రూపంలో తెరకెక్కించారు. ప్రొడ్యూసర్ తరుణిక మాట్లాడుతూ 'రాజు గాని సవాల్' సినిమా కోసం మూవీ టీమ్ చాలా కష్టపడ్డారు. ఈ సినిమా మాస్ ఎలిమెంట్స్ తో పాటు మనసుకు హత్తుకునే సెంటిమెంట్ తో ఉంటుంది. సినిమా సక్సెస్ పై నమ్మకం ఉంది. ఈ సినిమాను మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ సినిమా నేటివ్ ఎలిమెంట్స్‌తో పక్కా లోకల్‌గా ఉండి ఆకట్టుకుంటుంది.

హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ మా మూవీ హైదరాబాద్ కల్చర్‌ను చూపిస్తూ, తెలంగాణలో ఫ్యామిలీ బాండింగ్‌ను రిఫ్లెక్ట్ చేసేలా ఉంటుంది.

ఇక్కడ బ్రదర్ సిస్టర్ మధ్యలో బాండింగ్ ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలోని బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న రిలేషన్ ఎలా ఉంటుందని చూపించాం. హైదరాబాద్‌లో జరిగే కల్చరల్ ఈవెంట్స్‌లో ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది సహజంగా తెరకెక్కించేందుకు లోయర్ ట్యాంక్ బండ్ లోని కవాడిగూడలో రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది. ఎంటర్ టైన్‌మెంట్ తో పాటు మంచి ఎమోషనల్ డ్రామా ఉంటుంది. రియల్ ఫీల్ కలిగేలా కొత్త వాళ్లతో పాటు పేరున్న మా మూవీకి ఆర్టిస్టులను తీసుకున్నాం. సినిమా ఇండస్ట్రీలో ఎంతో అనుభవం ఉన్న బాపిరాజు గారు మా సినిమాను చూసి రిలీజ్ చేసేందుకు ముందుకొచ్చినందుకు ఆయనకు రుణపడి ఉంటాం. మా మూవీ కంటెంట్ మీద పూర్తి నమ్మకం ఉంది. ఈ సినిమా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం అన్నారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ

బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్‌తో తెలంగాణ నేపథ్యంతో వస్తున్న చిత్రమిది. ప్రొడక్షన్ డైరెక్షన్ చేస్తూ హీరోగా నటించడం మామూలు విషయం కాదు. ఈ చిత్రం కోసం లెలిజాల రవీందర్ గారు ఎంతో కష్టపడ్డారు. హీరోగా ఆయన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. సినిమాను రాఖీ పండుగ సందర్భంగా ఆగస్టు 8న గ్రాండ్‌గా థియేటర్స్‌లోకి తీసుకొస్తున్నాం అని వివరించారు.




'రాజు గాని సవాల్' టీజర్ రిలీజ్ అనంతరం మాట్లాడుతున్న మూవీ టీం



## ఒక్కటిగా 'బాహుబలి'

ఒక్క తెలుగు సినిమా స్థాయినే కాకుండా మొత్తం భారతీయ సినిమా రూపు రేఖలనే మార్చేసిన సినిమా ఏదన్నా ఉంది అంటే అది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'బాహుబలి' సినిమానే అని చెప్పాలి. దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఈ ఎపిక్ చిత్రం ఒక గేమ్ ఛేంజర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా రీరిలీజ్ కోసం ఎప్పుడు నుంచో అభిమానులు ఎదురు చూస్తుండగా ఆ మధ్య నిర్మాత శోభు యార్లగడ్డ బాహుబలి రీరిలీజ్ ఈ ఏడాది అక్టోబర్ లో ఉంటుంది అని కన్ఫర్మ్ చేశారు. ఇక రేపు జూలై 10తో బాహుబలి సినిమా వచ్చి పదేళ్లు పూర్తవుతుంది. దీనితో చిత్ర యూనిట్ ఇప్పుడే మంచి హింట్స్ రీరిలీజ్ పై ఇస్తున్నారు. రెగ్యులర్ సినిమా లెవల్లో బాహుబలి రెండు భాగాలను కలిపి ఓ సినిమాగా భారీ ప్రచారంతో రిలీజ్ చేయటానికి నిర్మాతలు రెడీ అవుతున్నారు. రెండు భాగాలతోనూ విశేషంగా అలరించిన బాహుబలి కథ, ఒకే చిత్రంగా ఎలా రక్తి కట్టిస్తుందో చూడాలి.

## బ్యాడాస్



టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా చేసిన అన్ని సినిమాల్లో బాగా గుర్తుండిపోయిన సినిమా పేరు డీజే టిల్లు. ఒక బాహుబలి, పుష్ప లాంటి ఐకానిక్ పాత్రల్లా టిల్లు గాడు కూడా ఒక బ్రాండ్‌ని సెట్ చేసుకున్నాడు. ఇప్పుడు వరకు మంచి కామికల్ యాంగిల్ ఇంకా రొమాంటిక్ పాత్రలు చేసిన యంగ్ హీరో ఇప్పుడు మాస్ అవతార్ లోకి మారాడు.
తన టిల్లు ప్రొడ్యూసర్స్‌తో కలిసి బ్యాడాస్ అనే సాలిడ్ ప్రాజెక్ట్‌ని ఇపుడు అనౌన్స్ చేశారు. తనపై ఒక మాస్ లుక్‌ని మేకర్స్ రివీల్ చేయగా ఈ పోస్టర్‌లో సిద్ధూ మంచి డైనమిక్‌గా కనిపిస్తున్నాడు. మీడియా ముందు స్టైలిష్‌గా సిగరెట్ కలుస్తూ తన మార్క్ యాటిట్యూడ్‌ని చూపిస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి రవికాంత్ పేరెపు దర్శకత్వం వహిస్తుండగా ఈ సినిమాని వచ్చే ఏడాది మేకర్స్ రిలీజ్‌కి లాక్ చేసేసారు.

**త్రివిక్రమ్ అభిమానులు ఆవేదన**

మరోవైపు బ్యాడాస్ అనే టైటిల్ పైకి టఫ్ గై అనే అర్థాన్ని తెలియచేసినా... స్లాంగ్‌లో వచ్చే విపరీతార్థంపై కొందరు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ఇక దీని ట్యాగ్ లైన్ ఇఫ్ మిడిల్ ఫింగర్ వజ్ యె మ్యాన్ అట.. హీరో క్యారెక్టరైజేషన్‌ను ప్రతిఫలించేలా ఈ టైటిల్ పెట్టినట్టు మేకర్స్ చెబుతున్నారు. దీని అర్థం పైకి చెప్పుకోవడానికి ఎలా ఉన్నా... స్లాంగ్‌లో దీన్ని బూతు మాటగానే ఉపయోగిస్తారు.

# సంక్రాంతి కానుకగా తెలుగు జన నాయకుడు



దళపతి విజయ్ చివరి చిత్రం జన నాయగన్. వచ్చే యేడాది సంక్రాంతి కానుకగా ఇది విడుదల కాబోతోంది. పూజా హెగ్డే నాయికగా నటించిన ఈ సినిమాను హెచ్. వినోద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని కె.వి.ఎన్. ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎన్. కె. లోహిత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను తెలుగులో జన నాయకుడు పేరుతో డబ్ చేస్తున్నామని ఆయన అన్నారు. బుధవారం తిరుమలలో స్వామి వారిని దర్శనం చేసుకున్న అనంతరం ఎన్. కె. లోహిత్ అక్కడ మీడియాలో మాట్లాడారు. విజయ్ తో తాను నిర్మిస్తున్న జన నాయగన్ ఘన విజయం సాధించాలని కోరుకున్నానని, అతి త్వరలోనే తెలుగులోనూ ఓ భారీ చిత్రాన్ని నిర్మించబోతున్నానని ఆయన అన్నారు. జన నాయగన్ సినిమా విషయానికి వస్తే... ఈ సినిమా సెట్స్ కు వెళ్ళడానికి ముందే విజయ్ సొంత రాజకీయ పార్టీని అనౌన్స్ చేశారు. అయితే ముందుగా కుదర్చుకున్న ఒప్పందం ప్రకారం ఆయన దీనిని చివరి చిత్రంగా చేయడానికి ముందుకొచ్చారు. ఇటీవల విజయ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ రోర్ వీడియోకు మంచి స్పందన లభించింది. అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. జనవరి 9న ఈ సినిమా గ్రాండ్ గా తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.



## ప్రతిష్టాత్మకంగా పారడైజ్

నేచురల్ స్టార్ నాని ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ది పారడైజ్. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో లిజు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ఆర్‌ఎఫ్సీలో జరుగుతోంది. స్పెషల్‌గా వేసిన మ్యాసివ్ సెట్‌లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సూపర్విజన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ హైఇన్‌టెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్‌గా ఉండనుంది. ది పారడైజ్ గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ బ్యాగ్రౌండ్ స్కోర్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ... ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

## న్యూ టాలెంట్‌కు ఊతం



షార్ట్ ఫిలింస్ స్థాయి నుంచి హీరోగా తనకొక స్థాయి సంపాదించుకునే వరకు ఎదిగారు కిరణ్ అబ్బవరం. ఈ క్రమంలో ఫిలింమేకింగ్‌లో ఆయన ఎన్నో ఇబ్బందులు, కష్టాలు చూశారు. ఎవరి సపోర్ట్ లేకుండా గుర్తింపు తెచ్చుకున్నారు. స్ట్రాంగ్ కంటెంట్, ఇన్నోవేటివ్ మేకింగ్‌తో మూవీస్ చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ కష్టాలు తెలిసిన హీరో కాబట్టే తనలా ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటులు, సాంకేతిక నిపుణులకు అండగా నిలుస్తానని దిల్ రూబా సినిమా ఈవెంట్స్ లో చెప్పారు కిరణ్ అబ్బవరం. చెప్పినట్లే తన మాట మీద నిలబడుతూ కొత్త వాళ్లతో తన సొంత బ్యానర్ పై మూవీ ప్రొడ్యూస్ చేస్తున్నారాయన. తన గత సినిమాల్లో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేసిన సాయి తేజ్ ను హీరోగా పరిచయం చేస్తూ సినిమా నిర్మిస్తున్నారు కిరణ్ అబ్బవరం. తన మూవీస్ కు ఆన్‌లైన్ ఎడిటింగ్ చేసిన టెక్నీషియన్ మునికి దర్శకుడిగా అవకాశం కల్పిస్తున్నారు. నిజ జీవిత ఘటనల స్ఫూర్తితో ఎమోషనల్ డ్రామాగా మంచి కథా కథనాలతో ఈ సినిమా తెరకెక్కనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ అనౌన్స్ చేయనున్నారు. ఈ ఏడాది చివరలో షూటింగ్ ప్రారంభించనున్నారు. తను నడిచొచ్చిన దారిని మర్చిపోని కిరణ్ అబ్బవరం కెరీర్ ప్రారంభంలో తనతో పనిచేసిన ఎంతోమంది టెక్నీషియన్స్ నే తమ కొత్త మూవీస్ కు కొనసాగిస్తున్నారు.



## ఆగస్ట్7న కూలీ

ప్రస్తుతం సౌత్‌లో గట్టి హైప్ ని సెట్ చేసుకొని అదరగొట్టేందుకు వస్తున్న భారీ సినిమా ఏదన్నా ఉంది అంటే అది కూలీ అని చెప్పవచ్చు. సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా కింగ్ నాగార్జున, అమీర్ ఖాన్ అలాగే ఉపేంద్ర లాంటి స్టార్స్ కలయికలో టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ సాలిడ్ వర్క్ కోసం తమిళ్ తో పాటుగా తెలుగు ఆడియెన్స్ కూడా చాలా ఎగ్జైటెడ్ గా ఎదురు చూస్తున్నారు. ఇక తెలుగు వెర్షన్‌కి సంబంధించే లేటెస్ట్ న్యూస్ అయితే తెలుస్తుంది. దీనితో ఈ ఆగస్ట్7న తెలుగులో మేకర్స్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి సెట్ చేసినట్టుగా తెలుస్తోంది.

# నన్ను విలన్‌లా చూశారు

2002లో చిన్న పాత్రతో సినీ కెరీర్ మొదలుపెట్టిన అడివి శేష్.. ఇప్పుడు హీరోగా పాన్ ఇండియా సినిమా చేసే స్థాయికి ఎదిగారు. అమెరికాలో సినిమా కోర్సులో చేరినప్పటికీ, ఒక సంఘటనతో చదువును మధ్యలోనే ఆపేసినట్లుగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తండ్రికి హీరో అవ్వాలనే కోరిక ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల అది నెరవేరలేదని శేష్ తెలిపారు. పవన్ కళ్యాణ్ హీరోగా చేసిన ఖిపంజాఖి సినిమాలో విలన్‌గా నటించిన తర్వాత, అన్నీ నెగెటివ్ రోల్స్‌లో అవకాశాలు వచ్చాయన్నారు. 2002లో సొంతం సినిమా చిన్న పాత్రలో నటించిన టాలెంటెడ్ యాక్టర్ అడివి శేష్.. ఇప్పుడు హీరోగా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఈ స్థాయికి రావడానికి శేష్ చాలా కష్టపడ్డారు. కెరీర్ ప్రారంభంలో పవన్ కళ్యాణ్, ప్రభాస్, రవితేజ సినిమాల్లో విలన్ క్యారెక్టర్స్ పోషించారు. ఖిక్షణంఖి చిత్రం అతని కెరీర్ ను మలుపు తిప్పింది. అక్కడి నుంచి మళ్ళీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి రాలేదు. ప్రస్తుతం ఖిడెకాయిట్ఖి, ఖిగూఢచారి 2ఖి వంటి పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్న శేష్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. అడివి శేష్ సినిమాల్లోకి రావాలనే ఇంట్రెస్ట్ తో అమెరికాలో శాన్ ఫ్రాన్సిస్కో స్టేట్ యూనివర్సిటీలో బ్యాచిలర్స్ ఇన్ సినిమా కోర్స్ లో జాయిన్ అయినట్లుగా చెప్పారు. కానీ ఒక లేడీ కారణంగా థర్డ్ ఇయర్ లో డ్రాప్ అవుట్ అయ్యానని తెలిపారు. ఖిఖిథర్డ్ ఇయర్ ఫైనల్ ఎక్జామ్స్ కోసం చదువుతున్నప్పుడు, లైబ్రరీలో ఓ లేడీ హెల్ప్ చేస్తున్నారు. ఏం చేస్తుంటారని ఆమెను క్యాజువల్ గా అడిగితే.. ఫిలింలో పీహెచ్డీ చేశానని చెప్పింది. డిగ్రీలతో సినీ ఇండస్ట్రీలో జాబ్స్ దొరకవని, తీస్తే సినిమా తీయాలి లేకపోతే లేదు అని చెప్పింది. సో సినిమా తీయడమే బెటర్ కదా అనుకొని చదువు ఆపేసి బయటకు వచ్చేసా. ఒక్క ఏడాది ఆగితే కోర్స్ కంప్లీట్ అయ్యేది కదా అని ఇప్పుడు రిగ్రెట్ అవుతున్నా. అర్జెంట్ గా హీరో అయిపోదామనే తాపత్రయంలో, తెలియని తనంలో అలా వచ్చేశాఖిఖి అని శేష్ చెప్పారు.



10-7pg10exAP.qxd:10-7pg10exAP.qxd 1/1/02 5:49 AM Page 1





## ఆర్చరీ ప్రపంచ కప్..
# జ్యోతి, రిషబ్ వరల్డ్ రికార్డు

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 కాంపౌండ్ మిక్స్‌డ్ విభాగంలో భారత్ అథ్లెట్లు వెన్నం జ్యోతి సురేఖ-రిషబ్ యాదవ్ కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్ 4 లో మిక్స్‌డ్ కాంపౌండ్ టీమ్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఈ ఇరువురు అద్భుత ప్రదర్శన చేశారు. మాడ్రిడ్‌లో జరిగిన ఈ ఆర్చరీ పోటీల్లో జ్యోతి మరియు రిషబ్ మొత్తం 1431 స్కోరుతో 2023 యూరోపియన్ గేమ్స్ తర్వాత డెన్మార్క్‌కు చెందిన టాంజా గెల్లెంథియన్ మరియు మథియాస్ ఫుల్లెర్టన్ పేరిట ఉన్న 1429 పరుగుల ప్రపంచ రికార్డును అధిగమించారు. ముఖ్యంగా రిషబ్ పూర్తి స్థాయిలో రాణించాడు. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ అర్హత రౌండ్‌లో అతను 716 పాయింట్లు సాధించి వేదికపై అగ్రస్థానంలో నిలిచాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ స్కోరు మాత్రమే కాదు, 716 స్కోరు బ్రాడెన్ గెల్లెంథియన్ పేరిట ఉన్న పురుషుల వ్యక్తిగత ప్రపంచ రికార్డుకు కూడా కొంచెం దూరంలో ఉంది. అదే సమయంలో జ్యోతి అంతర్జాతీయ వేదికపై కూడా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన చేసింది, మహిళల వ్యక్తిగత కాంపౌండ్ అర్హత రౌండ్‌లో 715 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. మిశ్రమ కాంపౌండ్ జట్టు మొత్తం అంటే ఇద్దరు ఆర్చర్ల వ్యక్తిగత స్కోర్లు కలిపితే వస్తుంది.



# వింబుల్డన్‌లో జోకోవిచ్ ముందడుగు

**న్యూఢిల్లీ:** ఏడు సార్లు ఛాంపియన్ నొవాక్ జకోవిచ్ 2025 వింబుల్డన్ టోర్నమెంట్‌లో తనదైన ముద్ర వేశాడు. నాలుగో రౌండ్‌లో అలెక్స్ డి మినార్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. మొదటి సెట్ కోల్పోయినప్పటికీ అద్భుతంగా పుంజుకొని తర్వాతి మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆదిలో తడబడినప్పటికీ జకోవిచ్ అద్భుతమైన పోరాట పటిమను ప్రదర్శించాడు. 2016 తర్వాత వింబుల్డన్‌లో ఇంత త్వరగా బయటపడే ప్రమాదం ఉన్నప్పటికీ జకోవిచ్ డి మినార్‌ను 1-6, 6-4, 6-4, 6-4తో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. 38 ఏళ్ల జకోవిచ్ పేలవమైన ఆరంభం చేసి మొదటి సెట్‌ను చేజార్చుకున్నాడు. అయితే జకోవిచ్ వెంటనే పుంజుకుని తర్వాతి రెండు సెట్లు గెలిచి 2-1 ఆధిక్యంలో నిలిచారు. నాలుగో సెట్‌లో డి మినార్ మళ్లీ 4-2 ఆధిక్యం సాధించాడు. కానీ ప్రపంచ మాజీ నంబర్ వన్ ఆటగాడు జకోవిచ్ వరుసగా రెండు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి సెట్‌ను, మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. ఎనిమిదో వింబుల్డన్ టైటిల్, రికార్డును మెరుగుపరిచే 25వ సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ కోసం ప్రయత్నిస్తున్న జకోవిచ్ తదుపరి రౌండ్‌లో ఇటలీకి చెందిన 22వ సీడ్ ఫ్లావియో కోబోలితో తలపడనున్నారు. ఫ్లావియో కోబోలి 2014 యూఎస్ ఓపెన్ ఛాంపియన్ మారిన్ సిలిక్‌ను 6-4, 6-4, 6-7, 7-6తో ఓడించి తన కెరీర్‌లో తొలిసారిగా గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

# నేటి నుండి మూడో టెస్టు
## సిరీస్ అధిక్యం కోసం భారత్ పట్టు.. టీమ్‌లో మరిన్ని ఛేంజింగ్స్

**న్యూఢిల్లీ:** ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ గట్టి పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో టీమిండియాలో మళ్లీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఈ నెల 10 నుంచి 14 వరకు లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరగనున్న మూడో టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌లో ఆధిక్యంతో దూసుకెళ్లేందుకు భారత్ వ్యూహాత్మకంగా బరిలోకి దిగబోతోంది. హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఓడిపోయినా ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఘన విజయాన్ని



అందుకుంది. దీంతో ప్రస్తుతానికి సిరీస్ 1-1తో సమంగా ఉంది. రెండో టెస్టులో విజయం సాధించినప్పటికి మూడో టెస్టులో జట్టులో మార్పులు తప్పవనే విషయాన్ని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటికే వెల్లడించాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెండో టెస్టుకు విశ్రాంతినిచ్చిన జస్‌ప్రీత్ బుమ్రా మూడో టెస్టులో ఆడడం ఖాయం. అదే సమయంలో జట్టులో ఇంకొన్ని మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో సిరీస్ ప్రారంభానికి ముందు ప్రాక్టీస్ మ్యాచ్‌ల్లో సత్తా చాటడడంతో పేస్ ఆల్‌రౌండర్‌గా ఆస్ట్రేలియాలో రాణించిన నితీశ్ కుమార్‌ని కాదని శార్దూల్ ఠాకూర్‌ను తొలి టెస్టుకు తీసుకున్నారు. అయితే శార్దూల్ ఈ మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యా డు. బ్యాటింగ్‌లో తొలి ఇన్నింగ్స్ 8 బంతుల్లో 1 పరుగు చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 12 బంతుల్లో 4 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లో 2 వికెట్లు మాత్రమే తీశాడు. దీంతో రెండో టెస్టుకు శార్దూల్‌ను పక్కన బెట్టిన మేనేజ్‌మెంట్ నితీశ్‌కు చోటు ఇచ్చింది. వచ్చిన అవకాశాన్ని ఈ హైదరాబాదీ ఆటగాడు సద్వినియోగం చేసుకోలేక పోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 6 బంతుల్లో 1 పరుగే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 2 బంతులు ఆడి 1 పరుగే చేశాడు. ఇక బౌలింగ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 6 ఓవర్లు వేసి 29 పరుగులు ఇచ్చాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అతడి చేతికి బంతినే ఇవ్వలేదు. ఈ మ్యాచ్‌లో నితీశ్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. ఈ క్రమంలో లార్డ్స్ టెస్టులో పేస్ ఆల్‌రౌండర్ కోటాలో ఎవరిని ఆడించాలోనని టీమ్‌మేనేజ్‌మెంట్ సందిగ్ధంలో పడింది. అటు శార్దూల్, ఇటు నితీశ్ కుమార్‌లు ఘోరంగా విఫలం కావడంతో జట్టుకు ఎం చేయాలో పాలుపోవడం లేదు. లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం కావడంతో ముగ్గురు పేసర్లతో పాటు వీరిద్దరిలో ఎవరో ఒకరికి జట్టులో చోటు దక్కడం ఖాయం. మరి నితీశ్‌కే అవకాశం ఇస్తారా? లేదంటే అనుభవానికి ఓటు వేసి శార్దూల్‌కు అవకాశం ఇస్తారా? అన్నది చూడాల్సిందే. లేక వీరిద్దరిని కాదని మరో ఆటగాడికి ఛాన్స్ ఇస్తారా ?అన్నది ఆసక్తికరంగా మారింది.





# వరల్డ్ నం. 1గా హ్యారీ బ్రూక్
## బౌలింగ్ టాప్‌లో బుమ్రా..
## బ్యాటర్ల టాప్10లోకి గిల్

**న్యూఢిల్లీ:** ప్రపంచ నెంబర్1గా ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ నిలిచాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సరికొత్త రారాజుగా ఉద్భవించాడు. ఐసీసీ ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో బ్రూక్ తన సహచరుడు జో రూట్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఈ ఇంగ్లండ్ వైస్ కెప్టెన్ 886 పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అతడి తర్వాత స్థానంలో జో రూట్ 868 పాయింట్లతో ఉన్నాడు. భారత్‌తో ఇటీవల ముగిసిన రెండో టెస్టు మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో బ్రూక్ 158 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసి చెలరేగాడు. అంతకు ముందు తొలి టెస్టు మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో బ్రూక్ రాణించాడు. ఈ క్రమంలో అతడు వర్ల్డ్ నెంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా అవతరించాడు. ఇక ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఇంగ్లండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269), రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం (161) సాధించిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సైతం తాజా ర్యాంకింగ్స్‌లో అదరగొట్టాడు. గిల్ 807 పాయింట్లతో ఏకంగా 15 స్థానాలు మెరుగుపరచుకుని తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ అరో స్థానానికి చేరుకున్నాడు. ఇక గిల్‌తో పాటు, మరో ఇద్దరు బ్యాటర్లు టాప్10లో చోటు దక్కించుకున్నారు.

యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉండగా, వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ 8వ స్థానంలో నిలిచాడు.. మరోవైపు భారత్‌తో రెండో టెస్టులో సత్తా చాటిని ఇంగ్లండ్ కీపర్ జెమీ స్మిత్ 753 పాయింట్లతో 16 స్థానాలు ఎగబాకి 10వ ప్లేస్‌కు చేరుకున్నాడు. అయితే బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పెద్దగా మార్పులు చోటు చేసుకోలేదు. టీమిండియా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా (898) టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా, సఫారీ పేసర్ కగిసో రబాడ (851) రెండో ప్లేస్‌లో ఉన్నాడు. ఇక అల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..
# ఛాంపియన్‌గా భారత్ రెజ్లింగ్ టీమ్
## ఖాతాలో 6 స్వర్ణాలు సహా 8 పతకాలు

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్ 15 ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లింగ్ బృందం ఆధిపత్యం చెలాయించింది. బిష్కెక్‌లో జరిగిన ఈ పోటీల్లో పురుషుల ఫ్రీస్టైల్ జట్టు ఛాంపియన్‌గా, మహిళల జట్టు రన్నరప్‌గా నిలిచింది. కిర్గిజస్థాన్‌లోని బిష్కెక్‌లో జరిగిన 2025 అండర్15 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ రెజ్లింగ్ జట్లు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాయి. ఫ్రీస్టైల్ జట్టు 6 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో సహా 8 పతకాలను గెలుచుకుని మొత్తం 203 పాయింట్లను సాధించాయి. ఈ నేపథ్యంలో 166 పాయింట్లతో జపాన్‌ను అధిగమించి మొత్తం ఛాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్లో 9 8 స్కోరుతో జపాన్ ప్రత్యర్థిపై విజయం సాధించి వాన్ష్ అహ్లావత్ పతకాల పట్టికను ప్రారంభించాడు. 44 కిలోల విభాగంలో ఆర్యన్ కిర్గిజ్ రెజ్లర్‌ను సాంకేతిక ఆధిపత్యంతో (16 6) ఓడించాడు. అలాగే



ప్రథమేష్ సూర్యకాంత్ పాటిల్ తన ఉజ్బెక్ ప్రత్యర్థిని 74 తేడాతో, శరదృతువు నాటికి సచిన్ (68 కిలోలు) తన ఉజ్బెక్ ప్రత్యర్థిని ఓడించి గెలిచారు. రోహిత్ మాన్ తజికిస్తాన్‌పై 100 టెక్నికల్ సుపీరియారిటీ విజయాన్ని సాధించాడు. కార్తీక్ (85 కిలోలు) కజకిస్తాన్‌పై 31 విజయంతో పోరాడాడు. కాగా మహిళల జట్టు సాహసోపేతమైన ప్రదర్శనను ప్రదర్శించి, 202 పాయింట్లతో మొత్తం మీద రెండవ స్థానంలో నిలిచింది. జపాన్ 217 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. భారతదేశం మరియు జపాన్ మధ్య జరిగిన పోటీలో భారతదేశం 2 స్వర్ణాలు, కాంస్యాన్ని గెలుచుకుంది, చివరికి మొత్తం 3 స్వర్ణాలు, 5 రజతాలు మరియు 1 కాంస్య పతకాన్ని సాధించింది. జియా (33 కిలోలు) తన జపాన్ ప్రత్యర్థిపై 42 తేడాతో విజయం సాధించి స్వర్ణం గెలుచుకోగా, పూర్వి శర్మ (66 కిలోలు) తన జపాన్ ప్రత్యర్థిపై 80 తేడాతో ఆధిపత్యం చెలాయించింది. ఇక దీక్ష (39 కిలోలు) తన కిర్గిజ్ ప్రత్యర్థిని పతనంలో ఓడించడం ద్వారా అద్భుత ప్రదర్శన ఇచ్చింది. 58 కిలోల కాంస్య పతక పోరులో, భారతదేశం జపాన్‌ను అధిగమించి మరో పతకాన్ని జోడించింది. గ్రీకో రోమన్ రెజ్లర్లు కఠినమైన సవాళ్లను ఎదుర్కొని మొత్తం పతకాల జాబితాలో 5వ స్థానంలో నిలిచారు. చాలా మంది రెజ్లర్లు కాంస్య పతక పోటీలలో ఓడిపోయినప్పటికీ, అభిషేక్ (48 కిలోలు) ఫైనల్‌కు చేరుకుని రజత పతకాన్ని సాధించాడు, కజకిస్తాన్‌పై 80 స్కోరుతో ఓడిపోయాడు. అదనంగా, పర్నమ్ సింగ్ (68 కిలోలు) కిర్గిజ్ రెజ్లర్‌పై 101 తేడాతో ఘన విజయం సాధించి కాంస్యం సాధించాడు.

# వాణిజ్యం


# ఆపిల్ సిఒఒగా సబిహ్ ఖాన్..

**వాషింగ్టన్, జులై 9:** టెక్ దిగ్గజం ఆపిల్ నాయకత్వ బాధ్యతల్లో కీలక మార్పులు చేసింది. భారతీయ మూలాలున్న వ్యక్తికి ముఖ్య బాధ్యతలు అప్పగించింది. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జెఫ్ విలియమ్స్ కంపెనీని వీడనుండడంతో, సిఇఒ టిమ్ కుక్ అదనపు భారం స్వీకరించనున్నారు. విలియమ్స్ సిఇఒ బాధ్యతలను ఆపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సబిహ్ ఖాన్‌కు ఈ నెలాఖర్లో అప్పగించనున్నారు. ఈక్రమంలో డిజైనింగ్ టీమ్ బాధ్యతలను నేరుగా టిమ్ కుక్ స్వీకరించనున్నారు. ఇక విలియమ్స్ స్థానంలో బాధ్యతలు స్వీకరించనున్న సబిహ్ ఖాన్‌కు సంస్థలో 30యేళ్ల అనుభవం ఉంది. గత ఆరేళ్లుగా ఆపిల్ గ్లోబెల్ సప్లై చైన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. ఉత్పత్తి కార్యకలాపాలనూ పర్యవేక్షిస్తున్నారు. ఖాన్ మూలాలు భారత్‌లో ఉన్నాయి. ఆయన ఉత్తరప్రదేశ్ మొరాదాబాద్ జిల్లాలో 1966వ సంవత్సరంలో జన్మించారు. ఖాన్‌కు ప్రమోషన్‌పై సిఇఒ టిమ్ కుక్ మాట్లాడుతూ, ఆపిల్ పంపిణీ వ్యవస్థలను పర్యవేక్షిస్తూనే, అత్యాధునిక ఉత్పాదక విధానాలకు సంబంధించి కీలక టెక్నాలజీల్లో సంస్థకు మార్గదర్శకత్వం చేశారు. అమెరికాలో ఆపిల్ కంపెనీ మానిఫ్యాక్చరింగ్ విస్తరణలో ఆయన కృషి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను ఆపిల్ చురుగ్గా ఎదుర్కొనేలా సిద్ధం చేశారు అని పేర్కొన్నారు. ఈ యేడాది విలియమ్స్ సిఒఒ పదవి నుంచి వైదొలగినా, సిఇఒ టిమ్ కుక్‌తో కలిసి కొంత కాలం పనిచేయనున్నారు. దీంతో పాటు డిజైన్ టీమ్, ఆపిల్ వాచ్, కంపెనీ హెల్త్ ఇనీషియేటివ్‌ను పర్యవేక్షించనున్నారు. కానీ డిజైన్ టీమ్ మాత్రం టిమ్‌కుక్‌కు రిపోర్టింగ్ చేయ నుంది. జెఫ్‌తో కలిసి సుదీర్ఘకాలం పనిచేశాను. అతడు లేకుండా నేడు ఆపిల్ ఇలా ఉండేది కాదు. ఆయన ప్రపం చంలోనే అత్యంత గౌరవప్రద మైన పంపిణీ వ్యవస్థను సృష్టించారు. ఆపిల్ వాడ్ లాంచింగ్, దాని డెవలప్‌మెంట్ పర్యవేక్షించారు. ఇక ఆపిల్ హెల్త్ వ్యూహాన్ని రూపొందించారు. అద్భుతమైన దార్శనికతతో మా డిజైనర్స్ బృందానికి నాయకత్వం వహించారు అని సిఇఒ టిమ్ కుక్ పేర్కొన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. రేంజిబౌండ్ సెషన్ తర్వాత దిశా సంకేతాలు లేకపోవడంతో భారత ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు నష్టాల వద్ద ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 176.43 పాయింట్లు క్షీణించి 83,536.08 వద్ద, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 46.4 పాయింట్లు నష్టపోయి 25,476.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ మిడ్‌క్యాప్100 0.13శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.59శాతం పెరిగాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ రియాల్టీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్ వరుసగా 1.49శాతం, 1.4శాతం, 1.25శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఎనర్జీ, ఐటి, మీడియా, పిఎస్‌యు బ్యాంకు, హెల్త్‌కేర్ వంటి షేర్లు క్షీణించాయి. వేదాంత షేర్లు 3శాతానికిపైగా నష్టపోయాయి. నిఫ్టీ ఎఫ్‌ఎంసిజి, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మా, కన్స్యూమర్ డ్యూరబుల్స్ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్‌లోని 17 షేర్లు ప్రతికూలంగా ముగిసాయి. అదే సమయంలో హెచ్‌సిఎల్ టెక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు రెండు శాతం వరకు నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్ భారీ లాభాల్లో ముగిసాయి.





# ఆర్‌బిఐ బాండ్లకు 8శాతానికిపైగా వడ్డీ!

**న్యూఢిల్లీ, జులై 9:** ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించడంతో దాదాపు అన్ని బ్యాంకులూ ఫిక్స్‌డ్ డిపాజిటర్లపై వడ్డీరేట్లను తగ్గించాయి. దీంతో అధిక వడ్డీనిచ్చే ప్రత్యామ్నాయ పెట్టుబడి మార్గాల కోసం చాలా మంది చూస్తున్నారు. అధిక ప్రతిఫలం ఉన్న చోట రిస్క్ కూడా పొంచి ఉంటుంది. అలా రిస్క్ వద్దనుకునే వారికి మరో స్కీమ్ అందుబాటులో ఉంది. అదే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రవేశ పెట్టిన ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్స్ 2020. ఈ బాండ్లపై అధిక వడ్డీతో పాటు ఆర్‌బిఐ సార్వభౌమ గ్యారెంటీ కూడా లభిస్తుంది. మన డబ్బుకు పూర్తి భద్రత, దీర్ఘ కాలంలో మంచి రాబడి లభిస్తుంది. ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్లలో వడ్డీ రేటు ఎల్లప్పుడే ఒకేవిధంగా ఉండదు. ఆరు నెలలకోసారి మారుతూ ఉంటుంది. చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో ఒకటైన నేషనల్ సేవింగ్స్ స్కీమ్ (ఎన్‌ఎస్‌సి)తో ఈ వడ్డీ రేట్లు ముడిపడి ఉంటాయి. ఎన్‌ఎస్‌సి వడ్డీ రేటును పెంచితే ఈ బాండ్ల రేటు కూడా పెరుగుతుంది. అలాగే



ఎన్‌ఎస్‌సి వడ్డీ రేటు తగ్గితే ఈ బాండ్లపై వడ్డీ కూడా తగ్గుతుంది. ఎన్‌ఎస్‌సి అందించే వడ్డీ రేటు కన్నా 0.35శాతం ఎక్కువ రేటు ఈ బాండ్లపై లభిస్తుంది. 2025 జులై-డిసెంబరు అర్ధ వార్షికానికి 8.05శాతంగా వడ్డీ రేటును ఆర్‌బిఐ జులై 1న ఖరారు చేసింది. నేషనల్ సేవింగ్స్‌స్కీమ్ 7.7శాతం వడ్డీరేటు లభిస్తుండగా, ఆర్‌బిఐ బాండ్లపై 8.05శాతం వడ్డీ అందుతుంది. యేడాదికి రెండుసార్లు జనవరి1, జులై1 వడ్డీ మొత్తంఖాతాలో జమ అవుతుంది.

# 24% పెరిగిన 'ఫండ్స్' పెట్టుబడులు
## 'ఆంఫీ' లెక్కలప్రకారం మొత్తం రూ.74.4 లక్షల కోట్ల టర్నోవర్

**ముంబై, , జులై 9:** భారత్ ఈక్విటీ మ్యూచువల్‌ఫండ్స్ మార్కెట్‌లోకి పెట్టుబడులు ఒక్కసారిగా పెరిగాయి. గతనెలలో 24శాతం పెరిగి 23,587 కోట్ల రూపాయలు వచ్చినట్లు మ్యూచువల్ ఫండ్స్ అసోసియేషన్ వెల్లడించింది. గడచిన ఐదునెలల క్షీణత నుంచి ఒక్కసారిగా మెరుగుపడింది. ఈక్విటీ రంగాల్లోకి మ్యూచువల్ ఫండ్స్ 23,587 కోట్లు వచ్చాయి. అంతకుముందు నెలలో 19,013 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడులు ఉన్నట్లు తేలింది. గడచిన సంవత్సరం డిసెంబరు నుంచి వరుసగా తగ్గుతూనే వచ్చాయి. 41,156 కోట్ల నుంచి డిసెంబరులో 39,688 కోట్లకు దిగివచ్చాయి. ఫిబ్రవరిలో 29,303 కోట్లు, మార్చిలో 25,082కోట్లు, ఏప్రిల్‌లో 24,269 కోట్లు పెట్టుబడులు క్షీణించాయి. ఈ తగ్గుదలకు ముందు పెట్టుబడులు నవంబరులో 35,943 కోట్లు వరకూ వచ్చాయి. ఇక ఇతరత్రా చూస్తే డెట్‌ఫండ్స్‌లో 1711 కోట్లు విత్‌డ్రా అయ్యాయి. మేనెలలో 15,908 కోట్ల కంటే కొంతమేర మెరుగనిపించింది. అంతకుముందు ఏప్రిల్‌లోనే ఫండ్స్ మార్కెట్‌లోకి కరెన్సీ, ఈక్విటీ, ఫండ్స్ రంగాల్లోకి 2.2 లక్షల కోట్లు పెట్టుబడులుగా రావడం విశేషం. మొత్తంగా మ్యూచువల్‌ఫండ్ రంగం మొత్తం 49 వేల కోట్ల మేర జూన్‌నెలలో పెట్టుబడులు వచ్చినట్లు తేలింది. ఈ మొత్తంతో ఫండ్స్‌రంలో మొత్తం పెట్టుబడులు 74.4 లక్షల కోట్లుగా ఉన్నాయి. మేనెలాఖరునాటికి 72.2 లక్షల కోట్లుగా ఉంటే కొంతమేర మెరుగుపడింది. ఈక్విటీ అనుసంధానిత పెట్టుబడుల పథకాల్లో 556 కోట్లు వరకూ పెట్టుబడులు వచ్చాయి. ఈక్విటీ ఫండ్ కేటగిరీల్లో ఫ్లెక్సీ క్యాప్‌ఫండ్స్ జూన్‌నెలలో 5733కోట్ల వరకూ పెట్టుబడులు అందాయి. వీటికి అదనంగా స్మాల్ క్యాప్‌ఫండ్స్ 4024కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్ 3754 కోట్లు పెట్టుబడులు సాధించాయి. భారీ పెట్టుబడులపరంగా ఫండ్స్ నికరంగా 1694 కోట్లు మాత్రమే వచ్చాయని ఆంఫీ ప్రకటించింది.





# జూన్‌లో సిప్ పెట్టుబడుల రికార్డ్

**న్యూఢిల్లీ, జులై 9:** క్రమానుగల పెట్టుబడి విధానం (సిప్)లో పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. జూన్ నెలలో రికార్డు స్థాయిలో రూ.27,269 కోట్లు మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.26,668 కోట్లుగా ఉంది. సిప్ పెట్టుబడులు తొలిసారి రూ.27వేల కోట్ల మార్కు దాటడం ఇదే తొలిసారి. గత నెలతో పోలిస్తే మొత్తంగా మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 67శాతం మేర పెరిగాయి. మే నెలలో రూ.29,572 కోట్లు పెట్టుబడులు రాగా, జూన్‌లో ఈ మొత్తం రూ.49,310 కోట్లుగా ఉన్నట్లు మ్యూచువల్ ఫండ్ సంస్థల సంఘం (ఆంఫీ) బుధవారం వెల్లడించింది. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ కేటగిరీలో జూన్ నెలలో రూ.23,587 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. మే నెలలో ఈ మొత్తం రూ.19,013 కోట్లుగా ఉంది. ఇఎల్‌ఎస్‌ఎస్ ఫండ్స్ మినహా అన్ని ఈక్విటీ కేటగిరీల్లోనూ పెట్టుబడులు తరలివచ్చాయి. ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.5,733 కోట్లు రాగా, స్మాల్ క్యాప్ ఫండ్స్‌లోకి రూ.4,024 కోట్లు, మిడ్‌క్యాప్ ఫండ్స్‌లోకి రూ.3,754 కోట్లు వచ్చాయి. డెట్ మ్యూచుల్ ఫండ్స్ కేటగిరీలో జూన్ నెలలో నికరంగా రూ.1,711 కోట్లు పెట్టుబడులు తరలి వెళ్లాయి. మే నెలలో ఈ మొత్తం రూ.15,908 కోట్ల ఔట్‌ఫ్లో ఉంది. షార్ట్ డ్యూరేషన్ ఫండ్స్‌లోకి రూ.10,276 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లోకి రూ.9,484 కోట్లు వచ్చాయి. లిక్విడ్ ఫండ్స్ నుంచి అత్యధికంగా రూ.25,196 కోట్లు తరలిపోయాయి. హైబ్రిడ్ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోస్ 12శాతం మేర పెరిగి రూ.23,222 కోట్లుగా నమోదైనట్లు డేటా వెల్లడించింది. ఆర్బిట్రేజ్ ఫండ్స్‌లోకి రూ.15,584 కోట్లు వచ్చాయి. జూన్ నెలలో గోల్డ్ ఇటిఎఫ్‌ల్లోకి అత్యధికంగా రూ.2,080 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని మొత్తం ఆస్తుల విలువ 3శాతం పెరిగి రూ.74.14 లక్షల కోట్లకు చేరింది. మే నెలలో ఈ మొత్తం రూ.71.93 లక్షల కోట్లుగా ఉంది. జూన్ నెలకుగానూ సిప్ చేసిన ఖాతాల సంఖ్య మే నెలతో పోలిస్తే 8.56 కోట్ల నుంచి 8.64 కోట్లకు పెరిగాయి.





# రిలయన్స్ జియో ఐపిఒ ఈ యేడాది లేనట్లే!

**ముంబై, జులై 9:** ఇన్వెస్టర్లు ఎంతగానో ఎదురుచూస్తున్న ఐపిఒల్లో రిలయన్స్ జియో ఒకటి. రాబోయే ఐదేళ్లలో రిలయన్స్ నుంచి రిటైల్, జియో కంపెనీలు లిస్టింగ్‌కు రాబోతున్నాయంటూ ముఖేష్ అంబానీ ప్రకటించినప్పటి నుంచి జియో ఐపిఒ పట్ల ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. కానీ ఎప్పటి కప్పుడు ఈ ప్రణాళికలు వాయిదా పడుతూనే ఉన్నాయి. ఈ యేడాది కూడా ఐపిఒకు తీసుకురాకూడదని రిలయన్స్ భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అతిపెద్ద టెలికం కంపెనీ అయిన జియో విలువను 100 బిలియన్ డాలర్లుగా అనలిస్టులు పేర్కొంటున్నారు. ఈ మొత్తాన్ని ఐపిఒకు ముందే పెంచాలని జియో భావిస్తోంది. టెలికం విభాగంలో అధిక ఆదాయం సాధించడంతో పాటు సబ్‌స్క్రైబర్ల బేస్ పెంచుకోవడం ఇందులో మొదటిది. జియో ప్లాట్‌ఫామ్స్‌కు వచ్చే వార్షికాదాయంలో దాదాపు 80శాతం ఆదాయం టెలికం వ్యాపారం నుంచే సమకూరుతోంది. ఈ సంస్థ టెలికం వ్యాపారంతో పాటు వివిధ యాప్స్‌ను, కనెక్టెడ్ డివైజులు, ఎంటర్‌ప్రైజెస్‌కు ఎఐ సొల్యూషన్లను అందిస్తోంది. దీన్ని విస్తరించాలని భావిస్తోంది. తద్వారా రెవెన్యూను పెంచుకోవాలనుకుంటోందని కూడా పేర్కొన్నాయి. జియోను ఐపిఒకు తీసుకురావానుకుంటున్న విషయాన్ని 2019లో ముఖేష్ అంబానీ ప్రకటించారు.





Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.